
www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2018-20
అక్షరాక్షరం అభ్యుదయం

సంపుటి : 66 సంచిక : 251 | శనివారం 03-03-2018 | Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Tirupathi, Kurnool, Karimnagar, Khammam | వెల: రూ.3.00 | పేజీలు : 12+ టాబ్లాయిడ్ | విజయవాడ ప్రచురణ



మనకు 9 టీఎంసీలు

- తెలంగాణకు 24 టీఎంసీలు
- మార్చి 20 వరకు సాగర్ మట్టం 520 అడుగులు ఉండాల్సిందే
- కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయం

విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్ : కృష్ణానదిలో ప్రస్తుతం ఉన్న 33 టీఎంసీల నీటి లభ్యత ఆధారంగా తెలంగాణకు 24 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 9 టీఎంసీలు కేటాయిస్తూ కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయించింది. కృష్ణా బేసిన్‌లోని నాగార్జునసాగర్, శ్రీశైలంలోని లభ్యత జలాలు, రెండు తెలుగు రాష్ట్రాల నీటి అవసరాలపై చర్చించేందుకు కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ శుక్రవారం జలసౌధలో భేటీ అయింది. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో కనీస నీటిమట్టాల ఎగువన లభ్యతగా ఉన్న 36 టీఎంసీల జలాల్లో ఏపీ కోటా పూర్తయిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై ఇందులో చర్చించారు. సమావేశానికి బోర్డు సభ్య కార్యదర్శి పరమేశంతో పాటు తెలుగు రాష్ట్రాల ఈఎన్‌సీలు మురళీధర్, వెంకటేశ్వరరావు హాజరయ్యారు. గతంలో నిర్ణయించినట్లుగా

- మిగతా 11 లో

దండకారణ్యం

నెత్తురోడింది

తెలంగాణ - చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్

- 12 మంది మావోయిస్టులు మృతి
- మావోయిస్టుల మృతుల్లో కీలక నేత హరిభూషణ్
- మరో ఇద్దరు కమాండోల పరిస్థితి విషమం
- తుపాకి తూటాలతో దద్దరిల్లిన దండకారణ్యం
- గ్రేహౌండ్స్ కమాండో సునీల్ మృతి
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆజాద్‌కు గాయాలు..?



విశాలాంధ్ర-నెట్‌వర్క్ : తెలంగాణ-చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో శుక్రవారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రాద్రి జిల్లా చర్ల మండలం తొండపాల్ వద్ద పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కార్యదర్శి హరిభూషణ్, మరో కీలక నేత, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్

- మిగతా 2 లో



మృతి చెందిన మావోయిస్టు కీలక నేత హరిభూషణ్



ఎదురు కాల్పుల్లో మృతి చెందిన గ్రేహౌండ్స్ కమాండో సునీల్



సినిమా బంద్

- మూతపడిన థియేటర్లు
- ముదిరిన వివాదం.. కంటెంట్ కట్

చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల మధ్య వివాదం మరింత ముదిరింది. వీపీఎఫ్ ఫీజుల రద్దును డిమాండు చేస్తూ శుక్రవారం నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో థియేటర్ల బంద్ పాటిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వారం రోజులపాటు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లైన క్యూబ్, యూఎఫ్ఓ, పీఎక్స్‌డీ సంస్థలకు కంటెంట్ నిలిపి వేశారు.

2లో



మూడు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు నేడు

- కట్టుదిట్టమైన భద్రత
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఈసీ

మూడు ఈశాన్య రాష్ట్రాలు -మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శనివారం ఉదయం ప్రారంభమవుతుంది. అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం అధికార యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయాలని బీజేపీ ఉవ్విళ్లూరుతుంది. కమ్యూనిస్టుల కంచుకోట త్రిపురపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.

9లో

5న చర్చలకు ఢిల్లీ రండి..

- విభేదాలు లేకుండా పరిష్కరించుకుందాం
- సీఎం చంద్రబాబుకు అమిత్ షా ఆహ్వానం
- ఆహ్వానాన్ని తిరస్కరించిన చంద్రబాబు
- కేంద్ర మంత్రి సుజనా బృందాన్ని పంపేందుకు నిర్ణయం

న్యూఢిల్లీ - విశాలాంధ్ర బ్యూరో : విభజన సమస్యలపై కేంద్రంపై పోరాటానికి సిద్ధమవుతున్న ఏపీ సర్కారుకు కేంద్రంలోని బీజేపీ నుంచి ఆహ్వానం వచ్చింది. స్వయంగా బీజేపీ చీఫ్ అమిత్‌షానే శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు స్వయంగా ఫోన్ చేసి చర్చలకు ఆహ్వానించినట్లు తెలిసింది. ఈ నెల 5న న్యూఢిల్లీలో చర్చలకు రావాలని అమిత్‌షా సూచించగా చంద్రబాబు తిరస్కరించారు. 'మా పోరాటం మీపై కాదు. ప్రజల డిమాండ్లను నెరవేర్చేందుకే పోరాడుతున్నాం' అని అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం. అయితే కేంద్ర మంత్రి సుజనా చౌదరితో పాటు ఎంపీల బృందాన్ని కేంద్రంతో చర్చించేందుకు ఢిల్లీకి పంపుతామని స్పష్టం చేశారు. కానీ ఏపీ ముఖ్యమంత్రి వస్తేనే మంచిదని అమిత్‌షా సూచించినప్పటికీ చంద్రబాబు బీజేపీ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. విభజన హామీల విషయంలో కేంద్రంపై గత నెల రోజుల నుంచి ఏపీకి చెందిన ప్రతిపక్ష పార్టీలు ముఖ్యంగా వామపక్ష పార్టీలు, వైసీపీ, టీడీపీ ఎంపీలు కూడా ఆందోళన చేస్తున్న విషయం విదితమే. విభజన హామీలు

- మిగతా 11 లో

టీడీపీ కొత్త పంథా

- జాతీయస్థాయిలో ఉద్యమం
- విభజన హామీలపై కేంద్రంపై మరింత ఒత్తిడి
- టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్ణయం
- కఠిన నిర్ణయాలకు వెనకాడబోమని స్పష్టీకరణ



విశాలాంధ్ర-అమరావతి : విభజన హామీల అమలు కోసం తెలుగుదేశం పార్టీ కొత్త పంథా ఎంచుకుంది. జాతీయ స్థాయిలో పోరాటం చేసి రాష్ట్ర ఇబ్బందులు జాతీయ పార్టీలకు తెలియచేయాలని నిర్ణయించింది. లేఖల ద్వారా కేంద్రం ఇచ్చిన నిధులు, రాష్ట్ర ఇబ్బందులు తెలియచేయాలని సమావేశంలో ప్రధానంగా నిర్ణయించారు.

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో శుక్రవారం తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో టీడీపీ ఎంపీలు సుదీర్ఘంగా చర్చించారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తూనే ఇతర పార్టీల సహకారం తీసుకొని రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయం ప్రతి ఒక్కరికి తెలియచేయాలని నిర్ణయించారు. చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీవ్రమైన ఎదురుదెబ్బ తగిలిందని, నాలుగేళ్లయినా విభజన గాయాలు మానలేదని వాపోయారు. రాష్ట్రానికి అన్యాయం చేసింది కాబట్టే కాంగ్రెస్

- మిగతా 2 లో

వాయు కాలుష్యంతో

డేంజర్



7లో

ఇదీ లోకం!





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల

పోరాటం ఆగదు

- పరిహారం చెల్లించినందుకు సీఎంకు అభినందనలు
- బడ్జెట్‌లో రూ. 4వేల కోట్లు కేటాయించి బాధితులను ఆదుకోవాలి
- 5 తర్వాత భవిష్య కార్యాచరణ ప్రకటిస్తాం
- అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: అగ్రిగోల్డ్ బాధితులకు చివరి రూపాయి చెల్లించే వరకు పోరాటం ఆగదని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సంస్థ చేసిన మోసానికి ఆత్మహత్యలు, అసహజ మరణాలకు గురైన 100 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 5 కోట్ల విలువైన చెక్కులను గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అందచేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. దాసరిభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన

- మిగతా 2 లో

- కేంద్ర ఎన్నికల అధికారులతో చర్చల్లో మోడీ సర్కారు
- అసెంబ్లీల తీర్మానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రాంతీయ పార్టీల డిమాండు
- ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పాటైన ప్రభుత్వాలపై పార్లమెంటుదే తుది నిర్ణయం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా అసంతృప్తి

జమిలి కోసం కసరత్తు



న్యూఢిల్లీ-విశాలాంధ్ర బ్యూరో : జమిలి ఎన్నికలపై కేంద్రం నిర్ణయం తీసుకోవడానికి సమయం ఆసన్నమైందని ప్రభుత్వ వర్గాల నుంచి కీలక సమాచారం అందుతున్నది. కేంద్ర సర్కారు ఈ విషయంపై బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో కూడా చర్చలు జరిపింది. అలాగే రాష్ట్ర అసెంబ్లీల నుంచి తీర్మానాలు కూడా సేకరించేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు సమాచారం. కేంద్ర ఎన్నికల అధికారులతో కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ అధికారులు రహస్యంగా చర్చలు జరుపుతున్నారు. రాష్ట్రాల అభిప్రాయాలు వెలువడిన తర్వాతే దీనిపై కేంద్రం తుది నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. అయితే ఎక్కువ రాష్ట్రాలలో బీజేపీ పాలిత ప్రభుత్వాలు ఉండటం వల్ల ఈ నిర్ణయానికి ఎలాంటి ఆటంకం ఉండదని కేంద్రం భావిస్తోంది. కానీ రాష్ట్రాల అసెంబ్లీల తీర్మానాల విషయంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాత్రం కేంద్రానికి చుక్కెదురయ్యే అవకాశం ఉంటుంది. అలాగే కేంద్ర

- మిగతా 2 లో

ఈ సారి భారీ బడ్జెట్

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : రాష్ట్ర బడ్జెట్ దాదాపు రూ.2లక్షల కోట్లతో రాబోతోంది. వచ్చే ఏడాది జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇదే చివరి బడ్జెట్ కావడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఇది అత్యంత కీలకం కానుంది. దీంతో వచ్చే ఎన్నికల్లోనూ గెలుపే లక్ష్యంగా బడ్జెట్‌ను అత్యంత పకడ్బందీగా కూర్పు చేశారు. వాస్తవానికి గత మూడేళ్లుగా లోటు బడ్జెట్ కొనసాగుతున్నప్పటికీ ఈసారి మరింత భారీస్థాయిలో బడ్జెట్ రానుండటం విశేషం. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వివిధ గ్రాంట్లు, ఇతర ఆదాయ వనరులను పరిగణనలోని తీసుకొని బడ్జెట్‌ను అనుగుణంగా తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ మేరకు జనవరి 22 నుండి ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు వివిధ శాఖల అధికారులతో బడ్జెట్ కూర్పుకు కసరత్తు నిర్వహించారు. ఈనెల 5నుండి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండడంతో కసరత్తు తుది దశకు చేరుకుంది. చిన్నపాటి మార్పులు మినహా బడ్జెట్ దాదాపు సిద్ధమైంది. గత ఏడాది అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18కి రూ.1,56,999 కోట్ల బడ్జెట్‌ను మంత్రి యనమల ప్రవేశపెట్టిన విషయం తెల్సిందే. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లాల్సి ఉండడంతో మరిన్ని సంక్షేమ పథకాలకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌పై మరింత శ్రద్ధ పెట్టాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుత ఆర్థిక

- మిగతా 11 లో



- రూ.2 లక్షల కోట్లతో కూర్పు
- ఎన్నికలే లక్ష్యంగా...
- కొత్తగా మరిన్ని సంక్షేమ పథకాలు

శాంతి పరిరక్షణకు సమిష్టి కార్యాచరణ




ఐరాస : ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో మార్చినెలలో శాంతి పరిరక్షణ కార్యకలాపాల నిర్వహణకు సమిష్టి కార్యాచరణపైన చర్చించేం దుకు భద్రతామండలి నిర్ణయించింది. భద్రతామండలి అధ్యక్షుడుగా మార్చినెలలో కారెల్‌వాన్ ఊస్టెరామ్ అధ్యక్షుడిగా ఉంటారు. నెదర్లాండ్స్‌కు చెందిన కారెల్ కువైట్ నుంచి అధ్యక్ష పదవిని స్వీకరించారు. శాంతి పరిరక్షణపైన ప్రత్యేకించి రెండు సమావేశాలు జరుగుతాయని ఆయన చెప్పారు. అలాగే ఆఫ్ఘనిస్తాన్‌పై 3 నెలలకొకసారి జరిగే చర్చలు కూడా ఉంటాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంపైన కూడా చర్చ ఉంటుందని ఈ ఏడాది మహిళా సమస్యలు, శాంతి, ఆఫ్ఘనిస్తాన్‌లో భద్రతా అంశాలు ప్రధానంగా చర్చకు వస్తాయని తెలిపారు. అలాగే సిరియాలో పరిస్థితిపైన కూడా శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు.

అజర్‌బైజాన్‌లో 24 మంది సజీవ దహనం



మాస్కో : అజర్‌బైజాన్ రాజధాని బకు నగరంలో పలు అంతస్తుల భవనంలో నిర్వహిస్తున్న ఆసుపత్రిలో అగ్నిప్రమాదం జరిగి 24మంది సజీవ దహనమైనట్లు రష్యా వార్తాసంస్థ టాస్ తెలిపింది. శుక్రవారం జరిగిన ఈ అగ్నిప్రమాదం నుంచి 34 మందిని రక్షించారు. అయితే వీరిలో ముగ్గురు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మృతదేహాలను గుర్తించినట్లు దేశ ఎమర్జెన్సీ మంత్రిత్వశాఖ, హోంమంత్రిత్వశాఖ తమ సంయుక్త నివేదికలో తెలిపారు. ఆసుపత్రిపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ప్రమాదానికిగల కారణాన్ని తెలుసుకునేందుకు దర్యాప్తు బృందాన్ని నియమించారు. మంటల్లో చెక్కతో నిర్మించిన భవనం మొత్తం కాలిపోయింది. పడుకుని లేవలేని పరిస్థితుల్లోవున్న రోగులంతా మంటల్లో ఆహుతయ్యారు.





ఆయుధ పోటీని ప్రారంభించిన అమెరికా

రష్యా అధ్యక్షుడు పుతిన్ విమర్శ

శక్తివంతమైన క్షిపణి తయారు చేసినట్లు ప్రకటన

మాస్కో : తాము ఆయుధపోటీని ప్రారంభించినట్లు అమెరికా అధ్యక్షుడు చేసిన ఆరోపణలను రష్యా అధ్యక్షుడు వ్లదిమిర్ పుతిన్ తిరస్కరిస్తూ 30 ఏళ్లనాడు కుదిరిన అణుక్షిపణి ఒప్పందాన్ని జార్జిబుష్ అధ్యక్షుడిగావున్న కాలంలో అమెరికా 2002లో ఉల్లంఘించడం ద్వారా ఆయుధపోటీని ప్రారంభించిందని చెప్పారు. తాము తాజాగా అత్యంత శక్తివంతమైన అణు క్షిపణిని రూపొందించినట్లు పుతిన్ తెలిపారు. శుక్రవారం ఆయన ఎన్‌బిసి మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాము రూపొందించిన క్షిపణి అస్త్రాల రక్షణ వ్యవస్థలను నిరుపయోగం చేసి తన సత్తా చూపించగలదని తెలిపారు. శక్తివంతమైన ఈ ఖండాంతర బ్యాలిస్టిక్ క్షిపణి ఎటువంటి రక్షణ వ్యవస్థనైనా ఛేదించగలగడంతో దాన్ని నిరుపయోగం చేయగలదని తెలిపారు. ఇదే కాకుండా అనేక అధునాతన ఆయుధాలను తాము రూపొందించినట్లు వెల్లడించారు. ఖండాంతర క్షిపణి, ఇతర ఆయుధాలను తయారుచేయడం ద్వారా కొత్తగా ఆయుధ పోటీని తాను ప్రారంభించినట్లు పశ్చిమదేశాల మీడియా ప్రచారం నిర్వహిస్తున్నారుగాని ఇది వాస్తవం కాదని ఆయన అన్నారు. నిజంగా ప్రపంచయుద్ధాన్ని అమెరికానే మళ్లీ ప్రారంభించిందని పుతిన్ అన్నారు. 1972లో బ్యాలిస్టిక్ మిస్సైల్ వ్యతిరేక ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని దాన్ని అమెరికా ఉల్లంఘించడం ద్వారా ఘర్షణ పెరగడానికి దోహదం చేసిందని పుతిన్ చెప్పారు.

నిరాయుధీకరణకు ప్రధానమైన అంశాలలో 1972లో కుదిరిన ఒప్పందం ఒకటని దాన్ని బుష్ ఉల్లంఘించారని పుతిన్ అన్నారు. ఆ తరువాత జరిగిన సంవత్సరాలలో అమెరికా వివిధ ప్రాంతాలలో క్షిపణి రక్షణ వ్యవస్థ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రష్యాను చుట్టుముట్టిందనిపుతిన్ అన్నారు. రష్యా ముంగిట్లో అమెరికా అణు క్షిపణి వ్యవస్థలను తెచ్చిపెట్టినందున గాను మా స్పందన ఈ విధంగా తెలియజేశామని ఆయన అన్నారు.

అణుక్షిపణులను ధ్వంసం చేసే ఆయుధాలను ఉత్పత్తి చేయకుండా వాటిని ఇతర ప్రాంతాలలో చేర్చకుండా ఉన్నట్లయితే ఘర్షణ నివారించడానికి వీలయ్యేదని పుతిన్ అన్నారు. ఘర్షణ నివారణకు అవసరమైన చర్యలు చేపడదామని తాను అనేకసార్లు అమెరికాకు ప్రతిపాదించినప్పటికీ వారు స్పందించలేదని పుతిన్ చెప్పారు. తన ప్రతిపాదనను తిరస్కరించిన తర్వాత తాము మౌనంగా కూర్చోలేమని పుతిన్ చెప్పారు. పుతిన్ ఫెడరల్ అసెంబ్లీలో సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ శాంతి నెలకొనేందుకు చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా రెండు దేశాలు కలిసి ఘర్షణ నివారణకు కృషి చేయాలని పుతిన్ ప్రతిపాదించారు.

సిరియాలో ఫ్రాన్స్ సామ్రాజ్యవాదుల కుట్ర

ఫ్రాన్స్ కమ్యూనిస్టు పార్టీల విమర్శ



పారిస్ : సిరియా తూర్పు గౌటలో వాస్తవంగా ప్రభుత్వ దళాలకు, ఉగ్రవాదులకు మధ్య భీకరపోరు జరుగుతున్నప్పటికీ ఆ పోరాటం ప్రభుత్వ సైన్యానికీ, పౌరులకు మధ్య జరుగుతున్నట్లుగా అంతర్జాతీయ మీడియా చిత్రీకరిస్తున్నదని కమ్యూనిస్టు రెవల్యూషనరీ పార్టీ ఆఫ్ ఫ్రాన్స్, రెవల్యూషనరీ పార్టీ-కమ్యూనిస్టు, పోల్ ఆఫ్ ది కమ్యూనిస్టు రీబర్త్ ఇన్ ఫ్రాన్స్ పార్టీలు చేసిన ప్రకటనల్లో తీవ్రంగా విమర్శించాయి. ఫ్రాన్స్ సామ్రాజ్యవాదులు ఇందుకు సంబంధించిన కుట్రను పన్నారని ఆ పార్టీలు విమర్శించాయి. దాదాపు 10వేల మంది వివిధ గ్రూపులకు చెందిన టెర్రరిస్టులు గౌటా ప్రాంతంలో చేరారని ఈ నేపథ్యంలో అసద్ ప్రభుత్వానికీ, టెర్రరిస్టులకు మధ్యనే ఘర్షణ జరుగుతుండగా సామ్రాజ్యవాద దేశాలు అంతర్జాతీయ మీడియాను వినియోగించుకుని తప్పుడు ప్రచారం సాగిస్తున్నాయని ఆ పార్టీలు ప్రకటించాయి. సిరియా శక్తివంతమైన సైనిక దళాలు వెనక్కు మళ్లేందుకు అంతర్జాతీయంగా ఒత్తిడి తెస్తున్నారని వాస్తవాన్ని గమనించాలని ఆ పార్టీలు పేర్కొన్నాయి. సిరియా ప్రజలు ఫ్రాన్స్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తున్నారని అదే సమయంలో డెమొక్రటిక్ సిరియా దళాలకు టర్కీకి మధ్యగల సంబంధాన్ని విస్మరిస్తున్నారని కమ్యూనిస్టు పార్టీలు విమర్శించాయి. సిరియా సైన్యంపైన అమెరికా దళాలు, ఇజ్రాయిల్ దళాలు దాడి జరిపాయి. జిహాదిస్టులు, ఇతర తీవ్రవాద నెట్‌వర్కులతో కుమ్మక్కయిన కమ్యూనికేషన్ ఏజెన్సీలు ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రారంభించాయని వీటివెనుక ఫ్రాన్స్, అమెరికా, బ్రిటన్, ఖతార్, సౌదీ అరేబియా ఉన్నాయని అవి పేర్కొన్నాయి. మానవ హక్కుల పేరుతో ప్రజాభిప్రాయాన్ని తమకు అనుకూలంగా మలచుకొని సామ్రాజ్యవాదులు సైనిక జోక్యం చేసుకుంటారని తప్పుడు ప్రచారం ద్వారా తమ చర్యలు సరైనవని చెప్పుకుంటారని ఫ్రాన్స్ కమ్యూనిస్టు పార్టీ తన ప్రకటనలో విమర్శించింది. గౌటా నగరంలో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. అయితే ఇందుకు కారకులెవరన్నదీ గుర్తించాలి. గుత్తాధిపత్య పెట్టుబడిదారీ విధానాన్ని అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ అనుసరిస్తున్నారని ఇలాంటి రాజకీయాలకు ఫ్రాన్స్ కార్మికవర్గం వ్యతిరేకమని ఆ పార్టీ తెలిపింది. సిరియాలో సామ్రాజ్యవాదుల యుద్ధం కొనసాగుతున్నదని యుద్ధోన్మాదుల కారణంగానే సిరియాలో విషాదసంఘటనలు జరుగుతూ శాంతి నెలకొనడంలేదని ఆ పార్టీ పేర్కొంది. స్వతంత్రదేశమైన సిరియాలో ఇతరులు వచ్చి దాడులు జరపడం ఏమిటని పార్టీ ప్రశ్నించింది.

సిరియాలో 12 మంది టర్కీ సైనికులు మృతి

డమాస్కస్ : సిరియా ఉత్తర ప్రాంతంలోని అఫ్రిన్‌వద్ద ప్రభుత్వ సైనికులకు, టర్కీ సైనికులకు మధ్య జరిగిన ఘర్షణల్లో 12 మంది టర్కీ సైనికులు చనిపోయారని సైనిక అధికారులు తెలిపారు. మరో 13 మంది గాయపడ్డారని వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. కుర్దిష్ ప్రాంతంలో టర్కీ సైన్యం జనవరిలో దాడులు ప్రారంభించిన తరువాత జరిగిన తీవ్ర ఘర్షణ ఇది. ఇదిలావుండగా తూర్పుగౌటా ప్రాంతంలో పరిస్థితిపైన మానవ హక్కుల మండలి చర్చను ప్రారంభించింది. గౌట ప్రాంతంలో ఉగ్రవాదులకు ప్రభుత్వ దళాలకు మధ్య తీవ్ర ఘర్షణ జరుగుతున్నది. ఈ ఘర్షణల్లో దాదాపు 4 లక్షలమంది ప్రజలు చిక్కుకుపోయి ఆహారం, మందులకొరత ఏర్పడినట్లు తెలుస్తోంది.

వెనిజులాలో ఎన్నికలు వాయిదా

కారకాస్ : వెనిజులా అధ్యక్ష పదవికి ఎన్నికలను మేనెలకు వాయిదా వేస్తున్నట్లు జాతీయ ఎన్నికల మండలి శుక్రవారం ప్రకటించింది. ఏప్రిల్ 22వ తేదీన జరగవలసిన అధ్యక్ష ఎన్నికలను మే 20వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల మండలి ప్రకటించింది. ప్రభుత్వానికి కొన్ని ప్రతిపక్ష పార్టీలకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ఎన్నికల తేదీని వాయిదా వేసినట్లు ఆ ప్రకటన తెలిపింది. ప్రస్తుత అధ్యక్షుడు నికొలస్ మదురో ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. వెనిజులాలో అధ్యక్ష పదవీకాలం ఆరేళ్లుంటుంది. పలు ప్రతిపక్షాల కోరిక మేరకు ఎన్నికల తేదీని వాయిదా వేసినట్లు ఎన్నికల మండలి ప్రధానాధికారి టిబిసే లూసినా తెలిపారు. ఎన్నికల పరిశీలకులను పంపించవలసిందిగా ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్‌ను ఆయన విజ్ఞప్తి చేశారు.



వైట్‌హౌస్ సమాచార డైరెక్టర్ రాజీనామా

వాషింగ్టన్ : వైట్‌హౌస్‌లో సమాచార డైరెక్టర్ హోప్‌హిక్స్ తాను రాజీనామా చేస్తున్నట్లుగా తెలియజేశారు. బుధవారమే ఆమె తన రాజీనామాను సమర్పించినట్లు తెలిపారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తరువాత వైట్‌హౌస్ సమాచార డైరెక్టర్ పదవికి రాజీనామా చేసినవారిలో హిక్స్ నాలుగవవ్యక్తి. ఆమె అబద్ధాలు చెప్తున్నారని వచ్చిన ఆరోపణలపై పార్లమెంటులో విచారణ జరిపిన తరువాత తన రాజీనామా సమర్పించారు.

పదవినుంచి తప్పుకున్న హిక్స్ ట్రంప్‌కు కృతజ్ఞత చెప్పారు. హిక్ మంచి నిపుణురాలని గత 3 ఏళ్లుగా గొప్ప సేవలు అందించారని, భవిష్యత్తులో తిరిగి ఆమెతో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుందని ట్రంప్ ఒక ప్రకటనలో తెలిపారు.

నెత్తురోడింది

(మొదటిపేజీ తరువాయి)

దామోదర్, లక్ష్మన్న, ఆరుగురు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో హరిభూషణ్ సహచరి సమ్మక్క మృతదేహాన్ని గుర్తించారు. ఇదే ఘటనలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ఆజాద్ తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. కొండపాల్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం అందుకున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గ్రేహౌండ్స్ బలగాలు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువురి మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. పది మంది మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేతల్లో ఒకరైన హరిభూషణ్ ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఆయనపై రూ.3 లక్షలు రివార్డు ఉంది. కాగా 50 కేసులు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

పోలీసులు సంఘటనా స్థలంలో రెండు ఏకే 47 గన్‌లతోపాటు, 10 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలంలో రెండు ఏకే 47 గన్లు ఉండటంతో మరో





అగ్రనేత ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎదురుకాల్పుల్లో గ్రేహౌండ్స్ కమాండో సుశీల్ మృతి చెందారు. మరో ఇద్దరు కానిస్టేబుళ్లకు తూటాలు తగలడంతో తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే మృతి చెందిన కానిస్టేబుల్ మృతదేహాన్ని ప్రత్యేక హెలికాప్టర్‌లో భద్రాద్రికి తరలించారు. గాయాలపాలైన మరో ఇద్దరు కానిస్టేబుళ్లను ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఎన్‌కౌంటర్‌పై అనుమానాలు

తెలంగాణ రాష్ట్ర మావోయిస్టు పార్టీ కార్యదర్శిగా హరిభూషణ్ ఎన్‌కౌంటర్‌పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర విభజనానంతరం తెలంగాణ బాధ్యతలు చేపట్టిన హరిభూషణ్ ఉత్తర తెలంగాణాలోని కెకెడబ్ల్యు (ఖమ్మం, కరీంనగర్, వరంగల్) డివిజన్‌లో కార్యకలాపాలను క్రియాశీలం చేయటానికి తీవ్రంగా ప్రయత్నించినట్లు నిఘా వర్గాలకు సమాచారం ఉంది. అగ్రనేతగా ఎప్పటి నుంచో హిట్ లిస్టులో ఉన్న ఆయన కోసం పోలీసులు ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించారు. సరిగ్గా రెండేళ్ల కిందట (2016, మార్చి 2న) ఇదే భద్రాద్రిజిల్లా-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సౌత్ సెంట్రల్ జోన్ కార్యదర్శి లచ్చన్న సహా ఏడుగురు దళ సభ్యులు చనిపోయారు. ఆ ఎన్‌కౌంటర్‌లో హరిభూషణ్ కూడా మృతి చెందారని ఛత్తీస్‌గఢ్ పోలీసు వర్గాలు ప్రకటించాయి. కానీ తెలంగాణ పోలీసులు మాత్రం ఆ ప్రకటనను కొట్టిపారేశారు. అదే సమయంలో హరిభూషణ్ దొరికిపోగా, కీలక నేత కావడంతో ఆయనను రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఏళ్ల తరబడి ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టటానికి ప్రయత్నించిన పోలీసులు ఎట్టకేలకు చర్ల ఎన్‌కౌంటర్‌లో హరిభూషణ్‌ను హతం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఎన్‌కౌంటర్ బూటకం : విరసం నేత వరవరరావు

భద్రాద్రి జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని విరసం నేత వరవరరావు ఆరోపించారు. మావోయిస్టులను పట్టుకుని తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోకి తీసుకువెళ్లి చిత్రహింసలకు గురిచేసి దారుణంగా చంపేసారన్నారు. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపి బాధ్యులను తక్షణమే శిక్షించాలని డిమాండు చేశారు.

భద్రాచలం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలి : హైకోర్టు

తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌ను సవాల్ చేస్తూ, దీనిపై విచారణ జరిపించాలంటూ హైకోర్టులో పౌర హక్కుల సంఘం నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. మృతదేహాలను వరంగల్‌లోని ఎంజీఎంలో గాంధీ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించాలని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోరారు. పిటిషన్‌ను స్వీకరించిన హైకోర్టు భద్రాచలం ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలని ఆదేశించింది. అంతేకాదు పోస్టుమార్టం ప్రక్రియను వీడియో చిత్రీకరణ న్యాయస్థానం చేయాలని, ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ఇద్దరు సీనియర్ వైద్యులతో పోస్టుమార్టం జరపించాలని సూచించింది. మృతదేహాలను పోస్టుమార్టం తరువాత బంధువులకు అప్పగించాలని, అంతవరకు వాటిని భద్రపరచాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును రెండు వారాలపాటు వాయిదా వేసింది.

కాగా ఏపీ పౌర హక్కుల సంఘం కార్యదర్శి చిలుక చంద్రశేఖర్ మృతదేహాలను భద్రపరిచి వాటిని ఎన్‌హెచ్‌ఆర్సీ మార్గదర్శకాల ప్రకారం పోస్టుమార్టం చేయాలని డిమాండు చేశారు. ఈ ఎన్‌కౌంటర్ వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, దీనిపై విచారణ జరిపించాలన్నారు. ములుగు మాజీ ఎమ్మెల్యే సీతక్క ఎన్‌కౌంటర్‌పై స్పందించారు. ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని, సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

పోరాటం ఆగదు

(మొదటిపేజీ తరువాయి)

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో వివిధ రూపాల్లో నిర్వహించిన కార్యక్రమాల వివరించి, టీడీపీ ప్రభుత్వంలో చలనం కలిగిందన్నారు. అగ్రిగోల్డ్ సంస్థ విషయమై ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో సాచివేత ధోరణి కారణంగా ఆత్మహత్యలు, అసహజ మరణాల సంఖ్య 56 నుంచి 109కి అపై 182కి చేరుకుందన్నారు. రాష్ట్రంలోని 19.52 లక్షల మంది, 8 రాష్ట్రాల్లోని 32 లక్షల మంది బాధితులకు భరోసా కల్పించి ఆత్మహత్యలు జరగకుండా అసోసియేషన్ నివారించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 182 మంది మరణిస్తే పోలీసుల విచారణ జరిపి 136 మంది ఆత్మహత్యలు, అసహజ మరణాలకు గురైనట్లు గుర్తించారన్నారు. వీరిలో గురువారం 100 మందికి పరిహారం చెల్లించగా మిగిలిన 36 మందికి త్వరలోనే నిధులను కేటాయించి పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. కాగా రాష్ట్రంలోని 19.52 లక్షల మంది బాధితులకు న్యాయం చేయడానికి బడ్జెట్‌లో రూ. 4వేల కోట్లను ప్రత్యేక నిధిని కేటాయించాలని ముప్పాళ్ల ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సంస్థకు చెందిన రూ. 8వేల కోట్ల విలువైన ఆస్తుల ప్రభుత్వానికి అటాచ్ చేసి ఉన్నందున వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ములో రూ. 4వేల కోట్లను జమ చేసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. దీంతో దాదాపు 20 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. కాగా అగ్రిగోల్డ్ ఆస్తులను ఎస్సెల్ గ్రూప్ లేదా వేరే కంపెనీలు టేకోవర్ చేసినా తమ అసోసియేషన్ తప్పకుండా సహకరిస్తుందని, టేకోవర్ చేసిన సంస్థ రూ. 6,382 కోట్లలో సగం చెల్లిస్తేనే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన కీలక ముద్దాయిలు అవ్వా సీతారామ్, అవ్వా శివరామ్, భానోతురావు, కేఎంజర్ నాయుడు తదితరులు బయట ఉండి టేకోవర్ విషయంలో లిటిగేషన్లు పెట్టడం దారుణమన్నారు. ఈ నెల 6న ఎస్సెల్ గ్రూప్ టేకోవర్‌పై హైకోర్టులో వాదనలున్నాయని, అపై తమ భవిష్య కార్యాచరణ ప్రకటిస్తామని ముప్పాళ్ల వెల్లడించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి బీవీ చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంత్రు నాయక్, గుంటూరు, కృష్ణాజిల్లాల ప్రధాన కార్యదర్శులు ఆగస్టీన్, రాంబాబుతోపాటు నాయకులు బలరామిరెడ్డి, వెంకటేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

టీడీపీ కొత్త పంథా

(మొదటిపేజీ తరువాయి)

కనుమరుగైందని, టీడీపీ కూడా అన్యాయం చేస్తుందా అనేది ప్రజల ఆవేదన అని అన్నారు.

హోదా తప్ప మిగిలిన 18 అంశాలను వైఎస్సార్ కాంగ్రెస్ వదిలేస్తోందని మండిపడ్డారు. హోదా ఒక్కటే చాలదని, దానితోపాటు చట్టంలో మిగిలినవన్నీ కూడా చేయాలని, అప్పుడే ఏపీ ఆర్థికంగా నిలదొక్కుకోగలదని చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. రైల్వే జోన్, కడప స్టీల్, ఆర్థిక లోటు, రాజధాని వంటివి వదిలేసి హోదా ఒక్కటే అడగడం కరెక్ట్ కాదని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ అంటూ చేస్తున్న వ్యాఖ్యలపై చంద్రబాబు మండిపడ్డారు. కేంద్రాన్ని నిధులు అడగకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడతారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఇబ్బందులు కేంద్రం దృష్టికి తీసుకెళ్లటంలో అలక్ష్యం చేయలేదని, నిన్న కూడా సంప్రదింపులు జరిపామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రజల మనోభావాలు గౌరవించాలని, వారు అడిగేది ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఆర్థిక లోటు భర్తీకి ఫార్ములా ఇవ్వాలన్న కేంద్రం వాదనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లిచ్చిన ఫార్ములా ఏమిటని, ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. రాష్ట్రానికి ఏమి కావాలో ఇంకా తాము అడగడం ఏమిటని, ఎంత ఇవ్వాలో అంత ఇవ్వాలని, అది కేంద్రం బాధ్యత అని చంద్రబాబు పేర్కొన్నారు. జాతీయ పార్టీల తోడ్పాటుతోనే రాష్ట్ర ప్రయోజనాలు సాధించగలిగే పరిస్థితి వచ్చిందని, సహచర పార్టీల తోడ్పాటుతో పునర్విభజన హామీల సాధన కోసం పోరాటం తీవ్రం చేయాలని ఎంపీలకు సూచించారు. 42 ఎంపీలు ఉన్నప్పుడు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి లబ్ధి చేకూర్చామని, విభజన తరువాత రెండు తెలుగు రాష్ట్రాలు బలహీన పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎంపీలంతా పార్లమెంటుని స్తంభింప చేయాలని సీఎం ఆదేశించారు. ఇదే సమయంలో చంద్రబాబు ఎంపీల నుంచి విడివిడిగా అభిప్రాయాలు తీసుకున్నారు. ఇదిలావుండగా రెండవ రాజధానికి తాను మద్దతు ఇవ్వలేదని ఎంపీ టీజీ వెంకటేష్ స్పష్టం చేసినట్లు సమాచారం. జాతీయ పార్టీల తోడ్పాటుకు సైతం మోడీ సర్కార్‌లో కదలిక రానట్లయితే రాజీనామాలు చేసేందుకు సైతం వెనుకాడబోమనే సంకేతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోగా కేంద్రం నుంచి ఆశించిన ఫలితాలు రానిపక్షంలో మిత్రత్వం వదిలి కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఉదయం ప్రారంభమైన సమావేశం సాయంత్రం వరకు సుదీర్ఘంగా కొనసాగింది. అయితే సమావేశం అనంతరం పలువురు ఎంపీలు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం కోసం త్వరలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోనున్నామంటూ వెల్లడించారు.

జమిలి కోసం కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

కేబినెట్ దీనిపై నిర్ణయం తీసుకున్న తర్వాత లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా బిల్లును ఆమోదించాల్సి ఉంది. కానీ లోక్‌సభలో సునాయాసంగా బిల్లు ఆమోదం పొందే అవకాశం ఉన్నప్పటికీ రాజ్యసభలో కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకించే అవకాశం కూడా ఉంటుంది. ఈ నేపథ్యంలో బిల్లు ఆమోదం కొంత అనుమానమేనని తెలుస్తోంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించే ప్రతిపాదనను లా కమిషన్‌కు నివేదించే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తోంది. లా కమిషన్‌కు ఈ అంశాన్ని నివేదిస్తే వివిధ స్థాయిల్లో జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతుందని ప్రభుత్వం యోచిస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని మోడీ ప్రతిపాదించిన జమిలి ఎన్నికలపై విస్తృతంగా చర్చ జరిగి ఓ నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అధికారులు చెబుతున్నారు. జమిలి ఎన్నికల అంశాన్ని లా కమిషన్‌కు నివేదించడంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని మరికొందరు అధికారులు పేర్కొన్నారు. జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం వ్యక్తమైతే ఈ ప్రతిపాదన ఫలవంతమవుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన చట్టాల్లో ఏయే సవరణలు తీసుకురావాలనే అంశంపై ప్రభుత్వం కసరత్తు సాగిస్తోందని పేర్కొన్నాయి. మరోవైపు ఉమ్మడి పౌరస్మృతిపై లా కమిషన్ ప్రస్తుతం కసరత్తు సాగిస్తున్న క్రమంలో జమిలి ఎన్నికల ప్రతిపాదనను కమిషన్‌కు నివేదిస్తారని భావిస్తున్నారు. ప్రధాని మోడీ ప్రతిపాదించిన జమిలి ఎన్నికలపై గత కొన్నేళ్లుగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. పదేపదే ఎన్నికలు వస్తుండటంతో ప్రభుత్వాలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిసారించలేకపోతున్నాయని, జమిలి ఎన్నికలతో ఈ ఇబ్బందులు అధిగమించడంతో పాటు భారీ వ్యయప్రయాసలకు కళ్లెం వేయవచ్చని కేంద్రం వాదిస్తోంది. ఈ ప్రతిపాదనపై ఇప్పటికే బీజేపీ చీఫ్ అమిత్ షా ఆ పార్టీ సీఎంలు, డిప్యూటీ సీఎంలతో చర్చించారు. ఈసీ సైతం జమిలి ఎన్నికలకు సానుకూలంగా ఉన్నా ఇది ఆచరణకు నోచుకోవాలంటే పలు రాజ్యాంగ సవరణలు అవసరమని, ఏకాభిప్రాయంతో ముందుకెళ్లాలని సూచిస్తోంది. ఈ అంశంపై ఏకాభిప్రాయం రావటం అంత సునాయాసం కాదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల నుంచి వ్యతిరేకత వస్తే మాత్రం ఇది అమలు అయ్యే సాధ్యం కాదని తెలుస్తున్నది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చే అధికారం కేంద్రానికి లేకపోవటమే ఇందుకు కారణం. కేంద్రంలోని బీజేపీ ప్రతి అంశాన్ని రాజకీయ ప్రయోజనం కోణంలోనే చూస్తూ విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటుందనే విమర్శలు కూడా ఉన్నాయి. మార్చి 5 నుంచి జరగనున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ అంశంపై కేంద్రం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల నుంచి అందిన సమాచారం.

సినిమా బంద్



విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్ : చిత్ర పరిశ్రమలో నిర్మాతలు, డిజిటల్ సర్వీసు ప్రొవైడర్ల మధ్య వివాదం మరింత ముదిరింది. వీపీఎఫ్ ఫీజుల రద్దును డిమాండు చేస్తూ శుక్రవారం నుంచి దక్షిణాది రాష్ట్రాల్లో థియేటర్ల బంద్ పాటిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వారం రోజులపాటు డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లైన క్యూబ్, యూఎఫ్‌ఓ, పీఎక్స్‌డీ సంస్థలకు కంటెంట్ నిలిపి వేశారు. దీంతో సాధారణ థియేటర్లతోపాటు మల్టీప్లెక్స్‌ల్లోను సినిమాల ప్రదర్శన నిలిచిపోయింది. వర్చువల్ ఫీజు రద్దు చేయడంతో పాటు ప్రకటన నిడివి తగ్గించడం, ప్రతి ఆటకు రెండు కొత్త సినిమాల ప్రచార చిత్రాలను ఉచితంగా ప్రదర్శించాలనే డిమాండ్లతో నిర్మాతలు బంద్‌కు పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు దిగిరాకపోవడంతో నిరవధికంగా థియేటర్లు బంద్ చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. ఈ మేరకు థియేటర్ల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 1700 థియేటర్లతోపాటు హైదరాబాద్ లోని 250కిపైగా థియేటర్ల యాజమానులు నిర్మాతల డిమాండ్లకు మద్దతు ప్రకటిస్తూ బంద్ పాటించారు. థియేటర్ల ముందు బోర్డులు అంటించి ప్రేక్షకులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీంతో థియేటర్లన్నీ వెలవెలబోయాయి. సినిమాల ప్రదర్శన నిలిచివేత కారణంగా ఒక్కో థియేటర్ కనిష్ఠంగా రూ.50 వేల వరకు నష్టపోవాల్సి వచ్చిందని ఎగ్జిబిటర్లు వాపోతున్నారు. నిర్మాతలు, డిజిటల్ సర్వీసుల మధ్య నెలకొన్న సమస్యను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎగ్జిబిటర్లు విజ్ఞప్తి చేశారు. నిర్మాతల డిమాండ్లపై డిజిటల్ సర్వీసు ప్రొవైడర్లు ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

9 నుంచి ఫ్రాన్స్ అధ్యక్షుడి పర్యటన

న్యూఢిల్లీ : ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ఈనెల 9వ తేదీ నుంచి 4 రోజులపాటు భారతదేశంలో పర్యటించనున్నారు. భారత విదేశాంగశాఖ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలియజేసింది. అంతర్జాతీయ సోలార్ అలయన్స్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన భారతదేశంలో పర్యటిస్తున్నారు. ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండే 2016లో రిపబ్లిక్‌డే ఉత్సవాలకు హాజరయ్యారు. ఆయన స్థానంలో ఎన్నికైన మాక్రాన్ మొదటిసారిగా భారతదేశంలో పర్యటిస్తున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ 2017 జూన్‌లో ఫ్రాన్స్‌లో పర్యటించి మాక్రాన్‌తో సమావేశమయ్యారు. మాక్రాన్ ఎన్నికైన నెలరోజుల తరువాత ఇరువురి నేతలు సమావేశమయ్యారు. మాక్రాన్ ఈనెల 10వ తేదీన నరేంద్రమోడీతో కలిసి ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతారు.

రంధ్రాన్వేషణ సరికాదు!



విశాలాంధ్ర-బ్యూరో, శ్రీకాకుళం: పాత్రికేయులు వాస్తవ విషయాలను ప్రజలకు తెలియజేస్తారని, అంతేకాని నిరంతర రంధ్రాన్వేషణ సరికాదని ప్రభుత్వ విప్ కూన రవికుమార్ పత్రికా సోదరులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శ్రీకాకుళం జెడ్పీ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ వ్యవస్థాపక వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా 'అభివృద్ధి వార్తలు, మీడియా తీరు' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లి ధర్మారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి విప్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తాను ప్రాజెక్టులు పూర్తి అయి రెండవ పంటకు నీరందిస్తారని ప్రకటిస్తే, నదిలో నీరు ఎంత ఉంది? ఎంత కాలం ఉంటుంది? నీరు అందివ్వడం సాధ్యం కాదని కొందరు పత్రికల్లో రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలోనే పాత్రికేయులకు ఇళ్లు, అక్రిడిటేషన్‌కార్డులు, హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింప చేసినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి, జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి మాట్లాడుతూ పాత్రికేయులు వాస్తవాలను అధ్యయనం చేసి, వార్తలు రాయాలని, వాస్తవాలకు విరుద్ధంగా వార్తలు రాస్తే తమవంటి నాయకుల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. సదస్సులో పాల్గొన్న ఐజేయూ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రచన సందర్భంలో శాసన, నిర్వాహక న్యాయవ్యవస్థతోపాటు మీడియాను కూడా రాజ్యాంగ బద్ధం చేయాలని సూచించారని చెప్పారు. ఆకాశవాణి రేడియో డైరెక్టర్ నాగసూరి వేణుగోపాల్ మాట్లాడుతూ మీడియా కార్పొరేట్ చేతుల్లోకి వెళ్లిపోతోందని, యజమానుల ప్రయోజనాలతోపాటు, ప్రజల ప్రయోజనాలను కూడా పాత్రికేయులు పట్టించుకోవాలని కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అనుబంధ ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా శాఖ కార్యవర్గం నూతనంగా ఏర్పాటైంది.

14న గుంటూరులో జనసేన ఆవిర్భావ మహాసభ

విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: జన సేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ మహాసభలను ఈనెల 14న గుంటూరులో నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో తెలిపారు. అభిమానులు, నాయకులతో కలిసి సభను నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సుమారు 35 ఎకరాలలో సభకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పార్టీ అభిమానులు, జన సేన సైనికులు మహాసభకు హాజరవుతున్నట్లు తెలిపారు. సభకు వచ్చే ప్రతి కార్యకర్త తిరిగి తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, సభా ప్రాంగణంలో రక్షణ, ఇతర వసతులు, సభలో ప్రతి ఒక్కరికీ సభావేదికపై ఉన్న వారు కనిపించేలా దర్శకు, బారికేడింగ్ తదితర పనులను పకడ్బందీగా చేస్తున్నట్లు వివరించారు. అంతర్గత కమిటీలు చురుకుగా పనిచేస్తున్నాయని 14న మధ్యాహ్నం 3గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ప్రారంభం అవుతుందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల కోసం త్యాగాలు, అనితర సేవ చేసిన నాయకులను స్మరించుకునేలా సభా ప్రాంగణం, స్వాగత తోరణాలకు పేర్లు ఉంటాయన్నారు. కార్యక్రమం సమన్వయం కోసం విజయవాడలోని భారతీనగర్‌లో కార్యాలయం ప్రారంభించినట్లు పవన్ తెలిపారు.

భాగస్వామ్య సదస్సుకు రూ. 20 కోట్లు

- విందులు, వినోదాలకే రూ. 3.50 కోట్లు?
- కార్యక్రమాలకు కట్టలు తెంచుకున్న ధనప్రవాహం
- ప్రజాధనం దుర్వినియోగంపై విమర్శల వెల్లువ



భాగస్వామ్య సదస్సు (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: విశాఖపట్నంలో మూడోసారి నిర్వహించిన భాగస్వామ్య సదస్సుకు చేసిన ఖర్చును చూస్తే ఏమేరకు ప్రజాధనం ఆవిరైందో అర్థమవుతోంది. ఎంతో ఆర్భాటంగా, అంతే అట్టహాసంగా నిర్వహించిన సదస్సు కోసం వెచ్చించిన వ్యయం చూస్తే గుండెలాగిపోవడం ఖాయం. ఈ సదస్సు నిర్వహణకు ప్రభుత్వం దాదాపు రూ. 20 కోట్లకు పైగా ఖర్చు చేసింది. రాష్ట్ర విభజన నాటి నుంచి కష్టాల్లో ఉన్నామని చంద్రబాబు పేద నిట్టూర్పులు విడుస్తూనే కోట్లాది రూపాయలను వృథా చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలనే నెపంతో ముఖ్యమంత్రి సహా మంత్రులు, అధికారులు ఎడాపెడా విదేశీ పర్యటనలు చేస్తున్నారు. వర్షాభావం వల్ల నదుల్లో నీటి ప్రవాహం తక్కువగా ఉందేమో కానీ పుష్కరాలు, సభలు, సమావేశాలు, సదస్సులు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇలా.. అన్ని కార్యక్రమాలకూ ధన ప్రవాహం కట్టలు తెంచుకొని దూకుడుతో సాగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా చంద్రబాబు ఇవేమీ పట్టించుకోకుండా ప్రచార్భాటం కోసం పాకులాడుతూ తనదైన శైలిలో కోట్లను దుబారా చేస్తూనే ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ)తో కలిసి విశాఖలో వరుసగా మూడోసారి భాగస్వామ్య సదస్సును ఫిబ్రవరి 24వ తేదీ నుంచి 26 వరకూ మూడ్రోజులపాటు నిర్వహించింది. ఇందులో 734 ఎంఓయూలను కుదుర్చుకోవడం ద్వారా రూ. 4,39,765 కోట్ల విలువ చేసే పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని సీఎం ప్రకటించారు. తద్వారా ఏర్పాటయ్యే పరిశ్రమల వల్ల 11.02 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. వాస్తవానికి గత రెండేళ్లలో కుదిరిన ఒప్పందాల్లో పెట్టుబడులు కేవలం 15 శాతం, ఉద్యోగాలు 10 శాతం మందికే వచ్చాయని లెక్కలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో మూడోసారి సదస్సు నిర్వహణ కోసం సీఐఐ డైరెక్టర్ ఎస్ జయకుమార్ ఈ ఏడాది జనవరి 29న రూ. 16.46 కోట్లు అంచనాలతో కూడిన నివేదికను పరిశ్రమలు, వాణిజ్యశాఖకు అందజేశారు. దీనికి అదనంగా 18 శాతం వస్తు సేవల పన్ను (జీఎస్టీ)గా రూ. 2.97 కోట్లను చేర్చాల్సి ఉంది. అంటే దాదాపు రూ. 20కోట్ల వ్యయం కానున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఈ మొత్తంతో ప్రధాన వేదికతోపాటు ఇతర వేదికల వద్ద మౌలికవసతులు, హ్యాంగర్స్ సెట్టింగ్, ఆహారపానీయాల ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఇక వేదిక వద్ద హ్యాంగర్ స్ట్రక్చర్, బ్యాక్‌డ్రాప్, సీసీటీవీ, టెలిఫోన్ తదితర సదుపాయాల కోసం రూ.12.31 కోట్లతో మరొక ప్రతిపాదనను ఫిబ్రవరి 14న పరిశ్రమలశాఖకు సమర్పించారు. ఇందులో రూ. 7.38 కోట్లను ముందస్తుగా విడుదల చేయాలని కోరడంతో ఆశాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియరాజ్ ఈనెల 24వ తేదీన రూ. 2.03 కోట్లకు పాలనామోదం తెలియజేస్తూ విడుదల చేశారు. సదస్సులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి విచ్చేసిన 117 మంది ప్రతినిధులకు ఆయా స్టార్ హోటళ్లలో బస మొదలుకొని వారికి నోరూరించే విభిన్న రుచుల్లో భోజనాలు, రవాణా, ముఖ్యమంత్రి అతిథులకు ఇచ్చే విందు, నగర సుందరీకరణ, విద్యుద్దీపాలతో అలంకరణ తదితరాల కోసం అదే రోజు రూ. 3.43 కోట్లను విడుదల చేశారు. ఇంకా ప్రతినిధులకు ఇచ్చే సదస్సు కిట్లు, ఎంవోయూ ఫోల్డర్లు, ముఖ్యమంత్రి ఇచ్చే బహుమతులకు నిర్దేశించిన మరొక జీవో ద్వారా రూ. 1.74 కోట్లను మంజూరు చేసారు. ఈ విధంగా ఒకే రోజున రూ. 7.20 కోట్లను సదస్సు ఖర్చు కోసం విడుదల చేశారు. అంచనా వ్యయంలో ఆయా అవసరాల కోసం 60 నుంచి 70 శాతం నిధులను ముందుగానే మంజూరు చేసిన ప్రభుత్వం సదస్సు ముగిసిన తర్వాత మిగిలిన మొత్తాలను విడుదల చేయనుంది. ఈ విధంగా కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. సదస్సులకైన ఖర్చుతో ఒక పరిశ్రమనే నెలకొల్పవచ్చనే అభిప్రాయాలను పరిశ్రమల రంగానికి చెందిన నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ఈ సదస్సు వల్ల కాంట్రాక్టర్లు, స్టార్ హోటళ్లకు మేలు జరగడం తప్ప నిరుద్యోగులకు ప్రత్యేకంగా ఒరిగేదేమీలేదని వారు స్పష్టం చేస్తున్నారు.

పోలవరంలోనూ...

చంద్రబాబు ప్రభుత్వం ఒకవైపు పోలవరం నిర్మాణానికి సంబంధించిన నిధులను కేంద్రం ఇవ్వడంలేదంటూనే మరోవైపు ప్రచారం కోసం లక్షలాది రూపాయలను వృథా చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు ప్రాముఖ్యతను తెలియచేసే 22 నిముషాల డాక్యుమెంటరీని రూపొందించే బాధ్యతను అమెరికా కేంద్రంగా పనిచేసే నేషనల్ జియోగ్రఫిక్ ఛానల్ (ఎన్‌జీసీ)కు అప్పగించింది. దీనిపై ప్రాజెక్టు చరిత్ర, నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలు - ఉపయోగాలు, ముఖ్యమైన ఘట్టాలు, ప్రముఖుల ఇంటర్వ్యూలు, ప్రస్తుత పనులతో పాటు పూర్తయిన ప్రాజెక్టు స్వరూపాన్ని 2 డి, 3 డిలో తయారుచేయాలని ఎన్జీసీ బృందాన్ని కోరింది. ఇందుకోసం రూ. 75 లక్షలకు పాలనామోదం తెలియ చేస్తూ రాష్ట్ర జల వనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ గురువారం జీవోఆర్టీ నెంబరు 163ను జారీ చేశారు. వాస్తవంగా ప్రపంచంలో ఏదైనా విశిష్టమైన, విభిన్నమైన నిర్మాణాలు, అంశాలుంటే ఎన్జీసీనే స్వయంగా రంగంలోకి దిగి సంబంధిత ప్రభుత్వ అనుమతితో డాక్యుమెంటరీని రూపొందించడం రివాజుగా వస్తుందని పేర్కొంటున్నారు. గత ఏడాది బీబీసీ తిరుమలలో జరుగుతున్న నిత్యాన్నదానంపై డాక్యుమెంటరీని సొంత ఖర్చుతో నిర్మించింది. ఇందుకు టీటీడీ ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రజోపయోగకరమైన కార్యక్రమాలను విస్మరించి స్వప్రయోజనాల కోసమే చంద్రబాబు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం సబబు కాదంటున్నారు. లోటు బడ్జెట్‌తో సతమతమవుతున్న ఈ తరుణంలో ఇలాంటి దుబారా ఖర్చులు అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు.



4న బీచ్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన

- రైల్వేజోన్, హోదాకై ఉద్యమం ఆగదు
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీఎస్ఎన్ , కొణతాల

విశాలాంధ్ర-విశాఖపట్నం : రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ విభజన హామీలను అమలు చేయాలని, హోదా ప్రకటించాలని డిమాండు చేస్తూ ఈ నెల 4న విశాఖ బీచ్‌రోడ్డులో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఉత్తరాంధ్ర చర్చావేదిక నాయకులు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్, సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి తెలిపారు. ఈ మేరకు కొవ్వొత్తుల ప్రదర్శన పోస్టర్‌ను శుక్రవారం విశాఖ అల్లిపురం సీపీఐ కార్యాలయంలో నేతలతో కలసి జేవీఎస్ఎన్, కొణతాల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేవీఎస్ఎన్ మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ప్రకటించాలని, విభజన హామీలను అమలు చేయాలని, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. ఇందుకు నిరసనగా ప్రజలే హోదా కోసం, జోన్ కోసం ఉద్యమిస్తున్నారని, ఇప్పటికైనా టీడీపీ కళ్లుతెరిచి రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్రానికి జరిగిన అన్యాయం కోసం తమతో కలసి పోరాడా లన్నారు. 4న జరిగే కొవ్వొత్తుల ప్రదర్శనలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు, మేధావులు, కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలు కలసి తమ నిరసనను తెలియజేసి కేంద్రానికి కనువిప్పు చేయాలని పిలుపునిచ్చారు. విభజన హామీల అమలు కోసం ఢిల్లీలో 5 నుండి 10 వరకు ఆందోళనలు చేపడతామని కొణతాల వెల్లడించారు. పోస్టర్ ఆవిష్కరణలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జేడీ ప్రభాకర్, నగర కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ.విమలతో పాటు అంగ అప్పలరాజు పాల్గొన్నారు.

అన్నీ మీరే మాట్లాడితే..ఇక నేనెందుకు..?

- టీడీపీపై విమర్శలతో హరిబాబు సీరియస్
- కృష్ణాజిల్లా పార్టీ అధ్యక్షుడు కుమారస్వామికి క్లాస్
- కేంద్ర, రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే అభివృద్ధి



విశాలాంధ్రబ్యూరో - అమరావతి : 'అన్నీ మీరే మాట్లాడేస్తున్నారు..ఎవరెవరో ఏదేదో చెప్పేస్తున్నారు..ఇక నేనేం చెప్పాలి. అసలు ఈ సమావేశానికి నన్నెందుకు పిలిచారు. ఇక నేను చెప్పాల్సిందేమీ లేదు..అందుకే నేను వెళ్లిపోతా' ఈ మాటలు అన్నది ఎవరో కాదు..సాక్షాత్తు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ కంభంపాటి హరిబాబే. విజయవాడలోని శుక్రవారం జరిగిన కృష్ణాజిల్లా బీజేపీ విస్తృతస్థాయి సమావేశానికి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే - ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి' అనే అంశంపై ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఆ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి టీడీపీపై విమర్శల బాణాలను ఎక్కుపెట్టారు. గత నెల ఒకటో తేదీన పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే ప్రధాన ఆరోపణలపై కుమారస్వామి తీవ్రంగా స్పందించారు. కేంద్ర క్యాబినెట్‌లో ఆమోదం పొందిన తర్వాత బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని, అదే క్యాబినెట్‌లో టీడీపీకి చెందిన ఇద్దరు మంత్రులు ఉన్నారని, అన్యాయంపై అప్పుడెందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. మిత్రపక్షం టీడీపీ సహా అన్ని పార్టీలు బీజేపీని టార్గెట్ చేశాయని, అయినప్పటికీ రానున్న అన్ని ఎన్నికలలో ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం మాజీ మంత్రి, సీనియర్ నాయకురాలు యర్నేని సీతాదేవిని మాట్లాడాలని ఆహ్వానించారు. ఆమె కూడా టీడీపీపైనే విమర్శనాస్త్రాలు సంధించటం ప్రారంభించారు. ఆమె ఏకంగా రాజధాని నిర్మాణానికి ఇచ్చిన నిధులను ఇతర వాటికి వాడుకోవటమే కాకుండా సరిగా లెక్కలు చెప్పటం లేదంటూ స్వరం పెంచారు. కుమారస్వామి ప్రసంగంతోనే అసహనంతో ఉన్న బీజేపీ అధ్యక్షుడు హరిబాబుకు చిర్రెత్తుకొచ్చింది. వేదికపై తన పక్కనే కూర్చున్న కుమారస్వామికి క్లాస్ పీకారు. అన్నీ మీరే మాట్లాడుతున్నారుగా, ఇక నేను చెప్పాల్సింది ఏమీ ఉండదు. అలాంటప్పుడు తనెందుకు వెళ్లిపోతానంటూ హెచ్చరించారు. దీంతో కుమారస్వామి ఒక మహిళా నాయకురాలిని పిలిచి సీతాదేవి ప్రసంగాన్ని ముగించమని చెప్పాలని కోరారు. సదరు మహిళానేత అదే విషయాన్ని సీతాదేవి చెవిలో చెప్పటం, ఆ వెంటనే ఆమె అన్ని విషయాలు హరిబాబు చెబుతారంటూ కూర్చుండి పోయారు. సమావేశం ప్రారంభం నుంచి హరిబాబు మాట్లాడేంత వరకు వేదికపై జరుగుతున్న తంతు మొత్తాన్ని పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలకు స్పష్టంగా తెలుస్తూనే ఉంది. సమావేశానికి తమను ఆహ్వానించ లేదంటూ విజయవాడ నగర కమిటీ నాయకులు పార్టీ అధినేత హరిబాబుకు ఫిర్యాదు చేశారు. అప్పటికే జిల్లా అధ్యక్షుడు కుమారస్వామిపై గుర్రుగా ఉన్న హరిబాబు, వేదికపై టీడీపీకి వ్యతిరేకంగా మాట్లాడటం మరింత ఆగ్రహాన్ని తెప్పించింది. కేంద్ర బడ్జెట్ తర్వాత రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలను పరిశీలిస్తే సీఎం చంద్రబాబుకు హరిబాబు అనుకూలంగా మాట్లాడుతున్నారనే వ్యాఖ్యలు పార్టీలో వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా నేత కుమారస్వామిపై హరిబాబు సీరియస్ కావటం కూడా పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

హోదా రాష్ట్రాలుంటే, మనకూ డిమాండు

దేశంలో మూడు రాష్ట్రాలకు ప్రత్యేక హోదాను కొనసాగిస్తున్నట్లు నిరూపిస్తే, రాష్ట్రానికి హోదా కావాలని కేంద్రాన్ని డిమాండు చేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు అన్నారు. హోదా లేకపోవటం వల్లే ప్రత్యేకంగా అదనపు నిధులను మంజూరు చేశామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకదానికొకటి సహకరించుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వనన్ని ప్రాజెక్టులు ఏపీకి మంజూరయ్యాయని, విభజన చట్టంలో ఉన్న అన్ని అంశాలను అమలు చేశామని, లేనివాటిని కూడా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలావుండగా, తన ప్రసంగంలో మొదటి నుంచి చివరి వరకు కాంగ్రెస్‌పైనే హరిబాబు విమర్శలు చేశారు. చట్టంలో హోదా అంశాన్ని పెట్టకుండా, ఈసారి అధికారంలోకి వస్తే రాష్ట్రానికి హోదా ఇస్తామంటూ చెప్పటం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. బీజేపీపై విమర్శలు చేసే వారికి సరైన సమాధానాలు చెప్పేరీతిలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉండాలన్న హరిబాబు, టీడీపీతో ఘర్షణ వైఖరి సరైందికాదని పేర్కొనటం విశేషం.

కోర్టుకెళ్లేందుకు సిద్ధం....

- కేంద్రంపై జాతీయ స్థాయిలో ఉద్యమం..
- పదవులు త్యాగానికి సిద్ధం : టీడీపీ ఎంపీలు



విశాలాంధ్ర అమరావతి : రాష్ట్ర విభజనానంతరం రావాల్సిన నిధులు , హామీలు అందనందున కేంద్రంపై జాతీయ స్థాయిలో ఉద్యమం నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు పిలుపు నిచ్చారు. ఉండవల్లిలోని సీఎం నివాసం వద్ద గ్రీవెన్స్ భవనంలో శుక్రవారం టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడి భవిష్యత్ కార్యాచరణను వివరించారు.

కోర్టుకెళ్లేందుకు సిద్ధం : ఎంపీ గల్లా జయదేవ్

రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్లు గడిచినా కేటాయింపులు జరపలేదని, సోమవారం నుంచి జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఆర్థిక బిల్లులో కేటాయింపులు జరిపితే మంచిదని, లేదంటే దాన్ని వ్యతిరేకిస్తామని ఎంపీ గల్లా జయదేవ్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష వైసీపీ ప్రత్యేక హోదా మాత్రమే అడుగుతూ, ఇతర అంశాలను విస్మరించారని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలన్నింటినీ ప్రత్యేక ప్యాకేజీలో ఇస్తామన్నారు కాబట్టే అధినేత చంద్రబాబు ఆనాడు అంగీకరించారని, ఇప్పటికీ వాటిని కేటాయించకపోవడంతో కేంద్ర వైఖరిని నిరసిస్తున్నామన్నారు. అవసరమైతే హామీలపై కోర్టుకూ వెళ్తామని ఆయన వెల్లడించారు.

పార్లమెంట్ స్తంభింప చేస్తాం : ఎంపీ తోట నరసింహం

కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత మోడీ సర్కారుపై ఉందని, కేంద్రం స్పందించని పక్షంలో ఇతర రాజకీయ పక్షాల సహకారం కూడా తీసుకొని పార్లమెంట్ స్తంభింప చేస్తామని తోట నర్సింహం వెల్లడించారు. హేతుబద్ధతలేని విభజనతో నవ్యాంధ్ర తీవ్రంగా నష్టపోయి కష్టాల సుడిగుండంలో చిక్కుకుపోయిందని, కాంగ్రెస్ చేసిన విభజనకు ఆనాడు భాజపా మద్దతు తెలిపి, ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. విభజనతో నష్టపోయిన ఏపీని ప్రత్యేక హోదా మాత్రమే ఆదుకోగలదన్నారు. ఈ నెల 5న ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో కేంద్రాన్ని నిలదీసి, రాష్ట్ర బాగోగుల కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు సూచనలతో పార్లమెంటులో నిరసనలు చేపడతామన్నారు.

ఉద్యమం ఉధృతం : ఎంపీ రామ్మోహన్‌నాయుడు

మార్చి 5నుండి సమావేశాలు ప్రారంభం అయిన వెంటనే కేంద్రంపై ఒత్తిడిని తీవ్రతరం చేసి, దేశంలోని అన్ని రాజకీయ పక్షాలకు ఏపీలో ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ పూర్తి సమాచారం తో లేఖ రాస్తామని ఎంపీ రామ్మోహన్ నాయుడు తెలిపారు. పార్లమెంటరీ పార్టీ తరపున సీఎం చంద్రబాబు సూచనలకనుగుణంగా లేఖలు ఇస్తామని, విభజన జరిగిన సమయంలో ఏ పార్టీలైతే ఉన్నాయో వారంతా ఏపీకి జరుగుతున్న అన్యాయానికి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఏపీ విభజన చట్టంలో 19 అంశాలు స్పష్టంగా ఉన్నాయని, ఎంతటి కఠిన నిర్ణయాలు తీసుకునేందుకైనా వెనకాడేది లేదని రామ్మోహన్ వెల్లడించారు.

ముగిసిన ఏపీ టెట్

- 91.94శాతం హాజరు
- పేపర్-1,2,3లకు 4లక్షల10వేల833 మంది అత్యధికంగా పేపర్-1 94.64శాతం హాజరు
- పేపర్-2కు 88.86శాతం, పేపర్-3కు 94.21శాతం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఏపీ టెట్ (ఉపాధ్యాయ అర్హత పరీక్ష) శుక్రవారం నాటితో ముగిసింది. ఫిబ్రవరి 21వ తేదీ నుంచి టెట్-1,2,3 పేపర్ల పరీక్షలను ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్రంతోపాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నయ్‌లలో ఈ పరీక్షలకు 190 పరీక్షా కేంద్రాల్ని ఏర్పాటు చేశారు. పేపర్-1కు 8, పేపర్-2కు 8, పేపర్-3కు 3 సెషన్ల చొప్పున కేటాయించారు. ఈ మూడు పేపర్లకు మొత్తంగా 4,46,833 మంది దరఖాస్తు చేయగా, వారిలో 4,10,828 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పేపర్-1కు 1,80,742 మంది అభ్యర్థుల్ని పరీక్షలకు కేటాయించగా, 1,71,052 మంది (94.64శాతం) మంది, పేపర్-2కు 2,04,028 మంది అభ్యర్థులకుగాను 1,81,304 మంది (88.86శాతం) పరీక్ష రాశారు. పేపర్-3కు 62,063 మంది అభ్యర్థుల్ని కేటాయించగా వారిలో 58,472 (94.21శాతం) అభ్యర్థులు హాజరయ్యారు.

4వ తేదీ నుంచి కీ విడుదల: టెట్ కన్వీనర్ సుబ్బారెడ్డి

ఏపీ టెట్ పరీక్ష ప్రశ్నాపత్రాల కీను ఈ నెల 4వ తేదీ నుంచి వరుస వారీగా ఆన్‌లైన్లో అందుబాటులో ఉంచనున్నట్లు టెట్ కన్వీనర్ ఎ.సుబ్బారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం సీఎస్ఈ.ఏపీ.గొవ్.ఇన్ వెబ్‌సైట్ నుంచి వివరాలు పొందవచ్చని తెలిపారు. ఆయా పరీక్షల ప్రశ్నాపత్రాలపై అభ్యంతరాలను ఈ నెల 4వ తేదీ నుంచి 9వ తేదీలోగా ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు ఆన్‌లైన్లో తెలపాలని పేర్కొన్నారు. ఆఫ్‌లైన్లో పంపిన అభ్యంతరాల్ని స్వీకరించబోమని స్పష్టం చేశారు.

సినీ థియేటర్ల బంద్‌కు సీపీఐ మద్దతు

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి : సినిమా డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరుకు నిరసనగా శుక్రవారం నుంచి 5 రాష్ట్రాల్లో చేపట్టిన సినీ థియేటర్ల బంద్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్యూబ్, యూఎఫ్ఓ సంస్థలైన డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు వర్చువల్ ప్రింట్ ఫీజు (వీపీఎఫ్)ను తీసివేయాలని గత కొంతకాలంగా సినీ నిర్మాతల మండలి కోరుతున్నప్పటికీ డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు స్పందించలేదు. డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్లు ఏర్పాటు చేసిన కొన్నాళ్ల తర్వాత వీపీఎఫ్‌ను పూర్తిగా తీసివేయాల్సి ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషా చిత్రాలకు ఈ ఫీజును ఇంకా వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయి. ఈనేపథ్యంలో డిజిటల్ ప్రొవైడర్ల తీరుకు నిరసనగా దక్షిణాది సినీ నిర్మాతల మండలి 5 రాష్ట్రాల్లో సినిమా థియేటర్ల బంద్ చేపట్టినందున తక్షణమే ప్రభుత్వాలు జోక్యం చేసుకొని, డిజిటల్ ప్రొవైడర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.

జేవీఎస్ ట్రస్ట్‌లో శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - విజయవాడ : విజయవాడ నగరంలో నూతనంగా నిర్మించిన కొత్తపల్లి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ నందు శిక్షణా తరగతులు పునః ప్రారంభమయ్యాయి. గతంలో జేవీఎస్ ట్రస్ట్ నందు మహిళలకు టైలరింగ్,ఎంబ్రాయిడరీ వంటి పలు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎఐటీయూసీ నూతన కార్యాలయం నిర్మాణం పూర్తయిన తర్వాత కొత్తపల్లి సత్యనారాయణ భవన్ మొదటి అంతస్తులో ట్రస్ట్‌ను పునఃప్రారంభించగా కంప్యూటర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ ఇతర శిక్షణ తరగతులను శుక్రవారం నుండి ప్రారంభించారు.ఈ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో సులువుగా ఉపాధి పొందవచ్చని ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీలు కొత్తపల్లి కల్పన, శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ సభ్యులను ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వలిసెట్టి వెంకట రామారావు, ఉప ప్రధాన కార్యదర్శి రావులపల్లి రవీంద్రనాథ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.వి.కొండలరావు, ఖాదర్ బాషా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష కార్యకర్తల అరెస్టుకు సీపీఎం ఖండన

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: శ్రీకాకుళంలో ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోరుతూ నిరసన దీక్షలు చేస్తున్న వామపక్ష కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి మధు తీవ్రంగా ఖండించారు. ఈమేరకు శుక్రవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని నిరసన తెలియచేస్తున్న సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం దారుణమన్నారు. శిబిరంలో టెంట్లను సైతం పోలీసులు పీకేయడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సనపల నరసింహులు, సీపీఎం జిల్లా కార్యదర్శి బి కృష్ణమూర్తి, న్యూడెమోక్రసీ నాయకుడు నేతింటి నీలంరాజుతో పాటు మొత్తం 15 మందిని అరెస్ట్ చేశారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ప్రజాతంత్రవాదులు ఖండించాలని మధు కోరారు.

ఇప్పుడా సమస్యలు గుర్తుకొచ్చేది : ఈయూ ఆరోపణ

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కార్మిక సంఘాల ఎన్నికల్లో గుర్తింపు సాధించిన నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) గుర్తింపు రద్దవుతున్న తరుణంలో కార్మికుల సమస్యలు గుర్తుకొచ్చాయా? అని ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) నేతలు ప్రశ్నించారు. ఈమేరకు ఈయూ రాష్ట్ర అధ్యక్షుడు వైవీరావు, ప్రధాన కార్యదర్శి కె పద్మాకర్, అదనపు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు శుక్రవారం ప్రకటన ద్వారా ఆరోపించారు. ఎన్ఎంయూ గుర్తింపు కాలపరిమితి శనివారంతో ముగుస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, ఎలాంటి పోరాటాలు చేయకుండా సన్మానాలు, సత్కారాలతో ఎన్ఎంయూ కాలక్షేపం చేసిందన్నారు. గుర్తింపు రద్దవుతున్న నేపథ్యంలో కార్మికుల సమస్యలపై ఉద్యమబాట పడతామంటూ సంఘ నేతలు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయా సమస్యలపై జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఎన్ఎంయూ ముందుకొస్తే తాము మద్దతునిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈయూ నేతలు సూచించారు. లేదంటే ఇప్పటికే తమ యూనియన్ వేతన సవరణ, ఐఆర్ ప్రకటన, తొలగించిన కాంట్రాక్టర్లను తిరిగి తీసుకోవడం వంటి డిమాండ్లతో యాజమాన్యంపై ఆందోళన చేస్తున్నందున మద్దతు తెలిపి తమతో కలసి రావాలని ఎన్ఎంయూ నేతలను కోరారు.

'హోదా' కోసం..జాతీయ రహదారుల దిగ్బంధం



విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఏపీ ప్రత్యేక హోదా, విభజన హామీల హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు శుక్రవారం జాతీయ రహదారులను దిగ్బంధించారు. పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు.విజయవాడ బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ దగ్గర జాతీయ రహదారిపై పీసీసీ చీఫ్ డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఆధ్వర్యాన పలువురు రాష్ట్ర, నగర కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు.ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని దుయ్యబట్టారు.ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ముందస్తుగా ఫ్లైఓవర్ దగ్గరకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేశారు.దీంతో పోలీసులు, కాంగ్రెస్ నేతలకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం కొనసాగింది.పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలి, పీసీసీ ప్రధాన కార్యదర్శులు మీసాల రాజేశ్వరరావు, నరహరిశెట్టి నరసింహారావు, ఏపీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, పీసీసీ అధికార ప్రతినిధులు నిమ్మల జ్యోతిక, కొలనుకొండ శివాజీ, కాంగ్రెస్ నాయకులు తోట సాంబశివరావు, మొయిన్, పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.వారందరినీ పెనమలూరు, కంకిపాడు పోలీసుస్టేషన్లకు తరలించారు.

సంపాదకీయం

సిరియాలో ఏం జరుగుతోంది!

శవాల దిబ్బగా మారుతున్న సిరియాకు సంబంధించిన ఫొటోలు, వీడియోల పోస్టులు సోషల్ మీడియాలో హోరెత్తుతున్నాయి. ఇదంతా అసద్ ప్రభుత్వ అమానుష రాక్షసకాండగా ప్రచారం సాగుతోంది. అసలు సిరియాలో ఏం జరుగుతోంది? అమెరికా, దాని మిత్రదేశాలు, దాని అనుకూల ఉగ్ర వాద గ్రూపులు ఆడుతున్న కపట నాటకం ఏమిటి? సిరియా సైనిక సేనల పాత్ర ఏమిటి? సోషల్ మీడియా అత్యుత్సాహం, అవగాహన లేమితో కూడిన అర్ధసత్య ప్రచారం వెనుక కుట్ర ఏమిటి? ఈ అంశాలన్నింటినీ సమగ్రంగా, లోతుగా విశ్లేషించకుండా సిరియా అమానుషకాండ వెనుక కారకులెవరనేది నిర్ధారించడం కష్టం. ఇందుకు సిరియా చరిత్రను, దాని లౌకికవాద నిబద్ధతను తెలుసుకోవాలి. అరబ్ జాతీయవాదాన్ని సిరియా అనుసరిస్తోంది. ఉద్బోధి(?)స్తోంది. పర్షియన్ గల్ఫ్‌లోని అరబ్ దేశాలన్నీ(ఇరాక్ మినహా) రాజరిక పాలనలో ఉన్నాయి. వీటికి సౌదీ అరేబియా నేతృత్వం వహిస్తోంది. అరబ్ జాతీయ వాదాన్ని ఈ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. దీంతో సిరియాపై అవి కత్తికట్టాయి. చమురు సంపద పుష్కలంగా ఉన్న సౌదీ అరేబియా, ఇతర గల్ఫ్ దేశాలు అమెరికాకు వత్తాసు పలుకుతున్నాయి. సిరియా సర్వస్వతంత్ర దేశంగా సామ్రాజ్యవాద వ్యతిరేక, యూదు వ్యతిరేక, సోషలిస్టు శక్తుల అనుకూల వైఖరి ప్రదర్శిస్తోంది. అమెరికా అరబ్ జాతీయవాద, సోషలిస్టు శక్తులను దెబ్బతీసేందుకు దీర్ఘకాలంగా ప్రతీఘాత ఇస్లామిక్ శక్తులను, వాటి ప్రభుత్వాలను సమర్థిస్తోంది. సిరియా అనుసరిస్తున్న విధానాలు అమెరికా కంపెనీల ప్రయోజనాలు నెరవేర్చేలా లేకపోవడంతో దానిపై కక్ష కట్టింది. అంతేకాదు, తొలినుంచి ఇజ్రాయెల్‌ను సిరియా వ్యతిరేకిస్తోంది. పాలస్తీనాకు సంఘీభావం ప్రదర్శిస్తోంది. గోలాన్ హైట్స్ ప్రాంతం సిరియా భూభాగంలో ఉంది. అమెరికా తన శత్రువుగా భావిస్తున్న ఇరాన్‌తో ఇటీవల కాలంలో సిరియా సాన్నిహిత్యం పెంచుకుంది. సిరియాలో ఈ ప్రభుత్వాన్ని పడగొడితే అరబ్ ప్రాంతంలో ఇజ్రాయెల్‌కు ఎదురు నిలిచే దేశమే లేకుండా పోతుంది. ఈ కారణాలన్నింటితో సిరియా ప్రభుత్వ పతనాన్ని అమెరికా బలంగా కోరుకుంటోంది. సిరియాలోని అసద్ సర్కారును గద్దెదించేందుకు ఏడేండ్లుగా సాగుతున్న తిరుగుబాటులో అమెరికా సైన్యం నేరుగా జోక్యం చేసుకుంటున్న విషయం తెలిసిందే.

సిరియా మిగతా ప్రాంతాల్లో ఓటమి పాలైన అసద్ వ్యతిరేక శక్తులన్నీ రాజధాని డమాస్కస్‌కు 15కి.మీ. దూరంలోని గౌటా నగరానికి చేరి, దాన్ని తమ గుప్పెట్లో పెట్టుకున్నాయి. ఆ నగరాన్ని స్వాధీనం చేసుకోవడానికి అసద్ సైన్యం ఈ నరమేధం సృష్టిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. వాస్తవానికి తిరుగుబాటుదారుల నుంచి గౌటాను విడిపించేందుకు అసద్ సైన్యం ప్రయత్నిస్తోంది. ఈ సైన్యాన్ని తిప్పికొట్టేందుకు తిరుగుబాటుదారులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారు. రసాయన ఆయుధాల ప్రయోగానికి తెగబడ్డారు. ఈ దాడులు, ప్రతిదాడుల్లో 2017 నవంబరు నుంచి చిన్నారులు, మహిళలతో సహా దాదాపు 200మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వ దళాల విచ్చలవిడి కాల్పుల వల్లే వీరంతా చనిపోయినట్లు తిరుగుబాటుదారుల అనుకూల వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారా సాగుతున్న ఈ ప్రచారానికి మూలం న్యూయార్క్‌టైమ్స్, ది గార్డియన్, అల్‌జజీరా, అల్‌అహ్రాం, అల్‌అరేబియా వంటి మీడియాసంస్థలు అందిస్తున్న సమాచారమే. ఈ తిరుగుబాటుకు జభాత్ అల్ నస్రా(అల్ నస్రా ఫ్రంట్) నేతృత్వం వహిస్తున్నది. ఇదే జభాత్ ఫతే అల్‌షామ్ అని, తహ్రీర్ అల్ షామ్ అని పేర్లు మార్చుకుంది. వాస్తవానికి ఇది అల్‌ఖైదాకు చెందిన సిరియా విభాగమే. సౌదీ అరేబియాకు చెందిన జయేష్ అల్ ఇస్లామ్, టర్కీకి చెందిన అహ్రార్ అల్‌షామ్ అనే సైనిక మూకలు కూడా తోడయ్యాయి. హర్కత్‌నూర్ అల్‌దీన్ అల్ జెంకీ అనే ఉగ్ర వాద సంస్థ కూడా ఈ హింసాకాండలో భాగస్వామ్యం వహిస్తోంది. ఈ ఉగ్రవాద మూకలు దేనికోసం, ఎవరికోసం పోరాడుతున్నాయో ప్రపంచానికి తెలియనిది కాదు. మహిళలకు స్వేచ్ఛనివ్వడాన్ని వ్యతిరేకించడంతోపాటు, మైనార్టీలపై దాడులు, బతికి ఉంటే బానిసలుగా జీవించాలనే ధోరణి ఈ మత ఉగ్రవాద సంస్థలది. ఈ నేపథ్యంలో అసద్ ప్రభుత్వానికి రష్యా సహకరిస్తుందంటూ దాన్ని తప్పుపడుతూ రష్యా వ్యతిరేకశక్తులు ప్రచారం చేస్తున్నాయి. భద్రతా మండలి కాల్పుల విరమణకు పిలుపునివ్వడంతో రోజుకు ఐదు గంటల యుద్ధవిరామాన్ని అసద్ ప్రభుత్వం పాటిస్తోంది. యుద్ధక్షేత్రంలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి, క్షతగాత్రులకు వైద్య సహాయం అందించడానికి ఈ సమయాన్ని ఉపయోగించుకోవాలి. కానీ తిరుగుబాటుదారులు అక్కడి ప్రజలు బయటకు తరలివచ్చేందుకు అనుమతించడంలేదు. కాబట్టి ఈ ఐదు గంటల యుద్ధ విరామ ప్రతిపాదన ప్రజలకు ఎందుకు పనికిరాకుండా పోయింది. ప్రజల్ని భయభ్రాంతులను చేసేందుకు తిరుగుబాటుదారులు ఏకంగా రసాయన ఆయుధాల ప్రయోగానికి తెగబడ్డారు. సిరియాలో 2011 నుంచి రెండు వందల సార్లు, ఈ ఏడాదిలో 18సార్లు రసాయన ఆయుధాల ప్రయోగం జరిగిందని కొన్ని అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయి. ఈ ఉగ్రవాద సంస్థల ప్రతీకారం ఎంత భయంకరంగా ఉంటుందంటే, గూఢచర్యం చేస్తున్నాడన్న అనుమానంతో పాలస్తీనాకు చెందిన12 ఏళ్ల బాలుడి తల నరికి, ఆ వీడియోను ఆన్‌లైన్‌లో కూడా ప్రసారం చేసిన కర్కశం వారిది. అసద్ ప్రభుత్వ చర్యను తప్పు పట్టే నైతికత అమెరికాకు లేదు. ఎందుకంటే, గతంలో అది చేసిన పనికూడా ఇదే కాబట్టి. మోసుల్ నగర విముక్తి పోరులోగానీ, రక్కాను తిరిగి స్వాధీనం చేసుకోవడంలోగానీ అమెరికా నేతృత్వంలోని సంకీర్ణ సేనలు వేలాదిమంది పౌరులను బలితీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అప్పుడు ఒక నీతి, ఇప్పుడు మరో నీతా? తనను వ్యతిరేకించే ఏ దేశమైనా సరే, ఏ పనిచేసినా, ఏ చర్యచేపట్టినా తప్పు పట్టడం, దానికి విస్తృత ప్రచారం కల్పించడం అమెరికా, దాని మిత్రపక్షాల కుటిల నీతి. దానిలో భాగంగానే 2016 డిసెంబర్‌లో సిరియన్ సైన్యం అలెప్పో నగరాన్ని విముక్తి చేసినప్పుడు సేవ్ అలెప్పో ప్రచారం జరిగింది. ఇప్పుడు కూడా అదే విషప్రచారం ఊపందుకొంది. మరింత దారుణ వాస్తవం ఏమంటే, ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న చిత్రాలేవీ సిరియాలో ప్రస్తుత పరిణామాలకు సంబంధించినవి కావు. గతంలో ఘటనల తాలూకా చిత్రాలను బయటకు తీసి ప్రపంచం ముందు ఉంచుతున్నారు. అందుకు సోషల్ మీడియాను సాధనంగా వాడుతున్నారు. అమెరికా తలచుకుంటే ఎంతటి దుర్మార్గానికైనా తెగబడుతుందనీ, ఎంతటి నీచ ప్రచారానికైనా వెనకాడదని మరోసారి రుజువవుతోంది.

చురక

ఏపీ ప్రత్యేక హోదా
ఎండుతున్న హామీ వాగు
కేంద్రం వర్షిస్తే అది
కొనవరకు నిండ సాగు

హామీల అమలు కొరకు
అఖిలపక్ష సమరభేరి
ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి
అదే నేడు పోరు దారి

- వేల్పుల నారాయణ

విశ్లేషణ

బీజేపీ రాజకీయ స్వార్థం : కర్నూలు డిక్లరేషన్

వి.శంకరయ్య

మూడున్నరేళ్ళుగా బీజేపీ, టీడీపీ రాష్ట్రంలో ఆడుతున్న కపటనాటకంలో భాగంగా బీజేపీ తాజాగా రాయలసీమ డిక్లరేషన్ అంటూ ఒక ప్రకటన చేసింది. దీని వెనుక మరో పెను ప్రమాదం పొంచి వుందని తదుపరి పరిణామాలు తెలియజేస్తున్నాయి. 2014 నుండి కూడా సీమవాసుల రాజకీయ పార్టీలకు అతీతంగా రాజధాని అమరావతిలో నిర్మిస్తే కనీసం శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం హైకోర్టు కర్నూలులో నెలకొల్పాలని కోరుతున్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ, గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం వద్ద అలుగు తదితర అంశాలపై రెండు మూడు నెలలుగా తీవ్రమైన ఆందోళన సాగుతోంది. ఏ సందర్భంలోనూ రెండవ రాజధాని కావాలని ముఖ్యమంత్రి గవర్నర్‌కు రెండవ విడిది భవనాలు నిర్మించాలని కోరలేదు. కాకుంటే కొంతమంది రాజకీయ నిరుద్యోగులు ప్రత్యేక రాష్ట్రమంటూ ప్రచారంచేసి తుదకు చంద్రబాబు పంచన చేరారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమ వాసుల డిమాండ్‌ను ప్రత్యక్షంగా ప్రస్తావించకుండా బీజేపీ డిక్లరేషన్‌ను దృష్టిలో పెట్టుకొని ఉప ప్రాంతీయవాదం మంచిది కాదన్నారు. నేడు సీమవాసులు కోరుతున్న డిమాండ్లకు బీజేపీ డిక్లరేషన్‌కు మధ్యగల స్పష్టమైన సరిహద్దు రేఖను ముఖ్యమంత్రి మరుగుపరచి మాట్లాడటం ఆయనకు తగదు. సీమవాసులెవరు ఉప ప్రాంతీయవాదం నెత్తికెత్తుకోలేదు. కాకుంటే ఇన్నాళ్ళు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న కేంద్రీకృత వైఖరి వలన సీమవాసులు తమ డిమాండ్లను నేడు బలంగా వినిపిస్తున్నారు. ఈ అవకాశాన్ని బీజేపీ చేజిక్కించుకొని రాజకీయంగా లబ్ధిపొందేందుకు కర్నూలు డిక్లరేషన్‌ను ప్రకటించింది. కర్నూలు డిక్లరేషన్‌లోని కొన్ని అంశాలను చూపెట్టి సీమ వాసుల వాస్తవ కోరికలను ముఖ్యమంత్రి ఎంతో కాలం మరుగుపర్చలేరు. రాజధాని ఒకచోట హైకోర్టు మరొకచోట పలు బీజేపీ పాలిత రాష్ట్రాలలోనే అమలులో వున్న విషయాన్ని సీమవాసులు ఉటంకిస్తున్నారు. కాకుంటే ఇందులో వున్న సాధ్యాసాధ్యాలను సీమ వాసులతో ముఖ్యమంత్రి చర్చించ వల్సిందిపోయి రాజకీయంగా తనను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ వాదనతో ముగించడం మంచిదికాదు.

వాస్తవంలో బీజేపీ సీమవాసులకు న్యాయం చేయాలని భావించివుంటే నేడు సీమవాసుల్లో ఆందోళనకు కారణమైన అంశాలను మాత్రమే డిక్లరేషన్ లో పొందుపరిచివుండేవారు. అలా చేయలేదు. రెండవ రాజధాని... గ్రేటర్ తదితర అంశాలు చొప్పించారు. గత కొంతకాలంగా తెలుగుదేశంతో ఏర్పడిన తగాదా ఫలితంగా ముఖ్యమంత్రిని కార్నర్ చేసేందుకు ఈ డిక్లరేషన్ ప్రకటించారు.

ఇందులోనూ ముఖ్యమంత్రి తక్కువ తినలేదు. సీమ వాసుల కోర్కెల గురించి మాట్లాడకుండా సమస్యను పక్కదారి పట్టించేందుకు అమరావతిలో కేంద్ర ప్రభుత్వం రెండవ రాజధాని కర్నూలును సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని తన అనుయాయులచేత ఇదివరకే ప్రకటన చేయించారు. ఏతావాత జరిగిందేమంటే టీడీపీ బీజేపీ ఆడుతున్న కపట నాటకంలో సీమ సమస్యలు మరుగునపడే అవకాశం ఏర్పడింది. ఈ సమయంలో సీమవాసులు బీజేపీ ఉచ్చులో పడకూడదు. అట్లని ముఖ్యమంత్రిని చంద్రబాబును వదిలి పెట్టకూడదు. వాస్తవం చెప్పా లంటే అటు బీజేపీ డిక్లరేషన్‌లోని ప్రధానాం శాలు ఇటు టీడీపీ నేతల చిలక పలుకులు ఏవీ ఆచరణ లోనికి వచ్చేవికావు. బీజేపీకి సీమవాసుల యెడల అభిమానముంటే ఈ పాటికే కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పునట్లు కేంద్రం చేత ప్రకటన చేయించి తదుపరి కర్నూలు డిక్లరేషన్ ప్రకటించి వుంటే విశ్వసనీయతవుండేది. ఇన్నాళ్ళు ముఖ్యమంత్రి అనుసరిస్తున్న అసంబద్ధ వైఖరిని ఎండగట్టేందుకు ఆస్కారం ఏర్పడేది. అవిభక్త మద్రాసు రాష్ట్రంనుండి విడివడిన తదుపరి ఇప్పటి వరకు ప్రతి కీలక సందర్భంలోను సీమకు అన్యాయం జరుగుతోంది. సీమలో ఏం జరుగుతుందో రాష్ట్రం నలు మూలలా తెలిసే విధంగా పాపులర్ మీడియాలో వార్తలు చోటుచేసుకోలేదు. ఇదంతా సమాచార మాధ్యమాల్లోనే ప్రచారంలో వుంది. కర్నూల్లో రెండవరాజధాని సుప్రీంకోర్టు బెంచి కావాలని ఏ సందర్భంలోనూ ఎవరూ డిమాండ్ చేయకున్నా హఠాత్తుగా బీజేపీ ఈ నినాదాలను ఎందుకు తెచ్చినట్లు? తాజాగా వస్తున్న వార్తలను బట్టి ఉపరాష్ట్రపతి జోక్యంతో బీజేపీ, టీడీపీల మధ్య సామరస్యం ఏర్పడితే కర్నూలు డిక్లరేషన్ భవిష్యత్ ఏమిటి?

ఇప్పటివరకు తొలినుండి సీమకు ద్రోహం జరుగుతోంది. కేసీ కెనాల్, డచ్ కంపెనీ రవాణా కోసం తవ్వారు. తర్వాత తుంగభద్ర డ్యామ్ నిర్మిం చారు. తదుపరి సుదీర్ఘకాలం సీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ కూడా నిర్మించలేదు. 1953 నుండి ఇప్పటి వరకు 64 సంవత్సరాలలో 32 ఏళ్ళు సీమ వాసులే ముఖ్యమంత్రులుగా వున్నారు. వీరిలో సీమబిడ్డనని తాజాగా చెప్పుకున్న చంద్రబాబు ముఖ్యమంత్రిగా 13 ఏళ్ళు పనిచేశారు. కానీ ఎవ్వరూ సీమ వలసల బతుకును మార్చలేదు. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో కృష్ణా పెన్నారు ప్రాజెక్ట్ ప్రతిపాదించబడింది. ఈ ప్రాజెక్ట్ వలన సీమలో దాదాపు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశమున్నా మద్రాసుకు కృష్ణాజలాలు తరలించబడతాయనే భావనతో సీమ వాసులు అతి పెద్ద త్యాగం చేశారు. తదుపరి 1960లో శ్రీశైలం ప్రాజెక్టు కేవలం విద్యుదుత్పత్తి ప్రాజెక్టు నిర్మించడంతో సీమకు మొండిచేయి మిగిలింది. శ్రీశైలం ప్రాజెక్టు కాకుండా సిద్దేశ్వరం వద్ద బహుళార్థసాధక ప్రాజెక్ట్ నిర్మించివుంటే సీమలో పదినిమిది లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముండేది. సిద్దేశ్వరం ప్రాజెక్ట్ అటకెక్కింది. ప్రస్తుతం అలుగు నిర్మిస్తే 50 టీఎంసీలు కృష్ణా వరద జలాలు సీమ ప్రాంతానికి అందుతాయని ఎంత మొత్తుకుంటున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు చెవికెక్కలేదు. ఎన్టీఆర్ వచ్చిన తర్వాత మిగులు జలాలతో నాలుగు ప్రాజెక్టులు ప్రతిపాదించ బడినప్పటికీ 1995లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన చంద్రబాబు తన తొమ్మిదేళ్ళ పరిపాలనా కాలంలో దస్త్రాలకే పరిమితం చేసి సీమకు ఎవ్వరూ చేయని ద్రోహం చేశారు. 2004లో రాజశేఖర్ రెడ్డి అధికారంలోనికొచ్చిన తర్వాత జలయజ్ఞమో.. ధన యజ్ఞమో చేసి ఈ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారం భమైంది. ప్రాజెక్టులు అసంపూర్తిగా వున్నా ప్రస్తుతం చంద్రబాబు ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేస్తు న్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలోనే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వద్ద సమర్థవంతంగా అభ్యర్థించి(?) అధికా రులు పని చేయలేదు. పైగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అఫిడవిట్‌లో మిగులు జలాల ఆధారంగా వున్న సీమలో నిర్మిస్తున్న ప్రాజెక్టుకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యు నల్ నీటి కేటాయింపు చేయలేదు. పైగా కృష్ణాలో మిగులు జలాలంటూ లేకుండా పంపకం చేసింది. ఈ రావణకాష్టం ఇంకా రగులుతూనే వుంది.

తెలుగుదేశం అధికారంలోకొచ్చిన తర్వాత సీమలో నిర్మాణంలో వున్న ప్రాజెక్టుల్లో అవినీతి వెల్లువెత్తిదని. బీజేపీ కర్నూలు డిక్లరేషన్లో ఈ రోజు చెప్పారు కానీ గత మూడు సంవత్సరాలుగా ఎందుకు మౌనంగా వున్నారు?

అనంతపురం జిల్లాలో నెలకొల్పుతున్న కియ, కార్ల ఫ్యాక్టరీకి ప్రభుత్వం స్థలం కేటాయించడం సబబే కానీ ఈ స్థలం చదునుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 647 కోట్లు వ్యయం చేసింది. ఈ దశలో ముఖ్యమంత్రికి చెక్ పెట్టేందుకు బీజేపీ ప్రకటించిన కర్నూలు డిక్లరేషన్ వలలో సీమ యువత పడకుండా చూడవల్సిన బాధ్యత ప్రధానంగా వామపక్ష ప్రజాతంత్ర శక్తులపై వుంది.

-వ్యాస రచయిత : విశ్రాంతపాత్రికేయుడు, సెల్ : 9848394013

కృతక విమర్శ-ముతకమాటలు

తోకల రాజేశం

ఒక సిద్ధాంతం గురించి మాట్లాడాలన్నా, విమర్శించాలన్నా దానికి సంబంధించిన కనీస పరిజ్ఞానం వుండి తీరాలి. విమర్శ సిద్ధాంత స్థాయిలో వుండాలి. విషాన్ని పుక్కిలించటమే విమర్శ అనుకుంటే అంతకంటే అవివేకం వుండదు. మార్క్సిజం ఓ ముతక వ్యవహారం 'అంటూ జనవరి 07, 2018 నాటి ఆంధ్రభూమి దినపత్రికలో రాసిన పుప్పాల నరసింహం వ్యాసం విమర్శకు తిలోద కాలిచ్చి - మార్క్సిజం మీద ద్వేషాన్ని వెళ్లగక్కింది.

కేవలం మార్క్సిజాన్ని తిట్టడానికే నరసింహం ఈ వ్యాసాన్ని రాసినట్టు స్పష్టంగా అర్థమవుతుంది. ఆయన వ్యాసం నిండా మార్క్సిజం మీద చేసిన చిల్లర మల్లర ఆరోపణలు అనేకం వున్నాయి గాని - ప్రధానంగా మూడు విమర్శలను చర్చ పరిధిలోకి తీసుకుందాము. మొదటిది - మార్క్సిజం నూటయాభై ఏళ్ల క్రితంది కాబట్టి ఇప్పుడు దాన్ని అనుసరించటం మూఢవిశ్వాసం. మార్క్స్ మౌలిక విశ్లేషణ అజ్ఞానంతో కూడుకున్నది - అనేది రెండవ ఆరోపణ. మూడవది - రష్యా విప్లవ విఫలం, మహోద్యమాల నేపథ్యంలో మార్క్సిజం మీద విమర్శ, మార్క్సిజం మీద విమర్శలలో ఈ మూడవ విమర్శ పాతదే కానీ మొదటి రెండూ కొత్తవి. వింతైనవి కూడా. మార్క్స్‌కు ముందున్న తత్వవేత్తలు ప్రపంచాన్ని రకరకాలుగా వ్యాఖ్యానించారు. కానీ మార్క్స్ మాత్రమే ప్రపంచాన్ని మార్చే ఆలోచనా విధానాన్ని అందించగలిగాడు. ప్రజల జీవితాలను రకరకాల కోణాల్లో వ్యాఖ్యానించటం వరకే అప్పటిదాకా వచ్చిన సిద్ధాంతాలు పరిమితమైతే - మార్క్సిజం ఆ ప్రజల జీవితాల మధ్యగల భేదాలను గుర్తించి - వాటిని పరిష్కరించేందుకు ఒక ఆచరణాత్మక కార్యక్రమాన్ని నిర్దేశిస్తుంది. తద్వారా సమసమాజ స్థాపనను సాకారం చేస్తుంది. అయితే నూటయాభై ఏళ్ల కింద పుట్టింది కాబట్టి మార్క్సిజానికి ఆయువు తీరిపోతుందా? ఏ సిద్ధాంతానికైనా ప్రాసంగికత దానికి గల అధిక వయస్సు వల్ల తగ్గిపోతుందా? తక్కువ వయస్సు వల్ల పెరిగిపోతుందా? సిద్ధాంతం పాతదా - కొత్తదా? అన్న కోణంలో తప్పిస్తే అది చెప్పే విషయం మీద ఆధారపడి దాని సామర్థ్యాన్ని విలువ గట్టటం తప్పవుతుందా? అలా అయితే దాదాపు రెండువేల ఏళ్ల క్రితమే పుట్టినవిగా చెప్పున్న వేదాలను ఈనాటికీ ప్రామాణికమే అని మొత్తుకోవటంలో అర్థం లేదు. వేదాలను విమర్శిస్తున్న వాళ్లు - వాటిని చదివి, ఈనాటి జీవితాలకు ఉపయోగపడే విషయాలేవీ అందులో లేకపోవటం వల్ల విమర్శిస్తున్నవాళ్లయితే - అందుకు భిన్నంగా మార్క్సిజాన్ని అవహేళన చేస్తున్నవాళ్లు దానికి చెందిన నాలుగు పేజీలు కూడా చదవనివాళ్లే. నాకో న్యాయం - నీకో న్యాయం అనేవాడు సమసమాజమనే ఆదర్శం కోసం కట్టబడిన సిద్ధాంతాన్ని ఎలా అమోదించగలడు. ప్రపంచ దేశాల్లోని ఆర్థిక దోపిడీని కూలంకషంగా వివరించి చెప్పగలిగే సిద్ధాంతాన్ని - కాలం చెల్లిందని కళ్లు మూసుకుంటే ఎవరైనా చేయగలి గింది ఏమీలేదు. పురాణ కాలంలోనే కళ్లు మూసు కుపోయిన వాళ్లకు ఆధునిక జీవితమూ, పోరాటమూ, వాటి చలన సూత్రాలు అర్థమయ్యేవి కావు. అలా అర్థం కావాలంటే కళ్లు తెరచి మార్క్సిజం చదవాల్సిందే. చెరువులోకి దిగకుండా దాని లోతు తెలుసుకోకుండా కాపీగా ఒడ్డుమీద కూర్చొని దాంబికాలు కొడుతూ-వారంలోగా అది ఎండిపోవటం ఖాయం అని శకునాలు చెప్పినట్లుగా ఈ విమర్శ వుంది. ప్రజల మీద ఆర్థిక దోపిడీ కొనసాగినంతకాలం మార్క్సిజం అక్కర యుద్ధం చేస్తూనే వుంటుంది.

ఈ సమాజం మొత్తం శ్రమ చేసేవాళ్ల మీద (భారతదేశంలోనయితే కులవృత్తులు చేసే వాళ్ల మీద) ఆధారపడి జీవిస్తుంది. అయితే ఆ శ్రమ దోపిడీకి గురవుతోంది. భూస్వాములు, పెట్టుబడి దారులు ఏ శ్రమ చేయకుండా శ్రమజీవుల అదనపు శ్రమని దోచుకొని జీవిస్తున్నారు. ప్రతీ మనిషీ శ్రమ చేస్తే సమాజంలో వర్గభేదాలు అంతమై మానవ సంబంధాల్లో సమానత్వం ఏర్పడుతుంది. అదే సమసమాజం అవుతుంది. ఇదీ మార్క్స్ మౌలిక విశ్లేషణ. దీన్ని అజ్ఞానంతో కూడుకున్న విశ్లేషణ అంటున్నారు నరసింహం. మరి సమసమాజం గురించి ఆయన సొంత విజ్ఞానంతో కూడుకున్న విశ్లేషణ అందిస్తే చదివి తరించాలని వుంది.

ప్రపంచానికి అంతటి మహా భాగ్యాన్ని ఎప్పుడు కలిగిస్తారో మరి? మార్క్సిజంలో - ఇదిగో ఈ లోపాలున్నాయి. నా అవగాహన మేరకు వీటిని గుర్తించాను. వీటి మీద చర్చ చేయండి. అని సవాల్ విసిరినా అర్థం చేసుకోవచ్చు. లేదా పరిమితులేవైనా ఉన్నాయని భావిస్తే వాటిని లేవదీసి చర్చకు అవకాశం కల్పించినా అర్థం చేసుకోవచ్చు. మార్క్సిజం అర్థంకాక, అర్థం చేసుకునే శక్తి లేక అది అజ్ఞానపు సిద్ధాంతమని అరిస్తే దాన్ని నరసింహం అజ్ఞానంగానే పాఠకులు అర్థం చేసుకుంటారు.

భారతదేశం దగ్గరికి వచ్చేసరికి మార్క్సిజానికి - అంబేద్కరిజంతో వైరుధ్యం ఏర్పడుతుంది. మార్క్సిజం ఆ వైరుధ్యాన్ని ఎలా పరిష్కరిస్తుంది? అన్నది తెలివైన ప్రశ్న అవుతుంది. దీనికి సంబంధించినంత వరకు ఇప్పటికే కొంత చర్చ జరిగింది. ఇంకా జరగవలసి వుంది. అయితే నరసింహం గారు ఇలాంటి అవసరమైన ప్రశ్నలు వేయడానికి బదులు తెలివిలేని ప్రశ్నలు వేశారు. మార్క్సిజం మీద మనసులో కోపం పెట్టుకొని - కేవలం తిట్టాలనుకొని మాత్రమే రాయటం వల్ల విమర్శ మరీ కృతకంగా తయారయింది. మార్క్సిజం గురించి ఆయన ఏదయితే అన్నాడో - అవే ముతక మాటలు తప్పితే వ్యాసంలో సారమూ, సారాంశమూ శూన్యం.

-సెల్ : 9676761415

వచ్చే ఎన్నికలకు ముందస్తు వ్యూహమా?

దాసరి అళ్వారస్వామి



దేశంలో 65 శాతం ప్రజానీకం వ్యవసాయం ఆధారంగా జీవనం సాగిస్తున్నారని మన ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అయినప్పటికీ మన ప్రభుత్వాలు ఇస్తున్న ప్రాధాన్యతలు ఏమిటి? రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతమేరకు అమలు జరుగుతున్నాయి? వ్యవసాయాభివృద్ధి కోసం చేస్తున్న ప్రకటనలు 'నీటిమూటలే'. ఇటీవల పార్లమెంటులో 2018-19 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హామీలు కూడా ఆ కోవలోకే చేరతాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ ఏడాది రబీ పంటలకాలంలోపే, పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని కేంద్ర ఆర్థికమంత్రి పార్లమెంటులో ప్రకటించటం 'కొత్త సీసాలో పాత సారా' అన్న నానుడిని గుర్తుకు తెస్తుంది.

2004వ అధికారం చేపట్టిన యూపీఏ ప్రభుత్వం వ్యవసాయానికి రక్షణ ఛత్రం పట్టటానికి, అన్నదాతల ఆత్మహత్యలు అదుపు చేయటానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలో భాగంగా 'జాతీ య వ్యవసాయ కమిషన్' ఏర్పాటైంది. రైతుల కష్టాలు, కడగండ్లు తగ్గించి, వ్యవసాయాన్ని వృద్ధి చేయటం ఈ 'జాతీయ వ్యవసాయ కమిషన్' లక్ష్యాలు. ఈ కమిషన్ అధ్యక్షులుగా అసాధారణ వ్యవసాయ నిపుణులు డా॥ యం.యస్. స్వామినాథన్ నియమితులయ్యారు. డా॥ స్వామి నాథన్ సాధారణ శాస్త్రవేత్త కాదు. ప్రపంచ వ్యవసాయ రంగ నిపుణుల్లో ఆయన ఒకరు. వ్యవసాయ నిష్ణాతులైన డా॥ స్వామినాథన్ ఇచ్చిన ఆ నివేదికలోని ప్రధానాంశం అమలైవుంటే వ్యవసాయం ఇలా కునారిల్లిపోయేది కాదు. అన్నదాతల ఆత్మహత్యలు అధికమైపోతూ, సమాజానికి వ్యవసాయ పట్ల జుగుప్సను కల్పించేదికాదు.

దేశంలో పండించే ఏ పంటలైనా ఉత్పత్తి వ్య యంకు 50 శాతం అదనంగా చేర్చి మద్దతు ధరలు నిర్ణయించాలని జాతీయ వ్యవసాయ కమిషన్ 2006 అక్టోబరులో అప్పుడు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వానికి అందించిన నివేదికలోని సారాంశం. ఆ నివేదికలోని ప్రధాన అంశాలు వెలుగులోకి వచ్చాయోగానీ, అమలైన దాఖలాలు అసలేవీ. అసలా నివేదిక ఏమైందో కూడా తెలియదు. జాతీయ వ్యవసాయ కమిషన్‌లోని కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చాక వ్యవసాయాభివృద్ధి కోరేవారు సంతోషించారు. కష్టాలు, కడగండ్ల నుండి బయటపడతామని అన్నదాతలు భావించారు. ఈ దేశంలోనే కాదు, ఏ దేశంలోనైనా వ్యవసాయానికి ప్రాధాన్యమైనవి మద్దతు ధరలే! పెట్టుబడికన్నా తక్కువగా మద్దతు ధరలున్నప్పుడు ఏ దేశంలోనూ వ్యవసాయం బతకదు, బట్టకట్టదు. అభివృద్ధిచెందిన దేశాల్లో పెట్టుబడిని దృష్టిలో ఉంచుకొని, లాభసాటిగా ఉండే విధంగా మద్దతు ధరలు నిర్ణయించటం జరుగుతుంది. వాటిని పరిశీలించిన తర్వాతనే డా॥ స్వామినాథన్ నేతృత్వంలోని కమిషన్ ఉత్పత్తి వ్యయంకు 50 శాతం అదనంగా చేర్చి మద్దతు ధరలు నిర్ణయించాలని నివేదికలో సూచించింది. ఏది ఏమైనా ఒక మంచి విధానం అమలైతే, వ్యవసాయానికి మేలు జరుగుతుందని సంతోషించారు. అయినా, చాలాకాలం ఆ నివేదిక వెలుగులోకి రాలేదు. ప్రతిపక్షాలు విమర్శించటం మొదలైంది. అప్పటి కేంద్ర వ్యవసాయమంత్రి శరద్‌పవార్ కూడా పార్లమెంటులో ఈ విషయంపై సమాధానం దాటవేశారు. డా॥ స్వామినాథన్ నేతృత్వంలో తయారైన నివేదిక అమలు విషయంలో ప్రతిపక్షాలు ఆందోళనకు పూనుకొంటున్న దశలో ఈ వ్యాసకర్త కాకతాళీయంగా ఢిల్లీలో డా॥ స్వామినాథన్‌ని కలుసుకోవటం జరిగింది. నివేదిక విషయం ముచ్చటించటమూ జరిగింది. 'మాకు అప్పగించిన పని పూర్తి చేశాం. నివేదిక కేంద్రానికి సమర్పించాం. దాని అమలు బాధ్యత కేంద్రానిదే!' అని స్పష్టంగా చెప్పారు స్వామినాథన్. అయితే తర్వాత ప్రతిపక్షాలు వ్యాఖ్యలు, విమర్శలు, ఆరోపణలు మినహా ఆ నివేదిక వెలుగుచూడలేదు. వ్యవసాయానికి మేలు జరిగిందీ లేదు. అన్నదాతల ఆత్మహత్యలు ఆగిందీ లేదు, పైగా పెరిగాయని కూడా ప్రభుత్వ గణాంకాలు వివరం చేస్తున్నాయి.

దాని అమలు సాధ్యం కాదని కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్‌పవార్ ఒకానొక సందర్భంలో పార్లమెంటులో ప్రకటన కూడా చేశారు. 2014లో ఎన్నికల సమయంలో ఈ విషయం మళ్లీ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ 'ఖర్చులకు 50 శాతం అదనంగా చేర్చి మద్దతు ధర నిర్ణయిస్తాం' అన్న విషయం తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది. మళ్లీ అన్నదాతల్లో ఆశలు చిగురించాయి. 2014 ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలోని విషయాన్ని ప్రభుత్వ యంత్రాంగం మరచిపోయింది. ప్రజలూ మర్చిపోయారు. ఎందుకంటే అధికారం చేపట్టి నాలుగేళ్ళు గడిచినా, ఆ విషయంపై చేపట్టిన చర్యలు లేవు. యూపీఏ బాటలోనే ఎన్డీయే కూడా నడుస్తుందని ప్రజలు మిన్నకుండిపోయారు. కేంద్రం మాత్రం అలా ఉండిపోలేదు. మేము గుర్తుంచుకొన్నాం అంటూ వ్యవహరించింది. 2018-19 బడ్జెట్ ప్రతిపాదన సమయంలో స్వయంగా దేశ ఆర్థికమంత్రే మద్దతు ధరల ప్రస్తావన చేయటం, ఖర్చుకు 50 శాతం చేర్చి మద్దతు ధర నిర్ణయిస్తామనటం జగమెరిగిన సత్యం. కనుచూపు మేరలో కనిపిస్తున్న ఎన్నికలకు ఈ ప్రకటన 'వ్యూహాత్మకమా? వ్యవసాయం వృద్ధి చేయాలనే తపనా?' అనే సందిగ్ధం సామాన్యులను వదలటం లేదు. మేధావులకూ అంతుపట్టటంలేదు. అమలైతే అన్నదాతల ఆత్మహత్యలు తగ్గుతాయి.

రాజకీయ పదనిసలు

బీజేపీతో శివసేన కటీఫ్ !

శివసేన సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు త్వరలో సమావేశమై రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం వ్యూహాలు, ప్రణాళికలను రూపొందించాలని నిర్ణయించారు. మహా… రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రప్రభుత్వానికి మద్దతిచ్చే… కీలక విషయంపై నిశితంగా చర్చించి నిర్ణయించనున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో బయట నుంచి కాంగ్రెస్ మద్దతును పొంది మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేసే విషయమై ఎన్సీపీ అధినేత శరద్ పవార్‌తో శివసేన చీఫ్ ఉద్ధవ్ థాకరే మంతనాలు జరుపుతున్నారు. బీజేపీతో తెగతెంపులు చేసుకొనే ఆలోచనలో శివసేన ఉందని ఈ తాజా పరిణామం స్పష్టంచేస్తోంది.

జపాన్ పెట్టుబడుల కోసం నితీష్ తహతహ

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఇటీవల జపాన్‌లో పర్యటించారు. రాష్ట్రంలో … పెట్టుబడులు పెట్టేందుకు … జపాన్ వ్యాపారవేత్తలను … ఆహ్వానించారు. బోధ్‌గయతో పాటు బౌద్ధ మతానికి సంబంధించిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. బోధ్‌గయా నుంచి నలందా వరకు రైలు నడిపే ప్రతిపాదన చేశారు. బీజేపీతో పొత్తు సమయంలో ఊహించినట్లుగా బీహార్ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి నిధులు రాక నితీష్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. కూటమిలో అంతర్గత రాజకీయాలు, ఒత్తిళ్ల కారణంగా ఆయన రాష్ట్రంలో పెట్టుబడు దారుల సదస్సును నిర్వహించలేకపోయారు. అధిక జనాభా ఉన్న బీహార్ అభివృద్ధి చెందని రాష్ట్రంగానే ఉండిపోతోందన్న ఆందోళన నితీష్‌లో ఉంది. నిధుల కొరత కారణంగా వచ్చే ఎన్నికల్లో పరిస్థితి కఠినతరమవుతుందని ఆయన భావిస్తున్నారు.

విశాలాంధ్ర
బతుకు
The Life
శనివారం
03 మార్చి 2018

సరిహద్దుల్లో హోలీ !

దేశాన్ని కాపలా కాసే సరిహద్దు భద్రతా దళాల సైనికులూ రంగులు చల్లుకుని హోలీ చేసుకున్న దృశ్యం ఇది. జమ్మూకి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల పొడవునా ఉన్న గోల్ పట్టాన్ శిబిరం వద్ద సైనికులు ఇలా వేడుక చేసుకున్నారు.



భరతనాట్యం....భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే కళ.

భరతనాట్య ప్రదర్శనల ద్వారా భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేసిన నాట్య కళాకారులు ఎంతమందో ఉన్నారు. భరతనాట్యంలో కొత్త ఒరవడులను సృష్టించినవారెందరో ఉన్నారు. ఇలాంటి నాట్యంలో చిన్నతనంలోనే విశేష ప్రతిభ కనబరుస్తోంది విజయనగరానికి చెందిన తడవర్తి కుసుమిత. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనే చందంగా కుసుమిత పిన్న వయస్సులోనే ఎన్నో అవార్డులనూ సొంతం చేసుకుంది.

నర్తన కుసుమం!





నృత్య ప్రదర్శన అంటే ముఖంలో నవరసాలనూ పలికించగలగాలి. ఇది ఎంతో క్లిష్టం. ఏకాగ్రత ఉంటే గానీ సాధ్యం కాని విషయం. నాట్యం నేర్చుకోవాలంటే ఎంతో ఓర్పు ఉండాలి. దీంతోపాటు ఎంతోకొంత సంగీతమూ వచ్చి ఉండాలి. అందులోనూ చదువుకునే వయస్సులోనే పిలుస్తున్నదిపై దృష్టి పెట్టడమంటే మాటలు కాదు. అయినా సాధించింది కుసుమిత. నాట్యంలో అది కూడా భరతనాట్యంలో ప్రావీణ్యం సంపాదించడం విశేషమనే చెప్పాలి. సాంస్కృతిక రాజధానిగా పేరుపొందిన విజయనగరంలో భరతనాట్య కళాకారిణిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది కుసుమిత. జాతీయ స్థాయి అవార్డులతో సహా ఎన్నెన్నో పురస్కారాలూ అందుకుంది.

తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో అభినయ ఆర్ట్స్ నుంచి గత ఏడాది (2017) ఫిబ్రవరి 12న కళాపురస్కారం, రాయలసీమ రంగస్థలం వారి నుంచి ఎన్‌టిఆర్ స్మారక అవార్డు, నాట్య తరంగిణి స్పెషల్ అవార్డు, నర్తనమాల అవార్డు, వాగ్దేవి కూచిపూడి నృత్యాలయం నుంచి 'నృత్య దీపిక' అవార్డు, విశాఖ రత్న కళావరిషత్ నుంచి విశాఖ రత్న అవార్డు, నాట్య రవళి కల్చరల్ అసోసియేషన్ నుంచి నాట్య రవళి అవార్డు, గుంటూరు సాయి మంజీర ఆర్ట్స్ అకాడమీ నుంచి బాల కళారత్న అవార్డులను అందుకున్నారు. ఇవేకాకుండా కుసుమిత పొందిన అవార్డుల్లో చెప్పుకోదగినవి మరో రెండు ఉన్నాయి. అవి....నాట్యరవళి వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన నృత్య పోటీల్లో నాలుగవ స్థానం పొంది ప్రైజ్ అవార్డు తీసుకున్నారు. ఇదేవిధంగా తిరుపతి మహతి ఆడిటోరియంలో జరిగిన జాతీయ నృత్య పోటీలలో రాయలసీమ రంగస్థలి నిర్వహణలో జరిగిన పోటీలలోనూ భరతనాట్య విభాగంలో ప్రథమ బహుమతిని పొందింది.

ప్రముఖ వ్యాపారవేత్త బాలాజీ కుమార్తె అయిన కుసుమిత భరతనాట్యంలో కల్పనా రమణ వద్ద శిక్షణ పొందింది. పి.బాబులు మేస్టారు దగ్గర నృత్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంది. మొదటి ప్రదర్శనగా పైడితల్లి అమ్మవారి దేవస్థానంలో చేసి నృత్యంలో అరంగేట్రం చేసింది. ఆ తర్వాత అదే దేవస్థానంలో నాలుగుసార్లు నృత్య ప్రదర్శనలు చేసింది.

అంచెలంచెలుగా ఎదుగుతూ నృత్య కళాకారిణిగా అందరి ప్రశంసలూ అందుకుంటోంది. విజయనగరం పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న కుసుమిత చదువులోనూ రాణిస్తోంది. కుసుమిత మరెన్నో అవార్డులను సొంతం చేసుకుని విజయనగరం పట్టణం ఖ్యాతిని మరింత ఇనుమడింపచేయాలని కోరుకుందాం!

- ఎం. సోమశేఖరాచార్యులు
విజయనగరం



వెదురు కూర....
వెదురు మొలకలూ!

వెదురు కూర, వెదురు మొలకలూ ఎప్పుడైనా తిన్నారా? అసలు వీటి గురించి విన్నారా? వెదురు తినడం ఏంటి? వెదురు కర్ర కదా...దాంతో బుట్టలు, నిచ్చెనలు తదితరాలు తయారు చేస్తారు కదా! అంటారా! అవును మీరనేది నిజమే. కాని అంతవరకే అయితే అది వార్త ఎందుకు అవుతుంది. వెదురుతో కూర, మొలకలు కూడా తయారు చేసుకోవచ్చు. వీటిని ఇష్టంగా తినేవారూ ఉన్నారు. మనకి సాధ్యం కాదులెండి. ఎందుకంటే వెదురు సిటీల్లో దొరకదు కదా! అది దొరికే అటవీ ప్రాంతం, ముఖ్యంగా విశాఖ, విజయనగరం మన్యం ప్రాంతంలోని గిరిజనులు వీటిని తీసుకుంటారు. వీటిని ఇష్టంగా తినేది కూడా వాళ్ళే.


కూరకు సిద్ధం చేసిన వెదురు

కొండకోనల్లో పచ్చని ప్రకృతి నడుమ నాగరిక ప్రపంచానికి సుదూరంగా జీవించే గిరిపుత్రుల ఆహార వ్యవహారాలతో పాటు వారి ఆహారపు అలవాట్లు భిన్నంగా ఉంటాయనడానికి ఇదే ప్రత్యక్ష తార్కాణం. వీరి ఆహారపు అలవాట్లు విభిన్నంగానే కాదు మరికొన్ని విచిత్రంగానూ ఉంటాయి మరి. వారికి వెదురు కూడా ఆహారమే అంటే ఆశ్చర్యం వేస్తుంది. మరి వెదురుతో కూర తయారు చేయడం, తినడం, వెదురు మొలకలు తినడం అంటే మాటలా! వెదురు మొదళ్లను కూడా వారు కూరగా వండుకొని తింటారు. విజయనగరం జిల్లాలోని కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సాలూరు, పాచిపెంట తదితర మండలాల్లోని గిరిజనుల్లో ఈ అలవాటు ఉంది. సాధారణంగా జూలై నుంచి డిసెంబరు నెల వరకు వెదుళ్ళు చిగురిస్తుంటాయి. ఈ లేత మొదళ్లను నరికి తీసుకువెళ్లి ఉడకబెట్టి కూర వండుకుంటారు. ఇది గిరిజనులకు ఎంతో ప్రీతిపాత్రమైన కూర. ఈ వెదురు మొదళ్ల కూర తింటే పలు అనారోగ్య సమస్యలూ దూరమవుతాయని వీరి నమ్మకం. ముఖ్యంగా ఈ కూర తింటే కడుపునొప్పి దరిచేరదని వీరు భావిస్తారు. దీంతో ఈ సీజన్‌లో దొరికే వెదురు చిగుళ్లను సేకరించే పనిలో నిమగ్నమవుతారు గిరిజనులు. ముఖ్యంగా గిరిజన మహిళలు వెదురు మొదళ్లను సేకరించి, ఇంటిల్లిపాదికీ వండి వడ్డిస్తారు. ఈ వెదురు కూర వండినరోజు ఆ ఇంట పండగే.

ఇవన్నీ విన్నాక వెదురు మొదళ్ళు, చిగుళ్ళు దొరికితే తినాలని మీకూ అనిపిస్తోందా! అయితే విజయనగరం మన్యం ప్రాంతానికి వెళ్ళాల్సిందే. అది కూడా ఇప్పుడు కాదు సుమా....జూలై నుంచి డిసెంబరు మధ్యలోనే. ఇప్పుడు వీటి సీజన్ అయిపోయింది. వెదురు కూర, వెదురు మొలకలు చూడాలన్నా, తినాలన్నా మీరు మరో నాలుగు నెలలు ఆగాల్సిందే. జూలై రాగానే బయలుదేరండే!


సేకరించిన వెదురును కూరకు తరుగుతున్న గిరిజన స్త్రీ

- విశాలాంధ్ర బ్యూరో, విజయనగరం



సగ్గుబియ్యం లడ్డూ !



సగ్గుబియ్యం లడ్డూ సంప్రదాయ వంటకమే. కాకపోతే ఇది ఎక్కువగా ఉత్తర భారతాన ఎక్కువగా కనిపిస్తుంది. పండగల సీజన్‌తో పాటు ఉపవాసాలు చేసే సమయంలోనూ వీటిని ఎక్కువగా తయారు చేస్తుంటారు. సగ్గుబియ్యం ఒంటికి చలువ. ఎండలు పెరిగే ఈ కాలంలో, ఆ మాటకొస్తే ఈ సీజన్ అంతా కూడా సగ్గుబియ్యం ఉపయోగించడం చాలా మంచిది. పిల్లలు మామూలుగా అయితే వీటిని తినడానికి పెద్దగా ఇష్టపడరు కాబట్టి ఇలా లడ్డూ రూపంలో తయారుచేసి పెట్టవచ్చు. వీటిని తయారుచేయడానికి గంట సమయం చాలు.

కావలసిన పదార్థాలు

సగ్గుబియ్యం ఒక కప్పు, ఎండు కొబ్బరి పొడి ముప్పావు కప్పు, నెయ్యి ఐదు టేబుల్ స్పూన్లు, జీడిపప్పు ముక్కలు పావు కప్పు, యాలకుల పొడి ఒక టీ స్పూన్, జాజికాయ పొడి పావు టీ స్పూన్, పంచదార పొడి ఒకటిన్నర కప్పు.

తయారీ విధానం

పొయ్యి మీద పాన్ పెట్టి వేడి చేసి అందులో సగ్గుబియ్యం వేసి వేయించండి. అవి రంగు మారేవరకూ అంటే కొంచెం గోధుమరంగు వచ్చేవరకూ ఉంచండి. తర్వాత ఐదు నిముషాలు వాటిని చల్లారనివ్వండి. వీటిని మిక్సీ జార్‌లో వేసి మెత్తగా పొడిలా చేయండి. మళ్ళీ పొయ్యి మీద పాన్ పెట్టి వేడి చేసి ఎండు కొబ్బరి పొడి వేయండి. సన్నని మంట మీద 30 సెకన్లు వేయించండి. ఇందులో సగ్గుబియ్యం పొడి కలిపి ఇంకో నిముషం వేయించి తీసి పక్కన పెట్టుకోండి. మరో పాన్ పొయ్యి మీద పెట్టి రెండు టేబుల్ స్పూన్లు నెయ్యి వేయండి. అది కాగాక జీడిపప్పు ముక్కలు వేసి వేయించండి. వేగిన తర్వాత ఇందులో సగ్గుబియ్యం, కొబ్బరి పొడి వేసి కలపండి. సన్నని మంట మీద మరో ఐదు నిముషాలు వేయించండి. ఇందులోనే యాలకుల పొడి, జాజికాయ పొడి వేసి కలపండి. చివరగా పంచదార పొడి వేసి రెండు నిముషాలు ఉంచండి. పంచదార పొడి కరిగిపోయి కలిసిపోయిన తర్వాత రెండు టేబుల్ స్పూన్లు నెయ్యి వేసి కలపండి. స్టవ్ కట్టేసి రెండు, మూడు నిముషాలు చల్లారనివ్వండి. మరో టేబుల్ స్పూన్ నెయ్యి వేసి బాగా కలిపి లడ్డూల మాదిరిగా చుట్టుకోవాలి. అంతే సగ్గుబియ్యం లడ్డూ రెడీ. ఈ లడ్డూని తయారు చేయడానికి తాజా కొబ్బరి పొడి తీసుకుని ఎండబెట్టండి. ఇలాంటి పొడితో చేసిన లడ్డూలు రుచికి చాలా బాగుంటాయి. లడ్డూ తయారు చేయడానికి ముందు ఎండు కొబ్బరి పొడిని విడిగానే వేయించుకోవాలి. లేకుంటే వాసన మారుతుంది. ఇందులో డ్రైఫ్రూట్స్ ఎవరికి ఎంత నచ్చితే అంత కలుపుకోవచ్చు. ఇందులో నెయ్యికి బదులు కొబ్బరి నూనెను వాడుకోవచ్చు.

సగ్గుబియ్యం టిక్కీలు !



సగ్గుబియ్యం టిక్కీ లేదా వడ మహారాష్ట్రలో పాపులర్ స్నాక్. దీనిని ఎక్కువగా ఉపవాసాలు చేసే సమయంలోనే తయారుచేస్తారు. సగ్గుబియ్యం నానబెట్టడం మినహా దీనిని తయారు చేయడానికి అట్టే సమయం ఏమీ తీసుకోనక్కర్లేదు. ఈ సగ్గుబియ్యం టిక్కీలు లేదా వడలు బయట క్రిస్పీగా కరకరలాడుతూ ఉంటాయి, లోపల మెత్తగా ఉంటాయి. సాయంత్రం వేళ కప్పు టీతో పాటు వీటిని తింటే ఆ మజాయే వేరుగా ఉంటుంది. కొత్తిమీర చట్నీతో కలిపి తింటే ఇవి మరింత రుచిగా అనిపిస్తాయి. పార్టీల్లో ప్రత్యేక వంటకంగానూ ఇవి బాగుంటాయి.

కావలసిన పదార్థాలు

సగ్గుబియ్యం అర కప్పు, ఉడకబెట్టిన బంగాళాదుంపలు (తొక్క తీసిపెట్టుకోవాలి) మూడు, అల్లం తరుగు రెండు టీ స్పూన్లు. పచ్చిమిర్చి తరుగు రెండు టీ స్పూన్లు. తెల్ల నువ్వులు రెండు టీ స్పూన్లు. ఉప్పు రుచికి సరిపడ, కార్న్‌ఫ్లోర్ ఒక టీ స్పూన్, వేయించిన వేరుశెనగగుళ్ళ పొడి ఐదు టేబుల్ స్పూన్లు, వేయించడానికి సరిపడ నూనె, నీళ్ళు అర కప్పు.

తయారీ విధానం

సగ్గుబియ్యం జల్లెడ పట్టి బాగా కడిగి వేరొక గిన్నెలోకి వేసి నీళ్ళు పోసి నానబెట్టండి. వీటిని దాదాపుగా 6 నుంచి 8 గంటల వరకు నానబెట్టాలి. సగ్గుబియ్యం గింజను వేళ్లతో తీసుకుని వేలితో నొక్కితే అది మెత్తగా అవ్వాలి. అప్పుడే బాగా నానినట్టు. ఉడకబెట్టిన బంగాళాదుంపల్ని ముక్కలు చేసి అందులో సగ్గుబియ్యం, అల్లం, పచ్చిమిర్చి తరుగు, తెల్ల నువ్వులు, ఉప్పు వేసి బాగా కలపండి. తర్వాత వేయించిన వేరుశెనగ పప్పు పొడి, మొక్కజొన్న పిండి వేసి బాగా కలపండి. ఈ పిండిని చిన్నచిన్న ముద్దలుగా తీసుకుని అరచేతిలో పెట్టుకుని పలచగా వడల మాదిరిగా చేసుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి నూనె పోసి బాగా కాగనివ్వాలి. అందులో ఈ సగ్గుబియ్యం వడలు వేసి రెండు వైపులా బాగా వేగనివ్వాలి. రెండువైపులా గోధుమరంగు వచ్చి బాగా కాలినట్టే. వీటిని ప్లేట్‌లోకి తీసుకోవడమే. సగ్గుబియ్యం టిక్కీ లేదా వడ రెడీ. ఈ వడలు తయారీకి ఉపయోగించే సగ్గుబియ్యంలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలి. వీటిని నానబెట్టే ముందే శుభ్రం చేసుకోవాలి. బాగా కడిగిన తర్వాతే నానబెట్టుకోవాలి. లేదంటే వీటికి రుచి రాదు. వీటిని నానబెట్టడానికి తగినన్ని నీళ్ళే పొయ్యాలి. ఎక్కువ నీళ్ళు పోయకూడదు. బాగా నానిన తర్వాత కూడా నీళ్ళు ఉంటే వాటిని వంపేయాలి. వ్రతాలు, పూజల సమయంలో వీటిని తయారుచేసుకోవాలనుకుంటే మామూలు ఉప్పుకి బదులుగా కళ్ళు ఉప్పు వాడండి. వీటిని బాగా వేయించితేనే మంచి రుచి వస్తుంది.

పూరీ పిండిలో బ్రెడ్ ముక్కలు...!

- ఆకుకూరలు వండేటప్పుడు ఒక స్పూన్ పంచదార కలిపిన నీటిలో నానబెట్టి తర్వాత వండితే రుచి అదిరిపోతుంది.
- పూరీలకు పిండి సిద్ధం చేసేటప్పుడు నీటిలో నానబెట్టిన బ్రెడ్ ముక్కలను పిండేసి...వాటిని పూరీపిండిలో కలిపి పూరీలు చేస్తే కరకరలాడుతాయి. రుచి బాగుంటుంది.
- కూరగాయలు, పండ్లను కొంచెం వెనిగర్ కలిపిన చల్లటి నీటిలో కొన్ని నిముషాల పాటు ఉంచితే వాటిమీద ఉండే క్రిములు నశిస్తాయి.
- పచ్చని కొత్తిమీర, కరివేపాకును వంటల్లో వాడటం ద్వారా లేదా పచ్చిగా ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది.
- ఉదయం పూట ఆపిల్ జ్యూస్ తీసుకుంటే ఉదర సంబంధిత వ్యాధులు దూరమవుతాయి. రక్తప్రసరణ మెరుగవుతుంది.
- రోజూ అవిసాకులు తీసుకుంటే పేగు సంబంధిత రోగాలను దూరం చేసుకోవచ్చు.
- టీ, కాఫీలకు బదులు రోజూ కొంత కాఫీ తాగితే సోమరితనం తొలగిపోతుంది. కొత్త ఉత్సాహం ఏర్పడుతుంది
- తరచూ కందగడ్డ తినేవారిలో పైల్స్ సమస్య ఉండదు.



అతడు-ఆమె

జరిగిన కథ

స్టేషనుబంచి నేను కవేరీకి వెళ్ళిపోయి, కొత్త రైల్వే లైను గొడవల్లో పడిపోయాను. ఢిల్లీనుంచి 'వార్ డిపార్టుమెంటు' తాలూకు మిలిటరీ ఇంజనీర్లు వస్తే వాళ్ళతో సరిపోయింది రోజంతా. సోమవారం, మంగళవారం, బుధవారం - అవసరం అయితే గురువారంకూడా - వాళ్ళతో ఆరంబాకం, ఉప్పుగళ్లేలు, గుమ్మిడిపూడి వెళ్ళి - స్థలం తనిఖీచేసి - ఆఖరి పర్యాట్లు నిశ్చయం చేసి కంట్రాక్టర్లకి పని ఒప్పచెప్పేస్తాం అనుకున్నాం. వాళ్ళతో సమావేశంలో వున్నాను. శుభ దగ్గిర నుంచి ట్రంకు టెలిఫోను - బుధవారం వస్తున్నాను - రైలుకు రమ్మని. జవాబు యేం చెప్పేది? తెలుగున మాట్లాడితే - నేను రాగలనో - రాలేనో అని తర్జన భర్జన వీళ్ళముందర ఎందుకు-అని ఇంగ్లీషునే - 'సరే -సరే' అనేసి టెలిఫోను పెట్టేశాను.

మధ్యాహ్నానికి అసలు కంట్రాక్టర్లు. పెద్దదొర మేనల్లుడు దీక్షనూ వాడి టెక్నికల్ సెక్రటరీ ఎడిసన్నూ, గులాబ్ చంద్ గారూ - తెలుగురూ వచ్చి చిన్న కంట్రాక్టర్లూ - అందరూ పోగయ్యారు.

(నిన్నటి సంచిక తరువాయి)

నా కచేరీలో ఆరంబాకం దగ్గర మార్లబింగుయార్డులో 'షంటింగుయార్డుపురం' ఒకటి చూపించిపుంది ప్లానులో - నూరు గజాలు పొడుగు-పది అడుగులు ఎత్తున్నా. అంత ఎత్తు ఎందుకు-ఆరు అడుగులకి తగ్గించేద్దాం అంటారు - ఎడిసన్ను.

"ఎత్తు తగ్గించేస్తే - గ్రేడియంటు ఎలా సరిపోతుంది? రోజుకి ఇటు ఆరు రైళ్ళు అటు ఆరు రైళ్ళు అని కదా లెక్క. రైలుకి అరవై బళ్ళు, బండికి రెండు ఇరుసులు, ఇరుసుకి పదిహేడు టన్నులు వేసుకోండి. అమెరికను ఇంజను, టెండరు బోగీలు, నీళ్ళు అంతా బరువు మాడుపండల యాభై టన్నులు కట్టండి. అందుకు కావలసిన వేగం, బ్రేకింగు శక్తి 'మొమెంటం' ఎక్కడ నుంచి వస్తుంది - గ్రేడియంటు తగ్గించేస్తే? ప్లానుకు రూలుతో లెక్కకట్టి చెప్పండి!" అని అడిగా ఎడిసన్నుని.

దాంతో ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఎడిసన్ను నసిగేడు.

గులాబ్ చంద్ అందుకున్నారు. "పోనీలెండి. శాస్త్రరీత్యా వీలుకాకపోతే మేం మాత్రం యేం అనగలం లెండి? చూశారు - కెప్టెను రావుగారూ! అక్కడ మీరు బ్లూప్రింటులో చూపించిన ఆరు బాక్సులైన్లు నాలుగింటికి తగ్గించేసి - మూడో ఫర్లాంగు దగ్గిర "కత్తెరపాయింట్లు"లో క్రాసింగు వేసి అసలు లైనుతో కలిపేస్తే సరిపోతుంది కదండీ" అన్నారు.

నేను కెప్టెను రైలుకి ప్లాను చూపించి "మూడో ఫర్లాంగు దగ్గిర 'కాంటూరు' బాగా మెరకగా వుంది. కత్తెర పాయింట్లు సరిపడదే?" అన్నాను. దాంతో రైలు, వీరు, దీక్షను, జెంకిన్సు, గులాబుచందు ఒకరితో ఒకరు యేదో గొణుక్కున్నారు.

కెప్టెను రైలు అన్నాడు "కెప్టెను రావుగారూ! మనకి 'లంచ్' వేళైంది. 'లంచ్' పూర్తిచేసుకుని ఒకసారి స్థల పరీక్ష చేసి - పరిస్థితులు తనిఖీ చేసి - ఏదోవిధంగా సరిపెడదాం లెండి. ప్లానులోది ప్లానులో వున్నట్టే చూపిద్దాం. మనం అక్కడికి వెళ్ళి - కాస్త అటు యిటు అటుగా - తుని తగవు చేసేస్తే పోతుంది. లేకపోతే కాంట్రాక్టర్లు దెబ్బతింటారు. మన పని జరగదు. ఈలోపున అమెరికా నుంచి రైలు ఇంజన్లు, ముందుగుండు సామగ్రి రవాణా అయి వచ్చేశాయంటే - మనం పని పూర్తి చెయ్యలేక పోయామని - 'వార్ డిపార్టుమెంటు' మనమీ, కాంట్రాక్టర్లనీ - గుండేసి పేల్చేస్తారు! ఎందుకొచ్చిన గొడవ? సుఖాన్ని వున్న ప్రాణాన్ని దుఃఖాన్ని పెట్టుకోవడం గులాబ్‌చందోగారూ! మా సెలూనులో 'లంచ్' త్వరగా బందోబస్తు చేయించండి! ఇదుగో - నావి గోల్డుఫ్లేకు సిగరెట్లు. దీక్షనీ! మీవి స్టేటు ఎక్స్‌ప్రెస్? కెప్టెను వీరు! మీ సిగరెట్లు చెప్పరు ఫీల్డా? కెప్టెను రావ్ మీకేవి పట్టితే అవి కావాలండి?"

"నాకు పొగాకు అలవాటు లేదండీ - క్షమించండి" అన్నాను. "పొగాకు అలవాటు లేకపోతే, భోజనం ముందు ఆకలి పుట్టించడానికి ఒక గ్లాసు వారిట్లు తీసుకోండి! లేదంటారా - ఇంకా బలమైనది - అదికొంత పుచ్చుకోండి! ఆటుఆటుగా వుంటుంది. షెర్రీ సేవించండీ! దీక్షనీ ధర్మమా అని అన్నీ తెప్పించాడండీ! సేటీజీ, యిలా రండీ!" అని కేకవేశాడు కెప్టెను రైలు. "చిత్తం వస్తున్నా" అన్నారు తెల్లటోపీ సేటుజీ.

నాకు మహా కోపం వచ్చింది "నా వొంట్లో అంత తాజాగా లేదండీ" అని అనబోతున్నాను. నామాట కష్టం వొచ్చి రైలు -

"ఆ మాట ముందే చెప్పారు కారేం? సేట్జీ! మా బట్లర్‌తో చెప్పి వెంటనే 'బ్రిమార్టినీ' కాక్‌టెయిల్ ఒకటి తీసుకురమ్మనండి! అది పుచ్చుకుంటారన్నాయనా ఒక్క నిమిషంలో మీ నస్తీ అంతా మాయం అయిపోతుంది!" అన్నాడు.

"నన్ను క్షమించండి. నాకు వొంట్లో కులాసాలేదు. వైద్యుడు పత్యం చెప్పాడు. నేను నా సెలూనుకెళ్తాను. లంచ్ అయ్యాక మళ్ళీ కలుసుకుందాం!" అని వాళ్ళని వదుల్చుకుని బైటపడ్డాను. వాళ్ళందరూ నాకేసి తెల్లబోయి చూస్తున్నారు - నా వ్యవహారం యేం బోధపడక నేనేదో ఒక రకం అంతుపులాగం. ఎడిసను



డాక్టర్ వుప్పల లక్ష్మణరావు



మాత్రం మర్యాద కోసం నా సెలూను వరకూ వచ్చి "మీరు కాస్త విశ్రాంతి తీసుకోండి! లంచ్ అయ్యాక మేము ఖబురు పెడతాం లెండి" అని వెళ్ళిపోయాడు.

బతుకు జీవుడా అనుకున్నాను. అయ్యరు - పప్పు, అరటికాయ ముక్కలు, గోంగూర పచ్చడి, అప్పడాలు, సాంబారు, పెరుగు భోజనం వడ్డించాడు. హాయిగా భోంచేశాను.

మధ్యాహ్నం - ఆరంబాకందగ్గిర మళ్ళీ అదే నాటకం - వాళ్ళతో వీళ్ళ పరిభాష "ఎలాగోలా సరిపెట్టేయండి, వెనకనుంచి చూసుకుందాం లెండి! ఇప్పటికిల్లా కానిచ్చెయ్యరా! కంట్రాక్టర్లు చెడిపోతారు పాపం!" అదే పాట ఈ వార్ డిపార్టుమెంటు ఇంజనీర్లు. ఆ పాటకి వంత దీక్షను, గులాబ్ చందు, కల్పినాకు వ్వనా... సరిపెట్టడానికి నీ యిష్టమా, నా యిష్టమా?

పొప్పున్నాయి - బ్లూప్రింటుల్లున్నాయి, అందమైనున్నాయి, చెక్క కొల్తలున్నాయి, టరీఫ్ లున్నాయి, ఆడిట్ వుంది. "ఆ గొడవలు అన్నీ నావు పడతారు. మనం సంతకమంటే సరి - కెప్టెను రావు!" అంటాడు రైలు సిగ్గు బిడియం లేకుండా, కంట్రాక్టర్ల యెదుటే.

"కెప్టెను వీరు! ఇక్కడ ఎలా అతక పడతాయి కత్తెర పాయింట్లు? పెద్ద గ్రేడియం టుంది కదా - బాక్సులైను మార్లబింగులో రైలుకు రైలే ఢీకొట్టుకదూ? మీరే చెప్పండి సలహా" అన్నా.

"అతడు ఎడిసనుకేసి చూశాడు. ఎడిసన్ను గులాబ్ చందు వేపు చూశాడు. "ఆ-అతుకోక పోవడమేంటండీ! మీరలా సెలవిస్తే చెప్పలేం గానీ రైలు బోల్తా కొడుతుందన్నారు - ప్రత్యేకంగా క్రేన్లున్నాయి - ప్రత్యేకం 'బ్రేక్‌వాన్' రేక్ ఉంటుంది సిద్ధంగాను. పీరయుంటే - అప్పుడూ ఆ పని మాకే కాంట్రాక్టు ఇప్పించండి"! అన్నాడు చిరునవ్వుతో. వీళ్ళిళ్ళ బంగారంగానూ! వీళ్ళు పుట్ట పెంట్లుకలు తీయించుకున్నప్పుడే వాటితోకూడా సిగ్గుబిడియాలు కాశీలో వదిలి పెట్టేసినట్టున్నారు!

"మనం 'ఒ.కే' అంటే - ఆ తరవాత యేమైనప్పటికీ మనకి పూచీ వుండదు - వాళ్ళకీ పూచీ వుండదు. మొదటి పదిరోజులూ 'మిలిటరీ రన్నింగు స్టాఫ్'తో కంట్రాక్టర్లు చూసుకుంటారుగా, ప్రమాదాలు వెంటనే జరగవులెండి! వాళ్ళ యేర్పాట్లు వాళ్ళు కున్నాయి. మనం ఇందుకు ఒప్పుకోనక్కర్లేదు!" అన్నాడు వీరు.

కల్పి కంట్రాక్టర్లు అందుకున్నారు: "అన్నాం - దిమాపూర్ - లింకు లైనులో మేం అలాగే కత్తెర పాయింట్లువేసి ఆతికేశాం! అప్ ఫిటర్ మత్ కరియే"

ససేమిరా - నేను ఒప్పుకోలేదు. తు.చ. తలవెంట్రుక వాసి తప్పకుండా ప్లానులో వున్నట్టు పని జరిగి తీరవలసిందే - అని మొండిపట్టు పట్టాను. ఇలాగే రామరావణ యుద్ధం సాయం కాలం అంతా సాగింది.

మర్నాడు పొద్దున్న వంతెనల వివరాలు చర్చించాం. రియున్‌ఫోర్స్‌మెంటుకి అంగుళం కడ్డీలు 'ట్విస్టెడ్'ని వేయాల్సింది - అని డిజైనులో ఒప్పందం. కాన్ని లారీల ప్రక్కలుంట నడిచే రహదారికి "ముప్పావు వేస్తే సరిపోతుంది. మమ్మలిని ఇప్పటికే కొంపముంచుకున్నారు" అంటాడు గులాబ్ చందు సేట్! ఇప్పుడు ముప్పావుకి తలపూపితే - అనుకుంటాడికి అంగుళానికే మోసం! నేను నాటం కాదన్నాను. "అమెరికన్ భారీ లారీలకి వాటి ట్రెయిలర్లకీ, పక్కనే నడిచే రైలు కదలికకీ సమానాలు తయారు చేసిన ఇంజనీర్లు అంత తెలియక వెయ్యలేదు. అవి అలాగే వుండేయాలండి" అన్నా కఠినంగా.

"అమెరికను డిజైన్లలేంపోయిందిలెండి! తవని కాకపోతే - కాశీ వరకు దేకమంటారు. వాళ్ళ సలహాల ప్రకారం పనులు చేస్తే మనదేశం దివాళా అయిపోతుంది. ఆ మాత్రం దేశభక్తైనా మనకి వుండాలి. నా తలమీద టోపీ చూశారుకదా! నేను కట్టుకున్న ఖాదీగుడ్డలు చూస్తున్నారుకదా! ఇకనేం? అయినా - కెప్టెను రావుగారూ! అమెరికాలోలాగు లారాదీలు మనదేశంలో వుంటే అంగుళం ఖద్దీలు కావుకదా - ఏకంగా నాలుగు అంగుళాల గర్డర్ వేసేస్తాం మీ శలవు అవుతే!" అన్నాడు సేటుజీ డొక్కవేపు చూసి నవ్వుతూను... ఆ నవ్వుకి నేను చెప్పినట్టే నొప్పు కున్నారు వాళ్ళు. చివరికి యీ మొండిఘటంతో లాభం లేదనుకుని.

'డిజైంగు'కి 'స్పైలేటర్లు' ఉపయోగించాలి. చేతితో కూలిస్తే వీలుపడదు అన్నాను. కంట్రాక్టర్లు వకటే సణుగుడు. 'డిజైంగు' చేసి తరువాత అందుపైన నాలుగు అంగుళాలు మట్టిపోసి తడపాలి అన్నా. "పుస్తకాల్లో రాసినట్టు మమ్మలిని పనిచేయ మంటే పనులు జరుగుతాయండీ! పుస్తకాలదారి పుస్తకాలది - పనులదారి పనులది!" అన్నాడు దీక్షను.

"అవును. పుస్తకాల్లో చెప్పినట్టు యుద్ధపూర్వాలని నడిపిస్తే - యీపాటికి మనం బెర్లినులో వుండవలసింది. హిట్లరు చూడండి! శాస్త్రం గీస్త్రం పాటికి నైజాంతా! వాడి 'మైన్‌కాంఫ్' వాడికి శాస్త్రం! కదిపింతన దోటల్లా దెబ్బకొట్టడమే! వాడికి వాడే సమానం అండీ! మన వాళ్ళేమిటి - చప్పు!" అన్నాడు కెప్టెను రైలు ఇంత 'వార్ ఆఫీసు' వీరుడున్నా.

"మా వాళ్ళు అదే అంటారు. శాస్త్ర ప్రకారం అవుతే కుక్క పిల్లలు పుడతాయని! యేదో సంసార పక్షంగా పోవాలి మరి!" అన్నాడు సేట్జీ. అందరూ పక్కని నవ్వారు. సేట్జీ నావైపుకొచ్చి "మనం హిందువులమని అనుకుంటున్నాను. ఈమెతెందరండీ మగసంతానం?" అన్నాడు కాస్త మెల్లిగా, నలుగురికి వినిపించే లాగే. ఈ భోగట్టా నీ కెందుకయ్యా - అనబోయి యేదో పెద్దమనిషి తనం. ఇద్దరు కట్టుకున్నాము - మర్యాదగానే జవాబు చెబితే పోతుందని.

- ఇంకా వుంది.

భారత్ ఎంతశాతం వృద్ధి సాధిస్తుందని ఐఎంఎఫ్ వెల్లడించింది?



కేంద్ర బడ్జెట్ ప్రాక్టీస్ బిట్స్

1. గిరిజనుల్లో అక్షరాస్యతను పెంచుటకు కేంద్రం నెలకొల్పే పాఠశాలలు ?
1. ఏకలవ్య 2. నవోదయ
3. కస్తూర్బా గాంధీ 4. జవహర్

2. ఏకలవ్య పాఠశాలల గురించి క్రిందివాటిలో వాస్తవం ఏది ?
1. వీటిని 2022 నాటికి ఏర్పాటు చేస్తారు.
2. ఎస్టీల జనాభా 50శాతం కన్నా అధికంగా ఉన్న బ్లాకులలో
3. 20,000 గిరిజనులు ఉండే ప్రాంతంలో ఏర్పాటు
4. పైవన్నీ

3. దేశంలో ఐఐటీలు, ఎన్ఐటీల్లో ఎన్ని స్వయం ప్రతిపత్తి గల నూతన ప్లానింగ్, ఆర్కిటెక్చర్ స్కూల్స్ ఏర్పాటు చేయనున్నట్లు జైట్లీ వెల్లడించారు ?
1. 15 2. 18
3. 20 4. 35

4. ప్రైం మినిస్టర్ రీసెర్చ్ ఫెలోస్ (పీఎంఆర్ఎఫ్) పథకానికి సంబంధించి క్రిందివాటిలో సరియైనవి ఏవి ?
1. ఈ పథకానికి 1000 మంది బీటెక్ విద్యార్థులను ఎంపిక చేస్తారు.
2. ఎంపికైనవారికి ఐఐటీలు, ఐఐఎస్సీలలో పీహెచ్‌డీలు చేసేందుకు ఉపకార వేతనంతోపాటు సదుపాయాల కల్పన
3. 1 మరియు 2
4. ఏదీ కాదు

5. 2018-19 ఆర్థిక సంవత్సరానికి జీడీపీలో ద్రవ్యలోటు అంచనా ఎంత శాతం?
1. 3.5 శాతం 2. 3.3 శాతం
3. 4.3 శాతం 4. 2.7 శాతం

6. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీల సంక్షేమానికి కేటాయించిన మొత్తం ఎంత ?
1. రూ.56,619 కోట్లు 2. రూ.39,135 కోట్లు
3. రూ.60,316 కోట్లు 4. రూ.77,156 కోట్లు

7. 2018-19 నాటికి ఎస్టీల సంక్షేమానికి కేటాయించిన మొత్తం ఎంత ?
1. రూ.39,135 కోట్లు 2. రూ.26,214 కోట్లు
3. రూ.41,516 కోట్లు 4. రూ.45,176 కోట్లు

8. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నుండి ప్రభుత్వ రుణాల సేకరణ అంచనా ఎంతగా నిర్ణయించారు ?
1. రూ.3.07 కోట్లు 2. రూ.4.07 కోట్లు
3. రూ.6.07 కోట్లు 4. రూ.5.08 కోట్లు

9. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి ఎన్ని కోట్ల కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్‌లు ఇస్తామని ప్రకటించారు ?
1. రూ.10 కోట్ల కుటుంబాలకు 2. 8 కోట్ల కుటుంబాలకు
3. 4 కోట్ల కుటుంబాలకు 4. ఏదీ కాదు

10. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో 14 ఏళ్ల తరువాత మళ్లీ ప్రకటించిన పన్ను ఏది ?
1. లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ 2. షార్ట్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్
3. సామాజిక సెస్ 4. వెల్త్‌న్ సెంటర్స్

11. షేర్లను కొని ఏడాదికన్నా ఎక్కువ కాలం వాటిని అట్టిపెట్టుకుంటే వాటిపై వచ్చే లాభాలపై విధించే పన్నును ఏమని అంటారు ?
1. ఆదాయపుపన్ను 2. ఐహామతి పన్ను
3. కస్టమ్స్ డ్యూటీ 4. క్యాపిటల్ గెయిన్స్

12. క్యాపిటల్ గెయిన్స్‌తై రూ. లక్షకు మించి వచ్చిన లాభాలపై ఎంత శాతం పన్ను విధిస్తామని ప్రకటించారు ?
1. 10 శాతం 2. 12 శాతం 3. 15 శాతం
4. 25 శాతం

13. 2018-19 బడ్జెట్‌లో కొత్తగా ఎన్ని మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు ?
1. 35 2. 41 3. 24 4. 56

14. భారత్ ఎంతశాతం వృద్ధిని సాధిస్తుందని ఐఎంఎఫ్ వెల్లడించింది ?
1. 9% 2. 8% 3. 6 % 4. 7 %

15. ఎయిర్‌పోర్టుల సామర్థ్యాన్ని ఎన్నిరెట్లు పెంచాలని నిర్ణయించడం జరిగింది ?
1. మూడు రెట్లు 2. ఐదు రెట్లు
3. నాలుగు రెట్లు 4. పది రెట్లు

16. జౌళి రంగానికి ఎంత మొత్తం కేటాయించారు ?
1. రూ.7,650.70 కోట్లు 2. రూ.6,250.80 కోట్లు
3. రూ.5,970.60 కోట్లు 4. రూ.5,790.50 కోట్లు

17. రూ.17 వేల కోట్ల అంచనా వ్యయంతో బెంగళూరులో ఎన్ని కిలోమీటర్ల సబర్బన్ రైల్వే నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు ?
1. 175 కి.మీ. 2. 215 కి.మీ.
3. 160 కి.మీ. 4. 125 కి.మీ.

18. ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌పీవో) లను ప్రోత్సహించేందుకు ఎన్ని కోట్ల లోపు టర్నోవర్ ఉన్న ఎఫ్‌పీవోలకు పూర్తి పన్ను మినహాయింపు ఇవ్వనున్నట్లు ప్రకటించారు ?
1. రూ.500 కోట్లు 2. రూ.100 కోట్లు
3. రూ.200 కోట్లు 4. రూ.175 కోట్లు

19. పది లతతర ఖరీఫ్ పంటలకు ఉత్పత్తి వ్యయం కన్నా ఎంత శాతం అధికంగా మద్దతుధర కల్పించేందుకు చర్యలు చేపడతామని ప్రకటించారు ?
1. 30 శాతం 2. 25 శాతం
3. 41 శాతం 4. 50 శాతం

20. వ్యవసాయశాఖ బడ్జెట్ కేటాయింపులు గత ఏడాదికన్నా ఎంత శాతం అధికంగా పెంచారు ?
1. 10శాతం 2. 12 శాతం
3. 13 శాతం 4. 20 శాతం

21. ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన కింద ఎంత మొత్తం నిధులు కేటాయించారు ?
1. రూ.1313 కోట్లు 2. రూ.1414 కోట్లు
3. రూ.1516 కోట్లు 4. రూ.2100 కోట్లు

22. వ్యవసాయ ఉత్పత్తులు ప్రాసెసింగ్‌కు నిధులు అందించేందుకు ప్రత్యేకంగా వేటిని ఏర్పాటు చేశారు ?
1. ఆగ్రో క్లైమేటిక్ జోన్ 2. ఆగ్రో ప్రాసెసింగ్ జోన్
3. ఆగ్రో ప్రాసెసింగ్ ఫైనాన్షియల్ 4. ఏదీ కాదు

23. ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోర్టల్ పేరు ఏమిటి ?
1. పెన్సిల్ 2. దక్ష 3. దిశ 4. దీక్షా

24. రైజ్ పథకానికి దేనిద్వారా నిధులు అందిస్తారు ?
1. హయ్యర్ ఎడ్యుకేషన్ ఫండింగ్ ఏజెన్సీ
2. టెక్నికల్ ఎడ్యుకేషన్ ఫండింగ్ ఏజెన్సీ
3. స్పెషల్ ఎడ్యుకేషన్ ఫండింగ్ ఏజెన్సీ
4. సెకండరీ ఎడ్యుకేషన్ ఫండింగ్ ఏజెన్సీ

25. ప్రధానమంత్రి ముద్రా యోజనలో ఏ పథకాల కింద రుణాలు ఇస్తారు ?
1. శిశు 2. కిషోర్
3. తరుణ్ 4. పైవన్నీ

26. 2018-19 బడ్జెట్‌లో నష్టీకల వాటా ఎంతశాతం ఉండాలని ప్రతిపాదించారు ?
1. 1.4% 2. 1.8 %
3. 2 % 4. 2.1 %

27. 2018 జనవరి 15 వరకు ప్రత్యక్ష పన్నుల వసూలు ఎంతశాతం వృద్ధి సాధించింది ?
1. 15.7 శాతం 2. 24.3 శాతం
3. 17.3 శాతం 4. 23 శాతం

28. బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించిన 'సేలా' సొరంగ మార్గం ఏ రాష్ట్రంలో ఉన్నది ?
1. అస్సాం 2. అరుణాచల్ ప్రదేశ్
3. జమ్మూకాశ్మీర్ 4. పశ్చిమ బెంగాల్

29. 2018-19 బడ్జెట్‌లో కేంద్ర హోంశాఖకు ఎంత కేటాయించారు ?
1. రూ.92,679 కోట్లు 2. రూ.83,124 కోట్లు
3. రూ.90,116 కోట్లు 4. రూ.44,118 కోట్లు

30. రక్షణ రంగానికి గత ఏడాదికంటే ఎంత ఎక్కువ శాతం నిధులు కేటాయించారు?
1. 12.10 శాతం 2. 7.81 శాతం
3. 9.43 శాతం 4. 6.78 శాతం

31. 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.250 కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలపై కార్పొరేట్ పన్ను ఎంత శాతం తగ్గించారు ?
1. 25 శాతం 2. 14 శాతం
3. 20 శాతం 4. 18 శాతం

32. వయోధిక పౌరుల బ్యాంకు పోస్టాఫీసు డిపాజిట్ల వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితి రూ.10 వేల నుంచి ఎంతకు పెంచారు ?
1. రూ.35 వేలు 2. రూ.40 వేలు
3. రూ.50 వేలు 4. రూ.25 వేలు

33. విదేశీయులను ఆకర్షించేందుకు ఎన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నారు ?
1. 10 2. 15 3. 25 4. 20

34. ఎన్ని లోక్‌సభ నియోజకవర్గాలకు ఒక వైద్యశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు ?
1. ప్రతి ఐదు నియోజకవర్గాలకు
2. ప్రతి ఆరు నియోజకవర్గాలకు
3. ప్రతి మూడు నియోజకవర్గాలకు
4. ప్రతి నాలుగు నియోజకవర్గాలకు

35. సీనియర్ సిటిజన్ల వైద్యఖర్చులు, వైద్యబీమా ప్రీమియంపై ఎన్ని వేల వరకు అదనపు రాయితీ కల్పించడం జరిగింది ?
1. రూ.15 వేలు 2. రూ.30 వేలు
3. రూ.50 వేలు 4. రూ.60 వేలు

సమాధానాలు

1. 1	2. 4	3. 2	4. 3	5. 2	6. 1
7. 1	8. 2	9. 3	10. 1	11. 4	12. 1
13. 3	14. 4	15. 2	16. 2	17. 3	18. 2
19. 4	20. 3	21. 1	22. 3	23. 4	24. 1
25. 4	26. 1	27. 1	28. 2	29. 1	30. 2
31. 1	32. 3	33. 1	34. 3	35. 3	

ఆర్‌ఆర్‌బీ గ్రూప్-డీలో విజయానికి అధ్యయనం చేయాల్సిన అంశాలు

ఆర్ఆర్‌బీ గ్రూప్-డీ సిలబస్‌లో మ్యాథమెటిక్స్; జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్; జనరల్ సైన్స్; కరెంట్ అఫైర్స్ అంశాలున్నాయి.

మ్యాథమెటిక్స్ :
మ్యాథమెటిక్స్ స్కోరింగ్ విభాగమని చెప్పవచ్చు. పదో తరగతి స్థాయిలో సమస్యలుంటాయి. ప్రాక్టీస్ ద్వారా ఈ విభాగంలో మంచి మార్కులు పొందవచ్చు.

వెయిటేజ్ అంచనా..
సింప్లిఫికేషన్ : 7-10మార్కులు; డేటా ఇంటర్‌ప్రిటేషన్ : 4-5 మార్కులు; ఆల్జీబ్రా : 3-5; పర్సంటేజీలు : 2-3; నంబర్ సిస్టమ్: 2-3; యావరేజెస్ : 1-2; రేషియో అండ్ ప్రపోర్షన్ : 1-2; మిక్చర్ ప్రాబ్లమ్స్: 1-2; మెన్సురేషన్ : 1-2; టైమ్ అండ్ వర్క్ : 1-2; స్పీడ్, టైమ్, డిస్టెన్స్ : 2-3; ఇంట్రెస్ట్ : 1-2; ప్రాఫిట్ అండ్ లాస్ : 2-3; నంబర్ సిరీస్ : 1-2; జామెట్రీ : 1-2; ట్రిగనోమెట్రీ : 0-1; ప్రాబబిలిటీ: 0-1 మార్కులు.

రీజనింగ్
తార్కిక ఆలోచనా స్థాయిని పరీక్షించేలా రీజనింగ్ ప్రశ్నలుంటాయి. వీటికి సరైన సమాధానాలు గుర్తించేందుకు ప్రత్యేక సూత్రాలు ఉండవు. మోడల్ ప్రశ్నల సాధన ద్వారా ఇందులో మంచి మార్కులు పొందవచ్చు. సునిశిత పరిశీల ద్వారా ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించవచ్చు.

వెయిటేజ్ అంచనా...
అనాలజీ : 2-3 మార్కులు; సిరీస్ : 3-5; కోడింగ్ అండ్ డీకోడింగ్ : 1-3; పజిల్స్ : 4-5; డైరెక్షన్ అండ్ డిస్టెన్స్ : 0-1; బ్లడ్ రిలేషన్స్ : 1; ఆల్ఫాబెట్ అండ్ వర్డ్ టెస్ట్ : 0-1; వెన్‌డయాగ్రమ్ : 2-3; మిస్సింగ్ నంబర్ : 1-2; నాన్ వెర్బల్ రీజనింగ్ : 1-2; క్లాసిఫికేషన్ : 1-2; వెర్బల్ రీజనింగ్ : 1-2 మార్కులు.

జనరల్ అవేర్‌నెస్- కరెంట్ అఫైర్స్ :
ప్రణాళిక ప్రకారం ప్రిపరేషన్ ద్వారా జనరల్ అవేర్‌నెస్-కరెంట్ అఫైర్స్ విభాగంలో ఎక్కువ మార్కులు సాధించవచ్చు. తక్కువ సమయంలోనే ఇందులోని ప్రశ్నలకు తేలిగ్గా సమాధానాలు గుర్తించేందుకు అవకాశముంది. ఈ విభాగం నుంచి దాదాపు 25 ప్రశ్నలు వస్తాయి. ఇందులో సైన్స్ అండ్ టెక్నాలజీ; క్రీడలు, సంస్కృతి, వ్యక్తులు, ఆర్థికరంగం, పాలిటీ, ఇతర ప్రాధాన్య సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు వస్తాయి.


వెయిటేజ్ అంచనా..
పాలిటీ-3 మార్కులు; జాగ్రఫీ : 4 మార్కులు; హిస్టరీ-4 మార్కులు; ఎకానమీ-4 మార్కులు; ప్రభుత్వ విధానాలు : 2 మార్కులు; స్టాటిక్ జనరల్ నాలెడ్జ్: 10 మార్కులు.

స్టాటిక్ జీకేలో కరెన్సీలు, రాజధానులు, జాతీయ పార్కులు, నదులు, డ్యాంలు, జలసంధులు, నదుల ఒడ్డున నగరాలు, ప్రధాన కార్యాలయాలు (జాతీయ, అంతర్జాతీయ సంస్థలు), సంస్కృతి (సంప్రదాయ నృత్యాలు, పండుగలు తదితర), క్రీడలు (ముఖ్య టోర్నీలు-విజేతలు, రికార్డులు, పతకాల సంఖ్య, కప్‌లు, భవిష్యత్ క్రీడలకు వేదికలు తదితర).

కరెంట్ అఫైర్స్ కోసం పత్రికలు చదవడం ప్రధానం. ముఖ్యాంశాలను ప్రత్యేకంగా నోట్స్‌లో రాసుకొని, చదవాలి.

జనరల్ సైన్స్ :
గత ప్రశ్నపత్రాల పరిశీలన ద్వారా జనరల్ సైన్స్‌లో దృష్టి సారించాల్సిన ప్రధానాంశాలపై అవగాహన పెంపొందించుకోవచ్చు. ఈ విభాగం నుంచి కూడా దాదాపు 25 ప్రశ్నలు రావచ్చు.

వెయిటేజ్ అంచనా ..
ఎన్విరాన్‌మెంట్-2 మార్కులు, ఫిజిక్స్- 6 మార్కులు; కెమిస్ట్రీ-6 మార్కులు; బయాలజీ-2 మార్కులు.



మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌లో 62 పోస్టులు

చెన్నైలోని ఇంటిగ్రేటెడ్ కోస్టల్ అండ్ మెరైన్ ఏరియా మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టరేట్(ఐసీఎంఏఎం-పీడీ).. 62 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇది మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్‌కు చెందింది.

పోస్టులు - ఖాళీలు : ప్రాజెక్ట్ సైంటిస్ట్ 'బి'-1, ప్రాజెక్ట్ సైంటిస్ట్ 'సి'-17, ప్రాజెక్ట్ సైంటిస్ట్ 'బి'-33, టెక్నికల్ అసిస్టెంట్-3, ఫీల్డ్ అసిస్టెంట్-8 ఉన్నాయి.

అర్హతలు : సంబంధిత విభాగాల్లో మాస్టర్స్ డిగ్రీ/ బ్యాచిలర్స్ డిగ్రీ/ ఇంజనీరింగ్ డిప్లొమా/ పదోతరగతి ఉత్తీర్ణులు అర్హులు.

దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకొని, హార్డ్‌కాపీ పంపాలి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ : మార్చి 14, 2018

వెబ్‌సైట్ : www.icmam.gov.in

బిట్‌శాట్ - 2018

రాజస్థాన్‌లోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్).. పిలానీ /గోవా/ హైదరాబాద్ క్యాంపస్‌ల్లో ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశానికి నిర్వహించే బిట్‌శాట్-2018కు దరఖాస్తులు కోరుతోంది.

కోర్సుల వివరాలు :
బీఈ : కెమికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, మ్యానుఫాక్చరింగ్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ.
బీఫార్మసీ
ఎంఎస్సీ : బయోలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.
ఎంఎస్సీ : జనరల్ స్టడీస్
అర్హత : ఇంటర్ లేదా తత్సమానం
దరఖాస్తు విధానం : ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు చివరి తేదీ : 13.03.2018

వెబ్ సైట్ : www.bitsadmission.com



విశాలాంధ్ర బిజినెస్

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (విజయవాడ)	బంగారం (విశాఖపట్నం)	వెండి (విజయవాడ)	వెండి (విశాఖపట్నం)	డాలరు Vs రూపాయి
-137.10 ▼	-34.50 ▼	300 ▲	29,040	-100 ▼	41,700	65.17
34,046.94	10,458.35	29,300 (22 క్యారెట్లు, 10 గ్రాములు)	ప్రొద్దుటూరు 28,980 (22 క్యారెట్లు, 10 గ్రాములు)	39,600 కిలో (రూపాయల్లో)	ప్రొద్దుటూరు 41,129 కిలో (రూపాయల్లో)	

టాప్ గెయినర్స్ (సెన్సెక్స్)

కంపెనీ	ప్రస్తుత ధర	మార్పు (శాతాల్లో)
కోల్ ఇండియా	312.80	1.05
ఇండస్‌ఇండ్ బ్యాంక్	1,697.25	1.04
టీసీఎస్‌ఇ	90.70	0.78
హెచ్‌యూఎల్	1,331.85	0.71
కోటక్ మహీంద్ర	1,103.30	0.68

టాప్ లూజర్స్ (సెన్సెక్స్)

కంపెనీ	ప్రస్తుత ధర	లాస్ (శాతాల్లో)
ఐసీఐసీఐబ్యాంక్	305.25	-2.63
ఎస్‌బీఐ	262.55	-2.31
ఇన్ఫోసిస్	1,160.25	-1.19
అదానీపోర్ట్స్	413.30	-0.67
యాక్సిస్ బ్యాంక్	534.80	-0.66

విదేశీమారకం విలువ (ఫారెక్స్)

కరెన్సీ	రూ.విలువ (క్రి.ముగింపు)	రూ.విలువ (ప్ర.ముగింపు)
డాలర్	65.18	65.17
యూరో	79.59	80.35
పౌండ్	89.99	90.02
ఆస్ట్రేలియా డాలర్	50.91	50.55
సింగపూర్ డాలర్	49.27	49.38

బులియన్

బంగారం (10 గ్రాములు)	22 క్యారెట్లు రూ.	24 క్యారెట్లు రూ.
హైదరాబాద్	29,040	31,058
చెన్నై	29,040	31,058
బెంగళూరు	28,550	30,534
ముంబై	29,770	31,839
విజయవాడ	29,300	31,550
విశాఖపట్నం	29,040	31,680
ప్రొద్దుటూరు	28,980	30,430
ముడి చమురు		65.71

వాయు కాలుష్యంతో డేంజర్

- నీట మునగనున్న ప్రధాన నగరాలు
- 2100 నాటికి 65సెంమీ నీటిమట్టం పెరిగే అవకాశం

1993 సంవత్సరం నుండి ప్రపంచ సముద్ర నీటిమట్టం ~3 ± 0.4 mm/y రేటు పెరుగుతుందని గుర్తించింది. ఈ విధంగా సముద్ర నీటిమట్టం పెరుగుతూపోతే 2100 నాటికి (~65 cm) రెట్టింపుకు రెట్టింపు అయ్యే ప్రమాదం ఉంది. గత 25ఏళ్లలో సముద్ర మట్టం 0.084 ± 0.025 mm/y2. పెరుగుతూ వచ్చింది. ఈ 25ఏళ్లలో ఏటాటికి 2.9 mm/y, బొష్పస నాలుగింతలు పెరిగి 2005 తో పోలిస్తే 2100నాటికి పెరిగి 65 ± 12 cm చేరుతుందని శాస్త్రజ్ఞుల అంచనా...గ్రీన్‌హౌస్ ఉద్గారాలు పెరగడంతో మంచు ఫలకాలు కరగడంతోపాటు సముద్రాలు మరింత వేడెక్కే ప్రమాదంఉంది. 1880 నుండి ఇప్పటివరకు ఒక డిగ్రీ సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత దాటిన నేపథ్యంలో అదుపు అదుపులేకుండా కాలుష్యవాయువులు 21 శతాబ్దం ముగింపుకు ఏకంగా 3డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరగగలదని అంచనా. 2015 నవంబర్ 30 నుండి డిసెంబర్ 12 వరకు జరిగిన సీవోపీ–21సదస్సు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. 196 దేశాల నుండి ప్రపంచ అగ్రస్థాయి ప్రతినిధి బృందాలు, పౌరులు, శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొన్నారు. 2100 నాటికి వాతావరణంలో 2 డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే తక్కువగా ఉండేందుకు లక్ష్యంగా చేసుకున్నారు.2020 నుండి అభివృద్ధి చెందిన దేశాలు ఏటా 10,000 కోట్ల డాలర్ల పర్యావరణ పరిరక్షణకు సహాయపడనున్నారు. నూతన టెక్నాలజీతో కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు ముందుకు వస్తున్నారు తప్ప వాటిని తగ్గించే సాంకేతిక విజ్ఞానాన్ని అందించేందుకు మాత్రం దృష్టి సారించకపోవడం విశేషం.





నూతన శాస్త్రీయ అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సముద్రాల నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. ఈ శతాబ్దం చివరినాటికి వివిధ దేశాల్లోని సముద్రతీరప్రాంతాలు ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని సోమవారం నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ తాజా సమాచారం విడుదల చేసింది. గ్రీన్ హౌస్ కర్బన ఉద్గారాలు 57శాతం పరిశ్రమలు, వాహనాల ద్వారా, 17శాతం అడవులను నరకడం, 14శాతం మిథనాల్ ఉద్గారాల ద్వారా, 8 శాతం నత్రజని ఆక్సైడ్‌ల ద్వారా, 4శాతం ఇతరత్రా వ్యర్థాల ద్వారా ఉత్పన్నమవుతున్నాయి. వాతావరణంలో 2 డిగ్రీలకంటే తక్కువగా కాపాడుతూ 1.5 వరకు ఉంచుకునేందుకు ప్రపంచదేశాలు అంగీకరించాయి.

ఇటీవలి దశాబ్దకాలంగా వాతావరణంలో పెరుగుతున్న కర్బన ఉద్గారాలతో కాలుష్యం, తద్వారా విభిన్న రోగాలు పెరగడం, వేడి, ఎండతోపాటు సముద్రపు నీటి

చైనా	136	18	24
అమెరికా	32	4.48	12
ఈయూ	50.7	6.94	9
ఇండియా	132	17.12	6
బ్రెజిల్	20	2.73	6
రష్యా	14.3	1.95	5
జపాన్	13	1.78	3
కెనడా	3.44	0.47	2

మట్టం పెరుగుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రపంచంలోని సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న నగరాలు నీట మునిగిపోయే ప్రమాదం ఉంది. అవి ఎలా మునిగిపోవచ్చో తెలుసుకుందాం.. ఉపగ్రహాల ద్వారా సముద్రపు నీటిమట్టం పెరుగుదలను మనం ఈజీగా గుర్తించవచ్చు.



భారత్‌పై ప్రభావం

ముంబై: స్టీల్ దిగుమతులపై అమెరికా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంపై భారత ప్రభుత్వం స్పందించింది. తక్షణమే తమ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం ఉండదని ఉక్కు మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. అమెరికాకు మన ఎగుమతులు కేవలం 2 శాతం మాత్రమేననీ, ప్రస్తుతానికి ఎలాంటి భారం పడదని ఉక్కు శాఖ కార్యదర్శి అరుణ్ శర్మ చెప్పారు. అన్ని దేశాలు అమెరికా పద్ధతిని పాటిస్తే నిస్సందేహంగా అంతర్జాతీయ వాణిజ్య క్రమంలో తీవ్రప్రభావాన్ని చూపిస్తుందని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి హువా చున్ యింగ్ శుక్రవారం వ్యాఖ్యానించారు. చైనా ఐరన్ అండ్ స్టీల్ అసోసియేషన్ వైస్-సెక్రటరీ జనరల్ లి జిన్ చాంగ్ మాట్లాడుతూ,చైనాపై ప్రభావం పెద్దగా ఉండదన్నారు.



ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్‌పార్క్

బెంగళూరు: కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్‌పార్క్ ప్రారంభోత్సవానికి రంగం సిద్ధం చేసింది. 2,000 మెగా వాట్ల విద్యుత్తు కెపాసిటీ ఉన్న ఈ సోలార్‌పార్క్ రూ.16,600 కోట్ల పెట్టుబడితో పవగా దాలో నిర్మించారు. ఈ పార్క్‌ను 'శక్తి స్థల' అని నామకరణం చేశారు. 13,000 ఎకరాల స్థలంలో ఐదుగ్రామాలంత స్థలంలో బెంగళూరుకు సుమారు 180 కిమీ దూరంలో దీని నిర్మాణం జరిగింది. రూ.16,600 కోట్లతో ప్రారంభమైన మొదటి దశ కార్యక్రమం ప్రారంభమైన ఈ పార్కులో సుమారు 600 మెగావాట్ల ఉత్పత్తి జరగనుంది. 1,400 మెగావాట్ల ఈ ఏడాది చివరి నాటికి ఉత్పత్తి కానుందని కర్ణాటక ప్రభుత్వం వెల్లడించింది. సాంప్రదాయిక విద్యుత్తు స్థానంలో పెరుగుతున్న అవసరాల రీత్యా పర్యావరణానికి అనుకూలమైన సోలార్ విద్యుత్తు అమలులోకి రానుంది.

ఎయిర్‌టెల్ అపరిమిత కాల్స్ ఆఫర్

ఢిల్లీ : జియో రూ.999 ప్లానుకు దీటుగా ఎదుర్కొనేందుకు ఎయిర్‌టెల్ రూ.995 రీఛార్జ్ ఆఫర్‌ను ప్రకటించింది. 180 రోజుల కాలపరిమితితో కూడిన ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులు అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు రోజుకు వంద ఎస్‌ఎంఎస్‌లు లభిస్తాయి. మొత్తం ఆరు నెలల కాలంలో నెలకు 1జీబీ 3జీ/4జీ చొప్పున డేటా పొందవచ్చు. ఇదే తరహాలో ఎయిర్‌టెల్ గతంలో రూ.999 రీఛార్జి పథకాన్ని తీసుకొచ్చింది. 90 రోజుల కాలపరిమితితో కూడిన ఈ పథకంలో అపరిమిత కాల్స్, 60జీబీ వరకూ 3జీ/4జీ డేటా, రోజుకు 100 ఎస్‌ఎంఎస్‌లు లభిస్తాయి. జియో గతంలోనే రూ.999 రీఛార్జి పథకాన్ని ప్రకటించింది. ఇందులో 90 రోజుల వరకూ అపరిమితకాల్స్, 60జీబీ డేటా, రోజుకు వంద ఎస్‌ఎంఎస్‌లు వినియోగదారులు పొందవచ్చు. వీటితో పాటు అదనంగా జియో యాప్‌లను కూడా వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం ఎయిర్‌టెల్ ప్రకటించిన రూ.995 రీఛార్జి ఆఫర్‌లో డేటా తక్కువగా ఉన్నా, అపరిమిత కాల్స్ ఆరునెలల కాలపరిమితిలో ఉండటంతో వినియోగదారులను ఆకర్షించవచ్చని భావిస్తున్నారు.

స్టార్టప్‌ల కోసం స్టార్టప్స్ క్లబ్ 'పయనీర్ ప్లస్'



విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్ : ప్రారంభం నుంచి ఎదుగుతున్న స్టార్టప్‌ల పనితీరు, వ్యవహారశైలిని ఐదేళ్లుగా సునిశితంగా పరిశీలిస్తున్న స్టార్టప్ క్లబ్ ఏకైక అంశంతో కూడిన ఎజెండా రూపొందించుకున్నది. ఇంక్యుబేషన్‌తో వాటి అభివృద్ధిని సులభతరం చేయాలని సంకల్పించింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్స్ క్లబ్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ సల్మామూసా మాట్లాడుతూ 'మా క్లబ్‌లో సభ్యులందరితో చేతులు కలపాలని ప్రయత్నిస్తోంది. స్టార్టప్ కమ్యూనిటీ ఆధారిత విధానాన్ని అమలు చేస్తున్నది. స్టార్టప్స్ మధ్య సహకార స్ఫూర్తితో కూడిన వృద్ధి సాధన దిశగా అనుబంధం బలోపేతం చేస్తుంది. మా క్లబ్ ద్వితీయ, మూడోస్థాయి నగరాలు, పట్టణాల్లోకి విజయవంతంగా అడుగు పెట్టాలని భావిస్తున్నది. అంతేకాదు...వాటిని గతంలో అంతర్జాతీయ స్థాయికి చేరుకున్న స్టార్టప్‌ల స్థాయికి తీసుకొచ్చింది' అని తెలిపారు. స్టార్టప్స్ క్లబ్ తమ సంస్థ సభ్యులందరికీ బాంకెట్ ఆఫర్ ఇస్తోంది. 2018లో నెలకు రూ.1000 చెల్లిస్తే వివిధ రకాల ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. తాము అందించే ప్రయోజనాలలో అభివృద్ధి వ్యూహంపై దృష్టి పెట్టి వ్యాపారంపై పర్యవేక్షణ, పరిశ్రమల వ్యాప్తంగా ఐటీ అండ్ టెక్నాలజీ కన్సల్టెన్సీ సేవలు, అవసరమైనప్పుడు లీగల్ కన్సల్టెన్సీ సేవలు, చార్టర్డ్ అకౌంటెంట్ కన్సల్టెన్సీ, కంపెనీ సెక్రటేరియల్ అడ్వైజర్ అండ్ సర్వీసులు, ప్రమాదాలు జరిగితే రూ.10లక్షల వరకు ప్రమాద బీమా, సౌలభ్యం కోసం ఇంటర్నెట్ హాట్‌స్పాట్, సొంత సామాజికవర్గం మద్దతుతో వ్యాపార రంగానికి నాయకత్వం వంటివి ఉంటాయని తెలిపారు. రోజురోజుకు పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ నిర్వాహకుల సవాళ్లను తగ్గిస్తూ ముందుకు సాగుతుంది ఈ క్లబ్. పర్యావరణ అనుకూల వ్యవస్థను ఆఫర్ చేస్తుంది. స్టార్టప్ వ్యవస్థాపకుల అవసరాలకు అనుగుణంగా ఈ క్లబ్ పనిచేస్తుంది. క్లబ్ భాగస్వాములుగా కోటక్ బ్యాంక్, రాజోర్పే, విట్టెటీ పని చేస్తున్నాయి. ఈ మోడల్ ఆఫర్ల కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్స్ క్లబ్ వెనుక 30 మందికి పైగా యువకులతో కూడిన టీమ్ పని చేస్తూ పయనీర్ ప్లస్ సభ్యులకు నిర్దేశిత సేవలందిస్తుంది. సల్మా మాట్లాడుతూ వ్యాపార, పారిశ్రామికవేత్తగా తన ప్రయాణంలో 'పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాం. స్టార్టప్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్దేశిత సేవలు అందుబాటులోకి తేవడానికి ఆసక్తిగా ఉన్నాం. ఇది ప్రారంభం మాత్రమే. స్టార్టప్ సంస్థల అంతర్గత, బాహ్య సవాళ్లను తగ్గించడానికే క్లబ్ పని చేస్తుంది' అని తెలిపారు.

ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై

అమెరికా భారీ సుంకం



వాషింగ్టన్: స్టీల్ దిగుమతులపై ట్రంప్ ప్రభుత్వం భారీగా పన్నులు విధించేందుకు నిర్ణయించినట్లు ట్రంప్ పరిపాలనా కార్యాలయం గురువారం ఒక ప్రత్యేక ప్రకటనలో వెల్లడించింది. ఈ నిర్ణయంతో అమెరికాలో ఉక్కు, అల్యూమినియం పరిశ్రమలకు ఎటువంటి ఢోకా ఉండబోదని ప్రకటించింది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన ట్రేడ్ పార్టనర్స్ చైనా, యూరప్, కెనడాలతో పలు దేశాలపై ప్రభావం పడనుంది. ట్రేడ్ వార్ భయాలు ఊపందుకున్నట్లు వాల్ స్ట్రీట్ వ్యాఖ్యానించింది. స్టీల్ దిగుమతులపై 25శాతం, అల్యూమినియం దిగుమతులపై 10శాతం దిగుమతి సుంకం విధించినట్లు తెలిపింది. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు వైట్ హౌస్ పేర్కొంది. దీనితో అమెరికాలో ఉద్యోగావకాశాలు మరింత పెరగనున్నట్లు తెలుస్తోంది. స్టీల్, అల్యూమినియం కంపెనీలతోపాటు ఆటోరంగం, పనులు పరిశ్రమలు మరింత పుంజుకోగలవని ట్రంప్ వెల్లడించారు. అమెరికా స్టీల్, అల్యూమినియం కంపెనీల షేర్లు ర్యాలీ సృష్టించాయి. ఆటో రంగం నుండి విమానాల తయారీ పరిశ్రమలు తమ ఉత్పత్తులను మరింత పెంచుకోనున్నాయి.

ఇకపై ఆఫ్‌లైన్‌లోనూ హానర్ 7ఎక్స్



విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: స్మార్ట్ ఫోన్ సంస్థ హానర్ అందిస్తున్న హానర్ 7ఎక్స్ ఇకపై ఆఫ్ లైన్ స్టోర్లలో నూ అందుబాటులోకి వచ్చింది. 4 జీబీ ర్యామ్, 64 జీబీ మెమొరీ ఉన్న ఈ స్మార్ట్‌ఫోన్ ధర ఆన్‌లైన్‌లో రూ.15, 999గా, ఆఫ్‌లైన్ లోనూ అదే ధరకు అందిస్తున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. 12 నెలల స్టాండర్డ్ వారంటీతో పాటు బ్యాటరీ చార్జర్, అడాప్టర్‌లపై 6 నెలలు, డేటా కేబుల్‌పై 3 నెలల వారంటీతో అందుబాటులో ఉందని వెల్లడించింది. ఈ ఫీచర్లతో ఇంత తక్కువ ధరలో లభించే ఫోన్ ఇదేనని తెలిపింది. 5.9 అంగుళాల డిస్‌ప్లే, 16, 2 ఎంపి బ్యాక్ కెమెరాలు, ఫేస్ డిటెక్షన్ ఆఫర్, 3340 ఎంఎహెచ్ బ్యాటరీతో లభిస్తాయని తెలిపింది.

109శాతం పెరిగిన అదానీ సంపద



న్యూఢిల్లీ: ప్రపంచ కుబేరుల సంపద 31 శాతం పెరిగినట్లు హురున్ ప్రపంచ ధనవంతుల జాబితా-2018 వెల్లడించింది. ఈ ఏడాది 68 దేశాలకు చెందిన 2,694మందికి(2,157 కంపెనీలకు చెందినవారికి) ఈ జాబితాలో చోటు దక్కింది. అరేంజ్ట్ క్రితం ప్రపంచ జీడీపీలో కుబేరుల వాటా 7 శాతం కాగా, ఇప్పుడది 13.2 శాతానికి పెరిగింది. జాబితాలోని కుబేరుల మొత్తం సంపద 10 లక్షల 50 వేల కోట్ల డాలర్లు. ఈసారి ఇండియా నుంచి 131మందికి చోటు లభించగా, వీరిలో 31మంది కొత్తవారు. భారత సంతతికి చెందినవారితో కలిపి చూస్తే జాబితాలో చోటు దక్కినవారి సంఖ్య 170. దేశాలవారీగా ఎక్కువమందికి చోటు దక్కినవారిలో భారత్‌కు మూడో స్థానం. 819మందితో చైనా మొదటిస్థానంలో, 571మందితో అమెరికా రెండో స్థానంలో నిలిచాయి. గతేడాది చైనా నుంచి 534మందికి, అమెరికా నుంచి 535మందికి ఈ జాబితాలో చోటు దక్కడం గమనార్హం. భారత్ నుంచి అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ(55) సంపద ఒక్క ఏడాదిలో రెండింతలైనట్లు హురున్ నివేదిక వెల్లడించింది. గౌతమ్ అదానీ సంపదను సుమారు రూ.91,245 కోట్లు(1400 కోట్ల డాలర్లు)గా హురున్ ప్రపంచ నివేదికలో తెలిపారు. ప్రపంచ కుబేరుల్లో అదానీ 98వ స్థానంలో నిలిచారు. ఒక్క ఏడాదిలోనే అదానీ సంపద 109 శాతం పెరిగినట్లు నివేదికలో పేర్కొన్నారు. హర్యానా ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సావిత్రి జిందాల్‌కు ప్రపంచ జాబితాలో 149వ స్థానం దక్కింది. వీరి ఆస్తి విలువ సుమారు రూ.70,400 కోట్లు(1100 కోట్ల డాలర్లు)గా లెక్క తేల్చారు. రిలయన్స్ గ్రూప్ అధినేత ముకేశ్ అంబానీ(60) సుమారు రూ.2,88,000 కోట్ల(4500 కోట్ల డాలర్లు) సంపదతో దేశంలో మొదటిస్థానంలో ప్రపంచంలో 19వ స్థానంలో నిలిచారు. ఈయన సంపద ఈ ఏడాదిలో 73 శాతం పెరిగినట్లు నివేదికలో వెల్లడైంది. ఇండియా నుంచి ఈ జాబితాలో చోటు దక్కించుకున్నవారిలో అత్యధికంగా 19మంది ఔషధ పరిశ్రమకు చెందినవారు కాగా,ఆటోమొబైల్-విడిభాగాల తయారీకి చెందినవారు 14మంది, వినియోగ ఉత్పత్తులకు చెందినవారు 11మంది ఉన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సంపద కలిగిన వ్యక్తిగా అమేజాన్ అధినేత జెఫ్‌బెజోస్ నిలిచారు. ఈయన సంపద 12,300 కోట్ల డాలర్లు. రెండో స్థానంలో 10,200 కోట్ల డాలర్లతో బెర్క్‌షైర్ హాత్‌వే అధినేత వారెన్ బఫెట్, మూడోస్థానంలో 9,000 కోట్ల డాలర్లతో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ నిలిచారు.

విజ్ఞానం

గ్రీన్‌హౌస్ గ్యాస్‌కు మంచి రుసుం



కార్బన్ డై ఆక్సైడ్ లేదా CO2 అనేది గ్రీన్ హౌస్ వాయువు. ఇది విడుదల చేసే ఉద్గారాలు వాతావరణ కాలుష్యానికి హానిచేస్తాయి. కానీ దీని వినియోగంతో ఉపయోగపడే శక్తిగా మార్చాలని శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు. దీనిని ఆచరణాత్మకంగా ఫలవంతం చేయాలని పట్టుదలతో శాస్త్రజ్ఞులు కృషిచేస్తున్నట్లు తెలుస్తోంది. CO2 ని అత్యంత ఎనర్జిటిక్ మాలిక్యూల్ అయిన కార్బన్ మోనాక్సైడ్ (CO)గా మార్చి ఉపయోగపడే శక్తిగా మార్చాలన్నదే వీరి లక్ష్యంగా ఉంది. ఈ శాస్త్రజ్ఞుల బృందం చేస్తున్న పరిశోధనపై అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీ బ్రూక్‌హావెన్ నేషనల్ లేబరేటరీ ఫిబ్రవరిలో ప్రచురించింది. కార్బన్ మోనాక్సైడ్‌ను నీటితో జరిపిన చర్యతో అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ గ్యాస్ ఉత్పన్నమవుతుంది. హైడ్రోజన్‌తో హైడ్రోకార్బన్స్, ఆల్కహాల్‌ను ఉత్పత్తి చేయవచ్చునని బ్రూక్‌హావెన్ శాస్త్రవేత్త ఎలి స్టావిట్స్కి గురువారం వెల్లడించారు. ఈ ప్రయోగాన్ని హైడ్రోజన్ ఇవల్యూషన్ రియాక్షన్ లేక వాటర్ స్ప్లిటింగ్ పద్ధతిగా పిలుస్తారు. నికెల్‌లో ఉండే సింగిల్ ఆటమ్ ద్వారా విభిన్న ప్రయోజనాలు ఉంటాయి. సింగిల్ ఆటమ్స్ కార్బన్ మోనాక్సైడ్‌ను ఉత్పత్తి చేయగలవు.

సముద్ర స్నానంతో ఫ్లూ, రోగాలు పట్టు

బీచ్‌లకు వెళ్లినా సముద్రంలో స్విమ్మింగ్ చేయడం ఆరోగ్యానికి అంత మంచిదికాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సముద్ర పునీటిలో నెలకొన్న కాలుష్యంతో ఆ నీటిలో ఆటలు, ఈత, స్నానాలతో కడుపులో పలు వ్యాధులతోపాటు చెవికి సంబంధించిన నొప్పులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

గ్యాస్ట్రోఇంటస్టినల్ వ్యాధులు, చెవిలో ఇన్‌ఫెక్షన్లకు 77శాతం గురవుతున్నట్లు తెలుస్తోంది. సముద్రపునీటిలో ఎక్కువసేపు గడుపుతున్నా పలు రోగాలు వచ్చేందుకు అవకాశం ఉంది. తాజాగా సముద్రపు నీటిని కలుషితం లేకుండా చేసేందుకు పలుచర్యలు తీసుకుంటున్నప్పటికీ జీర్ణక్రియకు సంబంధించి పలు రుగ్మతలు పోలేసుకుంటున్నాయని బ్రిటన్‌లోని ఆన్న లియోనార్డ్ ఆఫ్ ది యూనివర్సిటీ వెల్లడించింది. పరిశ్రమల నుండి వచ్చే అపరిశుభ్రమైన నీరు సముద్రంలో కలవడంతో నీరంతా అపరిశుభ్రంగా మారుతోంది.



ఫార్చ్యూన్ ఫోర్డ్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: తెలంగాణలో 10వ షోరూమ్‌గా రంగారెడ్డి జిల్లాలో సరికొత్త ఫార్చ్యూన్ ఫోర్డ్ సెంటర్ ప్రారంభమైంది. కొండాపూర్‌లో దాదాపు 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ షోరూమ్‌లో కస్టమర్లు మరింత కొనుగోలు అనుభూతిని పొందవచ్చని ఫోర్డ్ ఇండియా ప్రెసిడెంట్ అనురాగ్ మెహ్రోత్రా వెల్లడించారు. నెక్స్ట్‌జెన్ ఫిగో, ఫోర్డ్ ఆస్పైర్, న్యూ ఫోర్డ్ ఎకో స్పోర్ట్, ఫోర్డ్ ఎండీవర్, ముస్టాంగ్ తదితర బ్రాండ్ కార్లను ఇక్కడ సందర్శించి, కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

'గూగుల్'ను ఇలా వాడుతున్నారా?



'గూగుల్' సెర్చింజన్ అనేదానికి ఒక పర్యాయపదం. కేవలం సెర్చింజన్‌గా మాత్రమే కాకుండా ఎన్నో రకాల సేవలను అందిస్తున్నప్పటికీ గూగుల్‌కి సెర్చింజన్‌గానే గుర్తింపు ఉంది. అలాగే ఎన్నో సెర్చింజన్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ గూగుల్‌కు మాత్రమే విశ్వసనీయత ఉంది. ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలి కానీ ప్రతి చిన్న విషయానికీ గూగుల్ మీద ఆధారపడి సమాచారాన్ని విపులంగా తెలుసుకోవడం మనకు అలవాటే. ఈ నేపథ్యంలో గూగుల్ సెర్చ్‌లో కూడా కొన్ని ట్రిక్స్ ఉన్నాయి. ఇవి చాలామందికి తెలియనివి. వీటిని ఉపయోగించుకొంటే మరింత సులభతరంగా, సౌకర్యవంతంగా గూగుల్‌లో సెర్చ్ చేయవచ్చు. వాటి గురించి తెలుసుకుందాం.



సోర్స్ కోడ్

ఇంటర్నెట్ గురించి మనకు విపరీతమైన అవగాహన ఉంది. దేనిగురించి ఎక్కడ సమాచారం దొరుకుతుందో బాగా తెలుసు. అంటే సోర్స్ అడ్రస్ తెలుసు. ఇటువంటి సమయంలో టాపిక్ పేరుకు ముందు సోర్స్‌కోడ్‌ను ఎంటర్ చేస్తే సెర్చ్ సులభమవుతుంది. ఉదాహరణకు మనకు జస్టిస్ గురించి సమాచారం కావాలి. ఆయన గురించి డెయిలీ మెయిల్ వెబ్‌సైట్‌లో ఎక్కువ సమాచారం లభ్యమవుతుందని అనుకొందాం. అప్పుడు జస్టిస్ : డెయిలీ మెయిల్ డాట్‌కామ్ అంటూ ఇంగ్లిష్‌లో సెర్చ్ చేస్తే ఆ సెర్చ్‌లోని జస్టిస్ సంబంధిత సమాచారాన్ని సులభంగా గుర్తించవచ్చు.

మరిచిపోతే స్టార్ వాడండి..

ఇంగ్లిష్‌లో ఏదైనా ఫ్రేజ్ లేదా పదం పూర్తిగా గుర్తుకురాని సమయంలో.. ఆ పదం స్పెల్లింగ్ తప్పు అనిపిస్తుంటే 'స్టార్ సింబల్' వాడటం మేలు. ఉదాహరణకు "an * a day" అని ఎంటర్ చేస్తే రిజల్ట్‌లో "an hour a day", "an apple a day" వంటివి వస్తాయి. ప్రాక్టికల్‌గా వాడుతున్నప్పుడు ఈ స్టార్ సింబల్ ఉపయోగం అర్థం అవుతుంది.

ఒకే తరహాలో వెబ్‌సైట్లను వెదకడం ఎలా ?

ఒక్కోసారి ఒక వెబ్‌సైట్ ఇచ్చే సమాచారం సరిపోదు. మరికొన్నింటిలో గాలించి సమాచారం సంపాదించాల్సి వస్తుంది. అందుకు గూగుల్ ఒకరకంగా సహాయపడుతుంది. ఉదాహరణకు తెలుగులో వార్తలను అందించే visalaandhra.com తరహా సైట్లు కావాలంటే related : www.visalaandhra.com ని సెర్చ్ చేయవచ్చు.

ఆన్‌లైన్ డిక్షనరీల అవసరం లేదిక

ఇటీవలి వరకు కూడా ఏదైనా అర్థం కాని ఇంగ్లిష్ పదానికి సంబంధించిన నిర్వచనం తెలుసుకోవాలంటే ఆక్స్‌ఫర్డ్ వాళ్ల వెబ్‌సైట్ వరకు వెళ్లవలసి వచ్చేది. అయితే ఇప్పుడు అర్థం కాని పదం ఏదైనా గూగుల్ సెర్చ్ బాక్స్‌లో ఎంటర్ చేస్తే చాలు.. దాని నిర్వచనం, అర్థం మొదటిలైన్‌లోనే కనిపిస్తుంది.

కొలమానం నుంచి ద్రవ్యమానం వరకు

సెంటీమీటర్లను ఇంచెస్‌లోకి మార్చడం, పౌండ్లను రూపాయిల్లోకి మార్చి చెప్పడం గూగుల్‌కు చాలా సులువైన విద్య. కొలమానం, ద్రవ్యమానాల్లో లెక్కలను చాలా సులువుగా చేసిపెడుతుంది. ద్రవ్యమానంలో అయితే రూపాయి మారకం విలువ విషయంలో అప్ టు డేట్‌గా ఉంటూ గూగుల్ విలువలను చెబుతుంది.

ఫిజిక్స్, మ్యాథ్స్ లెక్కలను చేసిపెడుతుంది

గూగుల్ ఒక సైంటిఫిక్ కాలిక్యులేటర్‌గా పనిచేస్తుంది. అత్యంత కష్టమనిపించే భౌతికశాస్త్ర, గణితశాస్త్ర లెక్కల విషయంలో సహాయకారిగా ఉంటుంది.

విమాన సమయాలు, సినిమా షోల వివరాలు..

సినిమా షోల వివరాలను తెలుసుకోవడానికి ప్రత్యేకంగా వెబ్‌సైట్‌లను వెదుక్కోనక్కరలేదు. ఉదాహరణకు "showtimes : pooja" అనే కీవర్డ్‌ను ఎంటర్ చేసి, సినిమా పేరును ఎంటర్ చేస్తే చాలు.. పూజ సినిమా ఏ థియేటర్లలో ఆడుతోందో రిజల్ట్‌లో డిస్‌ప్లే అవుతాయి. ఇదేవిధంగా విమానాల వివరాలకు కూడా తెలుసుకోవచ్చు.

ఇక గూగుల్ కేవలం సెర్చ్ ఇంజన్‌గా మాత్రమే కాకుండా.. ఇతర వెబ్‌సైట్‌లను వెదకాల్సిన అవసరాన్ని నిరోధిస్తూ, కొత్త వెబ్‌సైట్‌ల వివరాలను అందిస్తూ ఒక సమాచార అక్షయపాత్రలా పరిణామక్రమం చెందుతోంది.





మైక్రోసాఫ్ట్ సంస్థ చాలా ఆశలతో విండోస్ టెన్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ బ్రౌజర్‌ని ప్రవేశపెట్టినా అది ఆశించిన స్థాయిలో వినియోగదారులను ఆకట్టుకోలేకపోతోంది. ఎడ్జ్ బ్రౌజర్‌లో ఉన్న ప్రధాన లోపాలు ఇవి.

మైక్రోసాఫ్ట్ ఎడ్జ్‌లో ఉన్న పరిమితులు

పరిమితమైన ఎక్స్‌టెన్షన్లు

ఈ బ్రౌజర్ వచ్చిన తరువాత చాలాకాలం పాటు అసలు ఎక్స్‌టెన్షన్ సపోర్ట్ లభించలేదు. ఈ మధ్యనే ఎక్స్‌టెన్షన్లు వచ్చినా అవి చాలా స్వల్పంగానే ఉన్నాయి. గూగుల్‌క్రోమ్, ఫైర్‌ఫాక్స్‌తో పోలిస్తే ఒక శాతం కూడా లేవు.

మొబైల్ సింకింగ్

ఇటు కంప్యూటర్‌తోపాటు స్మార్ట్‌ఫోన్‌లోనూ వెబ్‌సైట్లని బ్రౌజ్ చేసుకోవడం ఎక్కువైన నేపథ్యంలో క్రోమ్ లాంటివి మన కంప్యూటర్‌లో బ్రౌజ్ చేసిన వెబ్‌సైట్ల హిస్టరీ, బుక్‌మార్కులు, పాస్‌వర్డ్‌లు వంటివన్నీ నేరుగా సింక్ చేసి, మొబైల్‌లోనూ యాక్సెస్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తుంటే మైక్రోసాఫ్ట్ ఎడ్జ్‌లో ఆ అవకాశమే లేదు. ఇప్పట్లో వచ్చే సూచనలు కనిపించడంలేదు.

ముఖ్యమైన సదుపాయాలూ లేక..

విండోస్ 10 విడుదలైన చాలాకాలం పాటు అతి ముఖ్యమైన ఆప్షన్లు కూడా దీనిలో పొందుపరిచి లేవు. ఉదాహరణకు ఏదైనా వెబ్‌సైట్లని బ్రౌజ్ చేసేటప్పుడు వాటిని ఫుల్‌స్క్రీన్ మోడ్‌లో చూడాలంటే ఇప్పటివరకు కుదిరేది కాదు. నచ్చిన వెబ్‌సైట్లని టాస్క్‌బార్ మీద పిన్ చేసుకోవడానికి వీలుపడేది కాదు. బుక్‌మార్క్ చేసిన యూఆర్ఎల్‌ని మనకు నచ్చినట్లు ఎడిట్ చేసుకోవడం కూడా అయ్యేది కాదు. ఎప్పుడో 2013లో విడుదలైన ఇంటర్‌నెట్ ఎక్స్‌ప్లోరర్ 11లో ఈ సదుపాయాలు ఉన్నాయి. ఇటీవల వచ్చిన Windows 10 Fall Creator Updateలో మాత్రమే ఎడ్జ్ బ్రౌజర్‌లోకి ఈ ఫీచర్లు ప్రవేశించాయి.

నోటిఫికేషన్లతో చిక్కులు



ప్రతి రెండు నిముషాలకో నోటిఫికేషన్. కాసేపు ఫోన్‌ని పక్కన పెట్టడానికి కుదరనంత ఏదో ఒక అలర్ట్ టోన్.. తరచూ వచ్చే నోటిఫికేషన్లతో ఇబ్బందులు పడేవారు అనేకమంది. ఈ నేపథ్యంలో వీటి బాధ ఎలా వదిలించుకోవాలో చూద్దాం.

సెట్టింగ్స్


అమెజాన్ వంటి కొన్ని యాప్స్‌కి ఆర్డర్ నోటిఫికేషన్లు పంపించడంతోపాటు కేవలం ప్రమోషన్ నోటిఫికేషన్స్ మాత్రమే డిసేబుల్ చేసుకునే విధంగా నోటిఫికేషన్ సెట్టింగ్స్ లభిస్తుంటాయి. అలాంటప్పుడు అలాంటి అవసరం లేని ప్రమోషనల్ నోటిఫికేషన్స్ డిసేబుల్ చేసుకుంటే సరి. వాట్సాప్, పేటీఎం లాంటి దాదాపు అన్ని యాప్స్ మనం కోరకుండానే ప్రతిరోజూ రకరకాల నోటిఫికేషన్స్ చూపిస్తుంటాయి. అతి ముఖ్యమైన ఒకటి రెండు యాప్స్‌కి తప్పించి, మిగతా వాటి నోటిఫికేషన్లు డిసేబుల్ చేసుకోండి.

ఫేస్‌బుక్ యాప్స్ విషయంలో

తరచూ నోటిఫికేషన్స్ చూపించే యాప్‌లలో ఫేస్‌బుక్ అతి ప్రధానమైనది. మీ ఫోన్‌లో ఫేస్‌బుక్ యాప్ ఇన్‌స్టాల్ అయి ఉంటే వెంటనే దాని మెనూలోకి వెళ్లి యాప్ సెట్టింగ్స్ అనే విభాగంలోకి వెళ్లి, నోటిఫికేషన్లు అన్నింటినీ డిసేబుల్ చేయండి. మీకు అవసరమైనప్పుడు నేరుగా చెక్ చేసి ఓపెన్ చేసుకోవచ్చు.

మెయిల్ విషయంలో

అలాగే జీమెయిల్‌లో ఫిల్టర్లని క్రియేట్ చేసి, కేవలం ముఖ్యమైన మెయిల్స్ మాత్రమే మీ ఇన్‌బాక్స్‌కి వచ్చేలా సెట్ చేయండి. మీరు మెయిల్ పెద్దగా వాడకపోతే మెయిల్ నోటిఫికేషన్లు కూడా డిసేబుల్ చేయడం ఉత్తమం. లేదంటే ప్రతీ స్పామ్ మెయిల్‌కి నోటిఫికేషన్ వచ్చి, మీరు చేసే పనినుంచి దృష్టి మళ్లుతూ ఉంటుంది.



'కణం' ఇష్టపడి చేసిన సినిమా

సాయిపల్లవి



'ఛలో'తో సూపర్‌హిట్ కొట్టిన నాగశౌర్య, 'ఫిదా', 'ఎంసిఎ' వంటి సూపర్‌హిట్స్ ఇచ్చిన సాయిపల్లవి కలిసి ఎన్.వి.ఆర్. సినిమా సమర్పణలో లైకా ప్రొడక్షన్స్ పతాకంపై విజయ్ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'కణం' చిత్రంలో జంటగా నటిస్తున్నారు. షూటింగ్ పూర్తయిన 'కణం' చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ మార్చి 5న హైదరాబాద్‌లో జరగనుంది. ఈ ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో సినిమా విడుదల తేదీని ప్రకటిస్తామని ఎన్‌వీఆర్ సినిమా అధినేత చెప్పారు.

ఈ సందర్భంగా సాయిపల్లవి మాట్లాడుతూ 'ఫిదా', 'ఎంసిఎ' చిత్రాల్ని అపూర్వంగా ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. 'కణం' చిత్రం తల్లి, కూతురికి మధ్య ఉండే భావోద్వేగాల ఆధారంగా ఉంటుంది. నేను ఏదైనా సినిమా చేస్తున్నప్పుడు అందులో నా పాత్రకి ఎలా న్యాయం చేయగలను అనేది చూసుకుంటాను. విజయ్‌గారు ఈ కథ చెప్పి, ఇందులో నేను తల్లి పాత్ర చేయాలి అని అడిగినప్పుడు ఈ పాత్రలోని ఎమోషన్స్‌ని పండించగలనా అనుకున్నాను. ఎందుకంటే ఇలాంటి పాత్ర ఇది వరకు నేను చేయలేదు. విజయ్ గారు, నేను సినిమా గురించి చాలా చర్చించుకున్నాం. చిత్రంలో నా కూతురిగా కనిపించే వెరోనికాతో చాలా సమయం గడిపాను. తాను నేను నిజంగానే తల్లీకూతుళ్ల లాగ కలిసిపోయాం. అందువల్ల సినిమాలో కనిపించే ఎమోషన్స్ అన్ని చాలా సహజంగా ఉంటాయి. దర్శకుడు విజయ్‌గారు ఎంతో సహకారం అందించారు. తనకి ఏమి కావాలో స్పష్టంగా తెలిసిన దర్శకుడు ఉన్నప్పుడు మన పని సులువు అయిపోతుంది. విజయ్‌గారికి ఏ సీన్‌కి ఎలాంటి ఎమోషన్ ఉంటే బావుంటుందో బాగా తెలుసు. తల్లి-కూతురి మధ్య సన్నివేశాలు కొంచెం లౌడ్‌గా ఉంటే బాగా పండుతాయి అని అనుకునేదాన్ని. కానీ విజయ్‌గారు సహజంగా ఉండాలనేవారు. ఈ విషయంలో విజయ్‌గారితో 'నన్ను మీరు యాక్ట్ చేయనివ్వట్లేదు' అని కూడా అనేదాన్ని (నవ్వుతూ). కానీ డబ్బింగ్ సమయంలో సినిమా చూస్తున్నప్పుడు అర్థమైంది ఆయన ఎందుకలా అనేవారో. నటిగా ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైంది. పాత్రని ఎంతో ఇష్టపడి చేసాను." అన్నారు.

ఈ చిత్రానికి నిరవ్‌షా, శ్యామ్ సి.ఎస్., ఎల్.అయత్రీ, స్టంట్ సిల్వ, ఆంటోని, విజయ్, సత్య, పట్టణం రషీద్, ఎం.ఆర్.రాజకృష్ణన్, కె.మణివన్న, రామసుబ్బు, నన్ను షా, వినయదేవ్, మోహీవల్లి రమణ, కె.భార్గవి, ప్రతాప్స, ఎస్.ఎం.రాజకుమార్, ఎస్.శివశరవణన్, షియామ్ పనిచేస్తున్న సాంకేతికవర్గం. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.ప్రేమ్, సమర్పణ: ఎన్.వి.ఆర్. సినిమా, నిర్మాణం: లైకా ప్రొడక్షన్స్, దర్శకత్వం: విజయ్.

సిక్స్‌ప్యాక్‌లో ప్రిన్స్!



కొత్త హీరోలను, హీరోయిన్స్‌ను తెలుగు తెరకు పరిచయం చేసిన దర్శకుడు తేజ డైరెక్షన్‌లో నీకు నాకు డాష్ డాష్ సినిమా ద్వారా పరిచయమైన హీరో ప్రిన్స్. ఈ యువ హీరో కాస్త చూడటానికి చిన్నప్పటి మహేష్‌లా ఉండటంతో అందరి దృష్టిలో పడ్డాడు. తర్వాత ప్రిన్స్ నటించిన బస్‌స్టాప్, రొమాన్స్ చిత్రాలు తనకి మంచి గుర్తింపు తెచ్చి పెట్టినా.. సక్సెస్‌ఫుల్ హీరోగా నిలదొక్కుకోవడంలో ప్రిన్స్ రాణించలేకపోయాడు. తర్వాత నేను శైలజ, మిస్టర్ చిత్రాల్లో అతిథి పాత్రల్లో నటించాడు. తర్వాత సినిమాలు రావడం లేదనో, మరేదైనా కారణమో ఏమో కానీ, చాక్లెట్ బాయ్‌లా కనిపించే ప్రిన్స్ ఇప్పుడు జిమ్‌కు వెళ్లి సిక్స్ ప్యాక్ పెంచి డిఫరెంట్ లుక్‌లో కనపడుతున్నాడు.

ట్రయిలర్‌తో మంత్రం వేసిన విజయ్ దేవరకొండ



అర్జున్ రెడ్డి లాంటి సెన్సేషనల్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ నుంచి వస్తున్న సినిమా 'ఏ మంత్రం వేసావె'. రొమాంటిక్ థ్రిల్లర్‌లా తెరకెక్కిన ఈ సినిమా మార్చి 9న రిలీజ్‌కు రెడీ అయింది. ఇప్పటికే విడుదలైన 2 పాటలతో యూత్‌లో కాస్త బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఇప్పుడు ట్రయిలర్ ఎట్రాక్ట్ చేయడానికి రెడీ అయింది. ఏ మంత్రం వేసావె ట్రయిలర్‌ను తాజాగా విడుదల చేశారు. కంప్లీట్ యూత్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈ ట్రయిలర్ వీక్షకులలో ఆసక్తి రేకెత్తిస్తోంది. లైఫ్‌లో గేమింగ్‌కి తప్ప మరో ఎమోషన్‌కు ప్రాధాన్యత ఇవ్వని యువకుడిలా కనిపిస్తున్నాడు విజయ్ దేవరకొండ. ట్రైలర్‌ని బట్టి చూస్తుంటే ప్రేమ కంటే వీడియో గేమ్స్ అంటే అతడికి ఇష్టమని అర్థమౌతోంది. ఇలాంటి కుర్రాడ్ని ఓ అమ్మాయి ఎలా ఎట్రాక్ట్ చేసింది. అతడితో ఎలాంటి గేమ్ ఆడిందనేది ఈ సినిమా స్టోరీ. ఫైనల్‌గా ఆ అమ్మాయిని హీరో ఎలా కనుగొన్నాడు.. ఆమె ఆపదలో ఉంటే ఎలా రక్షించాడనేది ఈ సినిమా క్లాస్సెక్స్ అనే విషయం ట్రయిలర్ చూస్తే అర్థమౌతోంది. ఇక టెక్నికల్‌గా చూస్తే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సినిమాటోగ్రఫీ ఎబోవ్ యావరేజ్ స్థాయిలో ఉన్నాయి. శ్రీధర్ మర్రి స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శివానీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. అబ్బత్ సమత్ మ్యూజిక్ కంపోజర్. మాల్యాపురం శివ కుమార్ ఈ సినిమాని సమర్పిస్తున్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ ఇంటి నుంచి మరో హీరో?



సినిమా రంగంలోకి వారసత్వ హీరోల ప్రవేశం కామన్ అయింది. ఇప్పుడు ఆ వారసత్వ హీరోల కుటుంబమైన ఘట్టమనేని ఫ్యామిలీ నుండి మరో హీరో తెలుగులోకి హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నాడు. సూపర్‌స్టార్ కృష్ణ పెద్ద కొడుకు, ఒకప్పుడు హీరోగా కొన్ని చిత్రాలు చేసిన రమేష్‌బాబు ప్రస్తుతం నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ సినీ రంగ ప్రవేశం త్వరలోనే జరగనుంది. ప్రస్తుతం జయకృష్ణ వైజాగ్ సత్యానంద్ వద్ద శిక్షణ తీసుకుంటున్నాడని విశ్వసనీయ వర్గాల సమాచారం. కృష్ణ, మహేష్ తర్వాత మరో తరం ఘట్టమనేని మూడో తరం హీరోలుగా ఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమవుతుండటం కృష్ణ అభిమానులకు స్వీట్ న్యూస్.

మహేష్ చిత్రానికి బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్



సూపర్‌స్టార్ మహేష్ కథానాయకుడుగా సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతీ మూవీస్ పతాకాలపై ప్రముఖ నిర్మాతలు సి.అశ్వనీదత్, దిల్‌రాజు ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ప్రముఖ బాలీవుడ్ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ పనిచేయనున్నారు. బాలీవుడ్‌లో 2006లో వచ్చిన డాన్ చిత్రానికి, తలాష్, రయీస్ వంటి భారీ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్‌ని అందించిన కె.యు.మోహనన్.. సూపర్‌స్టార్ మహేష్ నటిస్తున్న 25వ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేయనున్నారు.

మహేష్ సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కథ: వంశీ పైడిపల్లి, హరి, సాల్మన్, సినిమాటోగ్రఫీ: కె.యు.మోహనన్, నిర్మాతలు: సి.అశ్వనీదత్, దిల్‌రాజు, దర్శకత్వం: వంశీ పైడిపల్లి.

విక్టరీ వెంకటేష్ మూవీలో ఇషా రెబ్బా?



రీసెంట్‌గా అ! సినిమాతో పేరు తెచ్చుకుంది ఇషా రెబ్బా. ఆ సినిమా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. కేవలం గుర్తింపు మాత్రమే కాదు, ఇప్పుడా సినిమా ఆమెకు వరుసగా అవకాశాలు తెచ్చిపెడుతోంది. అవును.. త్వరలోనే సెట్స్ పైకి రాబోతున్న వెంకటేష్-తేజ సినిమాలో ఇషాను హీరోయిన్‌గా తీసుకునే ఆలోచనలో ఉన్నారు. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా శ్రియను ఇప్పటికే తీసుకున్నారు. మరో కీలక పాత్ర కోసం ఇషాను సంప్రదించారు. ఆమె కూడా అంగీకారం తెలిపింది. ఈ సినిమాకు ఆటనాదే వేటనాదే అనే టైటిల్ అనుకుంటున్నారు. ఈనెల 12 నుంచి ఈ సినిమా సెట్స్ పైకి రానుంది. అనూప్ రూబెన్స్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

వైఎస్‌గా నటించనున్న మమ్ముట్టి?

మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి పాత్రలో కనిపించబోతున్నారు. పాఠశాల, ఆనందో బ్రహ్మ సినిమాల దర్శకుడు మహి వి.రాఘవ్ దర్శకత్వంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి బయోపిక్ తెరకెక్కనుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. వై.ఎస్.ఆర్ పాత్రలో ఎవరు నటిస్తారనే దానిపై పలువురి పేర్లు పరిశీలనలోకి వచ్చింది. ముఖ్యంగా నాగార్జున పేరు కూడా ప్రముఖంగా వినపడింది. అయితే రీసెంట్‌గా యూనిట్ మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టిని కలిశారట. ఈ సినిమాకు యాత్ర అనే టైటిల్ పరిశీలనలో ఉంది. వై.ఎస్.ఆర్.సతీమణి విజయమ్మ పాత్రకు నయనతార పేరు పరిశీలనలో ఉంది.

రాజకీయ వ్యవస్థలో మార్పు అవశ్యం



కోయంబత్తూరు : భారత రాజకీయ వ్యవస్థలో మార్పులు రానంత వరకూ ఎలాంటి మార్పులు ఉండబోవని బీజేపీ ఎంపీ వరుణ్‌గాంధీ అభిప్రాయపడ్డారు. ముందుగా రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికైన ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే హక్కు ఉండాలన్నారు. దీనితోపాటు మహిళలకు అధిక ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలను పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా ఎవరిని ఎంపిక చేసుకోవాలనే విషయంలో ప్రజలకు పెద్దగా అవగాహన ఉండటం లేదని వరుణ్‌గాంధీ చెప్పారు. కులం, మతం, ప్రాంతం ఆధారంగానే తమ ప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటున్నారని తెలిపారు. నీతి, నిజాయితీ గల నేతల కోసం ప్రజలు ఆలోచించడం లేదని అభిప్రాయపడ్డారు. వీటితో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని అన్నారు. శ్రీకృష్ణ ఇన్‌స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇక్కడ జరిగిన దేశ నిర్మాణానికి సంబంధించిన యువత సదస్సులో వరుణ్‌గాంధీ మాట్లాడారు. కొంత ఇబ్బందికరమైనప్పటికీ ఎన్నికైన ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే హక్కు ప్రజలకు ఉండాల్సిందేనని వరుణ్ అన్నారు. దీర్ఘకాలంలో ఇది ప్రజాస్వామ్యం మెరుగుపడు మరింత దోహదం చేస్తుందని తెలిపారు. రాజకీయ వ్యవస్థలో మార్పు రానంత వరకూ ఎలాంటి మార్పులు సంభవించబోవని స్పష్టంచేశారు. మహిళా రిజర్వేషన్లపై మాట్లాడుతూ పార్లమెంటులో 11శాతం, అసెంబ్లీలో 9 శాతం మంది మహిళలు మాత్రమే ఉంటున్నారని సుల్తాన్‌పూర్ ఎంపీ అన్నారు. రాజకీయ నాయకుల బంధువులే దళ్లనలకు వస్తున్నారని చెప్పారు. 'నా పేరు చివర గాంధీ లేకపోతే ఈ రోజు నేను మీతో మాట్లాడే అవకాశం ఉండేది కాదు' అని అన్నారు. ఈ తరహా వ్యవస్థ మారాల్సి ఉందన్నారు. రాజకీయ నేపథ్యం లేకపోతే మహిళలకు రాజకీయ ప్రవేశమే లేదని వరుణ్‌గాంధీ చెప్పారు. భారతదేశంలో మొదటిసారి రక్షణమంత్రిగా ఇప్పుడు నిర్మలా సీతారామన్ ఉన్నారు. 1950 నుంచి ఆరుగురు మహిళలే సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పనిచేశారని గుర్తుచేశారు. వ్యవస్థను ప్రజలు సవాల్ చేయకపోవడమే సమస్యగా ఉందన్నారు. దుష్టులు, అవినీతిపరులపై ఆధారపడాల్సిన అవసరం ప్రజలకు లేదని వరుణ్‌గాంధీ హితవు పలికారు.

గ్రామీణ బ్యాంకులో రూ.14కోట్ల కుంభకోణం

రంగంలోకి సీబీఐ : ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్

లక్నో : దేశంలో రోజుకో బ్యాంకు మోసం బయటపడుతోంది. ప్రజలు రేయింబవళ్లు కష్టం చేసి దాచుకొన్న సొమ్ము దోపిడీకి గురవుతోంది. తాజాగా ఉత్తరప్రదేశ్ పాలస్‌పూర్‌లోని గ్రామీణ బ్యాంకులో రూ.14కోట్ల కుంభకోణం వెలుగు చూసింది. బ్యాంకు మేనేజరుతో పాటు ఎనిమిది మంది సిబ్బందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. బ్యాంకు శాఖలో అనుమానాస్పదంగా లావా దేవీలు జరిగినట్టు బ్యాంకు సీబీఐకి సమా చారమిచ్చింది. ఈ మోసం బయటపడిన వెంట నే అనుమానాస్పద లావాదేవీలు జరిగిన యూ జర్ ఐడీ, పాస్‌వర్డ్‌ను నిలిపివేసింది. రంగంలోకి దిగిన సీబీఐ కేసుకు ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ప్రధాన నిందితుడైన మేనేజరు విపిన్ కుమార్‌తో సహా కొందరు ప్రదీప్ కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలలో డబ్బును డెబిట్ చేసి, ఆపై వాటిని సెక్యూర్డ్ ఓవర్‌డ్రాఫ్ట్ అకౌంట్స్‌తో సహా ఇతర ఖాతాల్లోకి బదిలీ చేశారు. ఇటీవల పంజాబ్ నేషనల్ బ్యాంకును వజ్ర వ్యాపారి నీరవ్‌మోదీ కుచ్చుటోపీ పెట్టడం తెలిసిందే.

హోలీలో దారుణం

వీర్యం, మూత్రం నింపిన బెలూన్ల విసిరివేత

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలో వెగటు కలిగించే సంఘటన చోటు చేసుకుంది. యువకులతో పాటు సంస్కారం వెల్లివిరియాల్సిన వర్సిటీలో వీర్యం, మూత్రం కలిపిన బెలూన్లను విసిరిన హేయమైన చర్యకు పాల్పడ్డారని ఇద్దరు విద్యార్థులపై కేసు నమోదైంది. దేశం అంతా రంగుల పండుగ హోలీకి సిద్ధపడుతుండగా, ఇద్దరు యువకులు బైక్‌పై వెళుతూ నడుస్తున్న 18 ఏళ్ల యువతిపై వీటిని విసిరారని ఫిర్యాదు అందింది. దక్షిణ ఢిల్లీలోని అమర్ కాలనీలో ఈ ఘటన జరిగిందని బాధితురాలు పేర్కొంది. ఆ బెలూను ఛాతీపై బలంగా తగిలి పగిలి, ఆ నిప్పటి బ్లౌజ్ కిందికి పాకిందని ఆమె ఫిర్యాదులో తెలిపింది. ఈ కాలనీకి కొంచెం దూరంలో ఉన్న గ్రేటర్ కైలాష్‌లో కూడా ఇదే రకమైన మరో ఘటన జరిగింది. దీంతో వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మూడు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు నేడు

- కట్టుదిట్టమైన భద్రత
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఈసీ





అగర్తల/కోహిమా/షిల్లాంగ్ : మూడు ఈశాన్య రాష్ట్రాలు -మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు శనివారం ఉదయం ప్రారంభమవుతుంది. అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడు తున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం అధికార యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేయాలని బీజేపీ ఉవ్విళ్లూరుతుంది. కమ్యూనిస్టుల కంచుకోట త్రిపురపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. మేఘాలయలో పదేళ్లుగా కాంగ్రెస్, 2008లో మూడు పార్టీలు రాష్ట్రంలో పాలన సాగించగా నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్) 2003 నుంచి అధికారంలో కొనసాగుతున్నాయి. అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్ లలో ఇప్పటికే బీజేపీ పాగా వేసింది. మిగిలిన ప్రాంతాలకి విస్తరించాలని ఆ పార్టీ ఆరాటపడుతోంది. అందుకోసం అన్ని అక్రమ మార్గాలను అనుసరించింది. భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. త్రిపురలో ఫిబ్రవరి 18న, నాగాలాండ్, మేఘాలయలో ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగింది. ఒక్కో అసెంబ్లీకి 60 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది. అయితే ఒక్కో రాష్ట్రంలో వివిధ కారణాల వల్ల 59 స్థానాల చొప్పున పోలింగ్ జరిగింది. త్రిపురలో సీపీఎం అభ్యర్థి మృతి, మేఘాలయలో ఎన్‌సీపీ అభ్యర్థిని కాల్చిచంపడం వల్ల ఆ రెండు స్థానాలకు ఎన్నికలు జరగలేదు. నాగాలాండ్‌లో నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ(ఎన్‌డీపీపీ) చీఫ్ నెఫ్యూ రియో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేఘాలయలో కాంగ్రెస్ 59 మంది అభ్యర్థులతో బరిలో దిగింది. బీజేపీ 47 మందిని పోటీలో పెట్టింది. మొదటిసారి మేఘాలయ సీఎం ముకుల్ సంగ్మా రెండు సీట్ల నుంచి పోటీ చేశారు. నాగాలాండ్‌లో ఎన్‌డీపీపీతో బీజేపీ జత కట్టింది. ఎన్‌డీపీపీ 40 సీట్లలోనూ, బీజేపీ 20 సీట్లలోనూ పోటీ చేశాయి. కాంగ్రెస్ కేవలం 18 సీట్లకే పరిమితమైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద దాదాపుగా భద్రత ఏర్పాట్లు చేసినట్లు త్రిపుర ఎన్నికల అధికారి తపన్ రే చెప్పారు. లెక్కింపు కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. లెక్కింపు కేంద్రాలలో సాధారణ పరిశీలకులు, పోలీసు పరిశీలకులను నియమించినట్లు తెలిపారు.

గిరిజనులను ఆదుకుంటాం..

- సీఎం పినరాయి విజయన్
- మృతుడి కుటుంబానికి పరామర్శ
- కఠిన చర్యలు తీసుకుంటామని హామీ

అట్టాపడి (కేరళ) : గిరిజనుడైన 30ఏళ్ల మధు ఆహారాన్ని దొంగలించాడన్న నెపంతో స్థానికులు చంపిన ఘటన కేరళలో సంచలనంగా మారింది. ఈ కేసులో ఇప్పటివరకు 16మంది అరెస్టు అయ్యారు. శుక్రవారం సీఎం పినరాయి విజయన్ మృతుని కుటుంబాన్ని పరామ ర్శించారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని మధు తల్లి, సోదరి, ఇతర బంధువులకు హామీని చ్చారు. సీఎం వెంట ఆరోగ్యశాఖ మంత్రి కేకే శైలజ ఉన్నారు. మధు ఇంటికి వెళ్లి, అతని బంధువులను పరామర్శించినట్లు సీఎం ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ద్వేషపూరిత ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. గిరిజనులకు అన్ని సౌకర్యాలు కల్పించే విషయంపై ప్రభుత్వ అధికారులతో సీఎం చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లోని గిరిజనులకు ఆహారం, తాగునీరు, ఉపాధి అవకా శాలు కల్పిస్తామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు పనులను పర్యవేక్షిస్తారన్నారు. గిరిజనులకు కనీసం 200 రోజుల పాటు ఉపాధి లభించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. మద్యపానం కారణంగా గిరిజనులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడతామని విజయన్ అన్నారు. మద్యవ్యసనాన్ని మాన్పించే కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు రూ.10కోట్లను కేటాయిస్తామన్నారు.



వీసీకి కస్టడీ పొడిగింపు

కోయంబత్తూర్ : సస్పెండ్ అయిన భారతీయార్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎ.గణపతికి జ్యుడీషియల్ కస్టడీని మార్చి 16 వరకూ పొడిగించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి రూ.30 లక్షల లంచం తీసుకున్న కేసులో ఫిబ్రవరి 3న ఆయన్ని అరెస్టు చేశారు. ఈ కేసులో మధ్యవర్తిగా ఉన్న కెమిస్ట్రీ ప్రొఫెసర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేక కోర్టు వీరిద్దరికీ మార్చి 16 వరకూ కస్టడీని పొడిగించింది. అలాగే వీరికి కోర్టు బెయిలును నిరాకరించింది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

దర్భంగా : బీహార్‌లో మోటారుసైకిల్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారని పోలీసులు శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి సిమ్రి పోలీసు స్టేషను పరిధిలోని బిఠౌలి చౌక్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. మోటారు సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్టు తెలిపారు. మృతులు ముజఫర్‌పూర్ జిల్లాలోని దుధియా గ్రామానికి చెందిన వారిగా గుర్తించినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం తరలించినట్లు వెల్లడించారు.

రైలు ఆలస్యంపై ప్రయాణికుల ఆగ్రహం

కోయంబత్తూర్ : రైలు సకాలంలో రాకపోవడం వల్ల తాము ఇబ్బందులు పడుతున్నామంటూ ప్రయాణికులు ఆగ్రహంతో రైల్వే ట్రాకుపైకి చేరి రైలును నిలిపి నిరసన తెలిపారు. ఈ ఘటన తిరుపూర్ సమీపంలో చోటుచేసుకుంది. మిరాల్లో నె9కి, పొదనూర్ నుంచి తిరుచూరాప్పల్లి వెళ్లే రైలు కొన్ని రోజుల నుంచి రైలు షెడ్యూలు ప్రకారం 9.08 గంటలకు రావాల్సిన ఉండగా ఒక గంట ఆలస్యంగా వస్తోంది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు నిరసనకు దిగారు. రైల్వే అధికారులకు ఫిర్యాదులు ఇచ్చినా వారి నుంచి స్పందన లేదని ప్రయాణికులు ఆరోపించారు. నిరసన కారణంగా కొన్ని రైళ్ల రాకపోకలు ఆలస్యం అయ్యాయి.

త్రిపుర మంత్రి కన్నుమూత

అగర్తల : త్రిపుర మత్స్య, సహకార సంఘాల మంత్రి ఖగేంద్ర జమతియా (64) శుక్రవారం ఆసుపత్రిలో కన్నుమూశారని రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ పవిత్రకార్ తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఫిబ్రవరి 19న అగర్తలలో చెంతదనంతో ఆసుపత్రిలో చేరారని, అనంతరం 25న బ్లడ్ క్యాన్సర్ అని తేలడంతో మెరుగైన చికిత్స కోసం ఆయన్ని న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించినట్టు పార్టీ ప్రతినిధి గౌతందాస్ తెలిపారు. ఫిబ్రవరి 18న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణపూర్ నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థిగా ఆయన పోటీ చేశారు. శనివారం వాటి ఫలితాలు రానున్నాయి.

చిన్నారుల అక్రమ తరలింపును అరికట్టాలి

బెలగావి : భ్రూణహత్యలు, చిన్నారులను అక్రమంగా తరలించడాన్ని నిరోధించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రమంత్రి మేనకాగాంధీ నారికి సూచించారు. కర్ణాటకలోని బెలగావిలో శుక్రవారం జరిగిన 'సువర్ణ విధాన సౌధ' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. లింగ నిష్పత్తి సమానత్వానికి ప్రతిష్టాత్మక పాటుపడాలని పిలుపునిచ్చారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివిధ పథకాలను ఆమె వివరించారు. 'బేటీ బచావో, బేటీ పఢావో' అద్భుతమైన కార్యక్రమమని చెప్పారు.

జమ్మూ, కాశ్మీర్ హైవేపై ట్రాఫిక్ నిలిపివేత

జమ్మూ : జమ్మూలోని రాంబాన్‌లో జమ్మూ, కాశ్మీర్ జాతీయరహదారి మార్గంలో కొండచరియలు విరిగిపడుతుండటంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు నిలిపివేసినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. జాతీయ కూరిసిన వర్షాలకు జాతీయ రహదారి మార్గంలో 300 కి.మీ.ల పొడవునా కొండచరియలు విరిగిపడుతున్నాయని డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ రామ్‌నూ తెలిపారు. బీఆర్‌ఓ అధికారులు అక్కడికి చేరుకుని కొండచరియలను తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారని చెప్పారు.

తేనెటీగల దాడిలో ఒకరి మృతి

ఈరోడ్ : తమిళనాడులో తెంగుమరహడ్డాలో అటవీ కరుపరాయార్ ఆలయంలో సమీపంలో తేనెటీగల దాడి చేయడంతో ఒకరు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. ఈ ఘటన గురువారం జరిగింది. భక్తులు ఆలయం ముందు ఉన్న చెట్టులో నుంచి బయటకు నడుచుకుంటూ వెళు తున్న సమయంలో తేనెటీగలు దాడిచేశాయని చెప్పారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన 41 ఏళ్ల వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారని తెలిపారు. మిగతా వారు చికిత్స పొందుతున్నారని చెప్పారు.

మాదకద్రవ్యాలు స్వాధీనం-ఇద్దరి అరెస్ట్

ముంబై : దక్షిణ ముంబైలో మాదకద్రవ్యాలను కలిగి ఉన్న ఇద్దరు విదేశీయులతోపాటు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసినట్టు పోలీసులు శుక్రవారం తెలిపారు. వారి నుంచి రూ.2.1 లక్షల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే బదలాపుర రేయా రోడ్డులోని ఈశాన్య డ్రైవ్‌లో బంధ్రాకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేశామని, వారి నుంచి రూ.1.26 లక్షల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

పంజాబ్‌లో ఘనంగా హోలీ

చండీగఢ్ : పంజాబ్, హర్యానాల్లో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. రాజధాని చండీగఢ్‌లో ప్రజలు వీధుల్లోకి రంగులు చల్లుకుంటూ హోలీని ఆనం దంగా జరుపుకున్నారు. స్నేహితులు, బంధువులను ఆహ్వానించి ఒకరికొకరు పం డుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, స్వీట్లు పంచుకున్నారు. 'హోలీ హై' అంటూ కుర్రకారు వీధుల్లో బైకులపై తిరుగుతూ సందడి చేశారు. అనేక చోట్ల వీధుల్లో బాలీవుడ్ పాటలకు చిన్నారులు చిందులేశారు. శాంతి, భద్రతల సమస్య తలెత్త కుండా రెండురాష్ట్రాల్లో, చండీగఢ్‌లోనూ పోలీసులు మోహరించి నిఘా ఉంచారు.

పీఎన్‌బీ చీఫ్ ఆడిటర్ అరెస్టు

ముంబై : పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్‌బీ)లో జరిగిన బిలియన్ డాలర్ల స్కామ్ నేపథ్యంలో ఆ బ్యాంకు అంతర్గత చీఫ్ ఆడిటర్ (విశ్రాంత) విష్ణుబ్రత మిశ్రాను ముంబై కోర్టు మార్చి 14 వరకు సీబీఐ కస్టడీకి అప్పగించింది. గురువారం రాత్రి ఆయనను అరెస్టు చేశారు. 2011 నుంచి 2015 వరకు బ్రాడీ హౌస్ బ్రాంచిలో పీఎన్‌బీ ఆడిటింగ్ ఆయన ఆధ్వర్యంలోనే జరిగింది. ఈ ఏడాది మొదట్లో పీఎన్‌బీలో ఈ బడా కుంభకోణం వెలుగుచూసింది. వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీ ఇతర పీఎన్‌బీ బ్రాంచుల్లో నకిలీ లేఖలు అందించి వేల కోట్ల రుణాలు పొందారు. నీరవ్ మోడీ కంపెనీలు, కంపెనీలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) స్వాధీనం చేసుకుంది. ఈ స్కామ్ 2011లో ప్రారంభమవగా, 2018 జనవరి మూడో వారంలో వెలుగు చూసింది. దీంతో బ్యాంకు అధికారులు సీబీఐతో కలిసి జనవరి 31న ఆయనపై ఫిర్యాదు చేశారు.

కన్నీళ్లకు కరిగి.. తిరిగివచ్చిన ఉగ్రవాది

శ్రీనగర్ : కాశ్మీర్ కన్నతల్లుల రోదనలు మిన్నంటుతున్నాయి. ఉన్నట్లు ఉండి కూనిస్తుల మాయమవుతున్నారు. ఆపై వారం వరిరోజులకు ఏకే 47 పట్టుకొని మిలిటెన్సీలో చేరినట్లు వార్తలు వెలుగుచూస్తున్నాయి. దీంతో తల్లుల కడుపుకోత చెప్పనలవి కాకుండా ఉంది. ఈ నేపథ్యంలో కన్నతల్లి రోదన చూడలేక ఓ ఉగ్రవాది మళ్లీ ఇంటికి చేరుకున్నాడు. ఆ ఇంట్లో మళ్లీ సంతోషాలు వెల్లివిరియాలని కాశ్మీర్ డీజీపీ ఎస్పీ వాయిద్ శుక్రవారం ట్వీట్ చేశారు. భద్రత దృష్ట్యా యువకుడి వివరాలను వెల్లడించడం లేదన్నారు. స్థానిక ఉగ్రవాదులు తిరిగి ఇంటికి చేరేలా వారిపై చర్యలు చేపట్టవద్దని పోలీసుల వెల్లడించడంతో గతేడాది నుంచి ఇప్పటివరకు దాదాపు 20మంది పైగా బయటికి వచ్చారన్నారు. జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ బీజేపీ వర్గాలు రాజకీయాలు కొన్నింటిలో రాజీపర్చేకా సమా ధానం ఇవ్వవు తప్పదు పోలీసులతో ఉగ్రవాద పరిష్కారం చేస్తున్న నేటనేమ యువకులు హింసా మార్గాన్ని మానుకొని జనజీవనంలో కలిసిపోవాలని పిలుపునిచ్చారు. యువకులను హింసా మార్గం నుంచి ఎలా తప్పించాలో కుటుంబాలకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని, క్రికెట్ టోర్నీ మెంట్లను నిర్వహించడం ద్వారా యువకులను క్రీడలవైపు మళ్లిస్తున్నామని చెప్పారు. పోలీసు స్టేషన్లలో యువకులకు ఇండోర్ గేమ్స్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీలో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు.



మలయాళ మ్యాగజైన్ గృహలక్ష్మిపై కేసు

ముంబై : కేరళకు చెందిన మలయాళ మ్యాగజైన్ గృహలక్ష్మిపై శుక్రవారం కేసు నమోదైంది. ఇటీవల తన తాజా ప్రచురణలో రొమ్ములపై ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా బిడ్డకు పాలిస్తున్న తల్లిగా నటి, రచయిత గిలు జోసెఫ్ చిత్రాన్ని కవర్ పేజీగా ప్రచురించింది. దీనిపై తీవ్ర దుమారం రేగింది. దీంతో కొల్లం చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయవాది వినోద్ మాథ్యూ విల్సన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రచురణకర్తలు, కవర్ పేజీపై కనిపించిన మోడల్ గిలు జోసెఫ్‌లపై కేసు నమోదు చేశారు. మహిళల మనోభావాలను కించపరిచేలా ముఖచిత్రం ప్రచురించారని మహిళా చట్టం 1986 సెక్షన్ 3, 4ల కింద నేరారోపణలతో కేసు నమోదైంది. బహిరంగంగా, అందరి మధ్య బిడ్డకు పాలివ్వడానికి చాలా మంది తల్లులు వెనకాడతారు. దీన్ని అధిగమించాలని 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్' పేరుతో గృహలక్ష్మి మ్యాగజైన్ ప్రచారానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగానే కవర్‌స్టోరీ ప్రచురించింది. గిలు జోసెఫ్ బిడ్డకు పాలిస్తున్నట్లు ఉన్న ఫొటోను ముద్రించింది. అయితే ఓ మాతృమూర్తి, ఆమె బిడ్డను ఎంచుకొని ముఖచిత్రం ప్రచురించకుండా 'పెళ్లికాని మోడల్ గిలు జోసెఫ్‌ని కవర్ ఫొటోగా ఉంచడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. మరో న్యాయవాది జియాస్ జమాల్ కూడా గిలు, గృహలక్ష్మి ప్రచురణకర్తలు, ఫొటోలో కనిపించిన చిన్నారి తల్లిదండ్రులపై బాలల హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై గృహలక్ష్మి ఎడిటర్ ఇన్ చీఫ్ మాన్సీ జోసెఫ్ స్పందించారు. 'కవర్ పేజీ కోసం నిజమైన తల్లి చిత్రాన్ని ప్రచురించేందుకు శతవిధాల ప్రయత్నించి విఫలమయ్యాం. అయితే బిడ్డకు పాలిస్తున్న నిజమైన తల్లి ఫొటోను కవర్ స్టోరీ కథనంలో ప్రచురించాం. ముఖచిత్రంపై ఈ ఫొటోను ప్రచురించడం సామాన్యమైన విషయం కాదు. ఏ ప్రయత్నం ఫలించని పరిస్థితుల్లో చివరకు గిలు జోసెఫ్‌ను సంప్రదించాం. ఆమె అనందంగా ఒప్పుకొన్నారు. ఇది మహిళ వక్ష స్థలాన్ని ఎలాంటి ఆచ్ఛాదన లేకుండా చూపించాలనో ఉబలాటం చేస్తున్న విషయాలను కోసిపుచ్చాం. ఏ దృక్పథంలోనూ ఆ ఫొటో చూస్తే అది ఎలా కనిపిస్తుంది. కేవలం ఫొటో ప్రచురణ వ్యతిరేకించడం వల్ల అసలు సమస్య సమాజంలో సంకోచం రేకులాం. 'స్వేచ్ఛగా బిడ్డకు పాలివ్వడానికి పరిస్థితి లేకపోవడం) అనేది అంబడం కాకుండా పోదు'' అని అన్నారు. నటి గిలు జోసెఫ్ మాట్లాడుతూ కవర్ పేజీపై కనిపించడం వల్ల తాను భయపడటం లేదని, తల్లిపాలు ఇవ్వడం ఒక తల్లి హక్కుగా భావిస్తున్నట్టు చెప్పారు. తాను నమ్మిన విషయాలను మాత్రమే చేస్తున్నాను.

యూబీఐ మాజీ సీఎండీకి ఉచ్చు

- ఆదాయానికి మించిన ఆస్తులు..!
- రూ.3 కోట్ల విలువైన ఆస్తులు స్వాధీనం
- ఢిల్లీ, ముంబైలో పలు స్థిరాస్తుల గుర్తింపు



న్యూఢిల్లీ : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) మాజీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) అర్చనా భార్గవకు ఉచ్చు బిగుసుకుంటున్నది. ఈ కేసులో ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యుల పేరిట ఉన్న బ్యాంకు లాకర్ల నుంచి రూ.2.85 కోట్ల విలువైన ఆభరణాలను, రూ.10.50 లక్షల నగదును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) స్వాధీనం చేసుకున్నది. అలాగే అర్చనా భార్గవ, ఆమె కుటుంబ సభ్యుల పేరిట బ్యాంకు ఖాతాల్లో రూ.5.42 కోట్ల డిపాజిట్లు, రూ.2.26 కోట్ల బ్యాలెన్స్‌తో పాటు నోయిడాలో మూడు అంతస్తుల బంగ్లా, వసంత్ కుంజ్ (న్యూఢిల్లీ)లో ఒక ఫ్లాట్, ఢిల్లీ, ముంబైలో మరో రెండు ఆస్తులు ఉన్నట్లు గుర్తించామని సీబీఐ వెల్లడించింది. 2004 నుంచి 2014 మధ్య కాలంలో వివిధ బ్యాంకుల్లో సీనియర్ హోదాల్లో పనిచేసిన అర్చనా భార్గవ రూ.4.89 కోట్ల ఆస్తులను కూడబెట్టారని, రూ.2.73 కోట్లుగా ఉన్న ఆదాయానికి మించి ఆమె అదనంగా రూ.1.47 కోట్లు ఖర్చు చేశారని సీబీఐ స్పష్టం చేసింది. అర్చనా భార్గవ రూ.3.63 కోట్ల అక్రమ ఆస్తులను కలిగి ఉన్నారని, ఆమె ఆదాయ వనరుల కంటే ఇవి 133.23 శాతం ఎక్కువని సీబీఐ తన ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నది. 2004-08 మధ్య కాలంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేసిన అర్చనా భార్గవ, ఆ తర్వాత 2011 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2013 ఏప్రిల్ 22వ తేదీ వరకూ కెనరా బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 2013 ఏప్రిల్ 23వ తేదీన యూబీఐలో సీఎండీగా చేరిన ఆమె 2014 ఫిబ్రవరి 20వ తేదీ వరకూ అదే హోదాలో కొనసాగారు. ఈ బ్యాంకుల నుంచి అర్చనా భార్గవ కొన్ని సంస్థలకు రుణ సదుపాయాలను కల్పించి అందుకు ప్రతిఫలంగా తన భర్త, కుమారుడి ఆధ్వర్యంలో నడుస్తున్న పైవేటు సంస్థ కోసం కొంత మొత్తాలను పొందారని, ఈ వ్యవహారంలో అర్చనా భార్గవపై 2016లో అవినీతి కేసు నమోదైందని సీబీఐ స్పష్టం చేసింది.

'పొంగలి సమర్పయామి..'

- ఘనంగా అట్టుకల్ భగవతి ఆలయోత్సవం
- పాల్గొన్న గవర్నర్ భార్య, పీటీ ఉష
- తరలివచ్చిన వేలాది మంది మహిళలు
- భారీ బందోబస్తు : ఏరియల్ డ్రోన్లతో నిఘా



ఇసుకలో పొంగలి చేస్తున్న పీటీ ఉషా

తిరువనంతపురం : అట్టుకల్ భగవతి ఆలయంలో కొలువుదీరిన తమ ఇష్టదైవాన్ని మెప్పించేందుకు వేలాది మంది మహిళలు ముందే ఎండను సైతం లెక్కచేయకుండా ఇటుక పొయ్యిలపై 'పొంగాల' (పొంగలి) వండి, సమర్పించారు. మహిళలంతా అధిక సంఖ్యలో ఒక్క చోట చేరి జరుపుకునే పండుగల్లో ఈ ఉత్సవం ప్రపంచంలోనే అతిపెద్దది. రాష్ట్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళల భారీసంఖ్యలో తరలివచ్చి ఆలయం చుట్టూ రోడ్లకు ఇరువైపులా పొయ్యిలు పేర్చి, మట్టి కుండలు(సొట్లలో 'పొంగలి' (బియ్యం, బెల్లం, కురిడిల కొబ్బరితో తయారుచేసే వంటకం) వండి దేవునికి నైవేద్యంగా పెట్టారు. ఈ ధృశ్యం యాగశాలను తలపించింది. ఉత్సవానికి ఒక రోజు ముందుగానే భక్తులు భారీసంఖ్యలో ఆలయం వద్దకు చేరుకొన్నారు. కేరళ గవర్నర్ సతీమణి, ప్రముఖ కవయిత్రి సుగతా కుమారి, పరుగుల రాణి పీటీ ఉషా వంటి ప్రముఖులు సైతం పాల్గొన్నారు. 2009లో 25లక్షల మంది మహిళలు పాల్గొనడంతో ఈ ఉత్సవం గిన్నిస్ రికార్డులకెక్కింది. ఆలయం వద్ద 'పందారా అడుప్పు' ప్రధాన అర్చకుడు వమస్యో సంబూదిరి వెలిగించడంతో ఉదయం 10.15 గంటలకు ఈ సంప్రదాయ కార్యక్రమం ప్రారంభమైంది. మధ్యాహ్నం 2.30 గంటలకు నైవేద్య సమ ర్పణ జరిగింది. ఆక్కడ కొలువుదీరిన దైవాన్ని మన్నకాద్‌లోని కాట్టు ఆలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. రాత్రి జరిగిన ఊరేగింపు, కార్యక్రమం 'కుత్తియోట్టం'లో 13ఏళ్ల లోపు వారైన 983 మంది బాలురు పాల్గొన్నారు. 'ఈ ఉత్సవాల్లో భాగంగా బాలుర శరీరాల్లోకి సన్నని వెండి కొక్కాలు గుచ్చి, దైవంతో వారి అనుబంధానికి ప్రతీకగా దారంతో ముడులు వేస్తారు. కార్యక్రమం ఆసాంతం వారిని బయటకు లాగి, గాయాలపై బూడిద రాస్తారు. ఇదంతా దైవం కోసమే...'అంటూ డీజీపీ ఆర్ శ్రీలేఖ తన బ్లాగ్‌లో రాశారు. దీనిని ఖండిస్తూ కేరళ రాష్ట్ర బాలల సంరక్షణ కమిషన్ సుమోటోగా కేసు కూడా పెట్టింది. ఏదిఏమైనా ఆయత్యోత్సవాల కోసం దాదాపు 4200 మంది పోలీసులు విధుల్లో ఉన్నారు. తమిళనాడు పోలీసులతో పాటు మహిళా కమాండోలను మోహరించారు. భక్తుల కోసం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లు నడిపింది. ఏరియల్‌డ్రోన్లు, సీసీ కెమె రాలతో నిరంతర నిఘా ఉంచినట్లు పోలీసులు తెలిపారు. చివరి రోజు అంటే ఆలయోత్సవం 10వ రోజున 'పొంగాల ఉత్సవం' నిర్వహించడం ఆనవాయితీ.



వచ్చే పార్లమెంటు సమావేశాల్లో రైతు ఉపశమన చట్టం చేయాలి

రాష్ట్ర మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్


విశాలాంధ్ర-విజయనగరం మున్సిపాలిటీ : స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ఆధారంగా పంటల ఉత్పత్తి వ్యయానికి 50శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధరను హక్కుగా కల్పిస్తూ రాబోయే పార్లమెంటు సమావేశాల్లో చట్టం తీసుకు రావాలని ఆలిండియా కిసాన్ సంఘ్ కో-ఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్ చేశారు. 'రైతుల కు కనీస మద్దతు ధర - రుణ విముక్తి - ప్రత్యేక హోదా సాధన - రైతుల ఆత్మ హత్యల నివారణ' అనే అంశాలపై శుక్రవారం విజయనగరం పట్టణంలోని ఎన్జీవో హోమ్‌లో ఏపీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసం గించారు. వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకున్న నేపథ్యంలో అనేక ఇబ్బందులు పడుతున్న రైతులకు రుణమాఫీ, ప్రత్యేక హోదా అత్యవసరమన్నారు. సమస్యల పరిష్కారం కోసం రైతులు ఎన్ని పోరాటాలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. అడుగడుగునా ఒడిదొడుకులు ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యలను పాలకులు పట్టించుకోకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతూ ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. పంటల విస్తీర్ణంలో సగానికి పైగా కౌలు చేస్తున్న సన్న, చిన్నకారు రైతులే ఆత్మహత్య లకు పాల్పడుతున్నారన్నారు. లక్షల కోట్ల రూపాయల రుణాలను ఎగవేసేవారైన కార్పొరేట్‌శక్తులకు మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతు రుణమాఫీకి ఎందుకు వెనకాడుతుందని శోభనాద్రీశ్వరరావు ప్రశ్నించారు. రుణ ఉపశమన చట్టం రైతులను ఆదుకుంటుందన్నారు. 185 ప్రజా సంఘాలతో చర్చించిన తర్వాత కొన్ని ప్రతిపాదనలతో కేంద్రానికి పంపుతున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(సీపీఐ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీఎస్ కుమార్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదన్నారు. 2014కు రూ. 82 వేల కోట్లు ఉన్నాయని, అధికారంలోనికి వచ్చాక రూ.24 వేల కోట్లకు కుదించారన్నారు. ఇందు లోనూ ఇప్పటికి రూ.15 వేల కోట్లు విడుదల చేయడం శోచనీయమన్నారు. వైసీపీ నాయకులు డొంగరి పోతన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అలమండ ఆనందరావు, నిర్వాసితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంటు దాసు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అర్.రాము, చెరకు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్.లక్ష్మీనాయుడు, కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు జె.పైడపునాయుడు తదితరులు పాల్గొన్నారు.



హింసిస్తే ఉద్యమం తప్పదు

రాష్ట్ర ప్రభుత్వానికి రాజధాని రైతుల హెచ్చరిక

విశాలాంధ్ర - తుళ్ళూరు : రాష్ట్ర సచివాలయం వెనుక పొలం యజమాని రైతు గద్దె మీరా ప్రసాద్‌ను వారం రోజులుగా అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న తరుణంలో శుక్రవారం ఆ రైతుకు అండగా 29 గ్రామాల రాజధాని రైతులు తరలివచ్చారు. ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధి కీర్తి సచివాలం వద్ద బాధిత రైతు మీరా ప్రసాద్‌ను కలిసి అన్యాయం వివరాలు తెలుసుకున్నారు. ప్రసాద్‌కు అండగా వచ్చిన రైతులు సీఆర్డీఏ వ్యవహారశైలిని తెలుసుకున్నారు. రైతును వేధిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఆదే సమయంలో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ రోడ్ల పరిశీలనకు వచ్చారు. బాధిత రైతు మీరా ప్రసాద్‌కు అండగా వచ్చిన రైతులను చూసి వెనక్కి వెళ్ళిపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీరా ప్రసాద్ మాట్లాడుతూ సీఆర్డీఏ అధికారులు పోలీసులను తీసుకొచ్చి దౌర్జన్యానికి పాల్పడటం దారుణమన్నారు. ఐవెంటి అని ప్రశ్నిస్తే ల్యాండ్‌పూలింగ్‌కు ఇస్తే బాధలు ఉండేవి కాదని అధికారులు వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. భూమి ఇవ్వండి, లేదంటే రోడ్డు వేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. నా ఆరోగ్యం క్షీణిస్తోందని, నాకు ఏమైనా జరిగితే ప్రభుత్వాని దే బాధ్యత అన్నారు. రాజధాని రైతులు మాట్లాడుతూ నాడు రాజధాని ప్రకటన సమయంలో రైతులకు ఇష్టం అయితేనే ల్యాండు పూలింగ్‌కు ఇవ్వండి అన్న ప్రభుత్వం నేడు పూలింగ్‌కు ఇవ్వకుండా సాగు చేసుకుంటున్న భూముల్లో ప్లాట్లు కేటాయించి ఇస్తామంటూ బెదిరించడం తగదన్నారు.



పోర్టు భూసమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - మచిలీపట్నం : మచిలీపట్నం పోర్టు భూముల సేకరణ సమస్యను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా రాబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వ హామీ పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, యువజన, క్రీడల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. మచిలీపట్నంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారం ఆయన వివిధ శాఖల అధికారులతో సమా వేశం అయ్యారు. పోర్టు భూముల విషయంలో కొన్ని ప్రతిపాదనలు వచ్చినప్పటికీ భూసేకరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే తగిన ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు ముందుకు వస్తాయన్నారు. మరో వారంలో జరగ బోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో అనుమతి లభించే అవకాశం ఉన్నందున అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూముల స్పెండిసీ గుర్తింపు శాటిలైట్ మ్యాపింగ్‌లో అవసర్ల భవిష్యత్తులకు అవసరమైన భూములు ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం పట్టణ అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ విల్సన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఎం. జస్వంతరావు తదితరులు పాల్గొన్నారు.

4వ తేదీన అమరావతికి గవర్నర్

విశాలాంధ్ర- విజయవాడ : ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ ఈనెల 4వ తేదీన ఏపీ నూతన రాజధాని అమరావతికి రానున్నారు. ఆదివారం సాయంత్రం 4.55 గంటలకు గన్నవరం విమానాశ్రయం చేరుకుంటా రు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా గేట్‌వే హోటల్‌కు వచ్చి అక్కడ బస చేస్తారు. 5వతేదీ ఉదయం 9.24 గంటలకు అమరావతి వెలగపూడి శాసనసభా సమావేశాలకు హాజరవుతారు. ఉభయ సభలనుద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 1.45 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.25 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారు.

హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి ఆక్వా ఎగ్జిబిషన్



- ఈనెల 15వ తేదీ నుంచి 18 వరకు
- దక్షిణ ఆసియాలో అతిపెద్ద ఎగ్జిబిషన్
- 25 దేశాల ప్రతినిధులు, శాస్త్రవేత్తల రాక

విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : ఆక్వా రైతులు సాగులో మెళకువలు తెలుసుకునేందుకు సాంకేతిక నిపుణులైన శాస్త్రవేత్తలతో మాట్లాడేలా హైదరాబాద్‌లో ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు అంతర్జాతీయ ఆక్వా ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ ఫర్ ఇండియన్ ఫిషరీస్ ఆక్వా కల్చర్ అధ్యక్షుడు రామచంద్రరాజు తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిషరీస్ ఆక్వాకల్చర్ ఆంధ్రా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు, నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు సంయుక్త నిర్వహణలో నిర్వహిస్తున్నారన్నారు. ఆక్వారంగంలో ప్రావీణ్యం కలిగిన శాస్త్రవేత్త లు, ఆక్వా సాగులో మంచి ఫలితాలు సాధిస్తున్న ఉత్తమ రైతులు ఎగ్జిబిషన్‌లో ఆక్వా రైతులకు మరింత అవగాహన కల్పిస్తారన్నారు. దక్షిణ ఆసియాలోనే తొలిసారి 300కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 25 దేశాల ప్రతినిధులు, వివిధ రాష్ట్రాల రొయ్యల,చేపల పెంపకందారులు పాల్గొంటారన్నారు. కొత్త జాతుల ఉత్పత్తి, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ పద్ధతులు, సీడ్ నాణ్యతపై తీసుకోవా ల్సిన జాగ్రత్తలను శాస్త్రవేత్తలు వెల్లడిస్తారన్నారు. ఈ సమావేశంలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్ ముఖ్య శాస్త్రవేత్త టి.ఎస్.గిరి, పి.వి.ఎస్.రాజేటర్స్ డైరెక్టర్ డాక్టర్ శేషయ్య, పాములపాటి, ప్రొఫెసర్ వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

'పొగ' చూరుతున్న బతుకులు

- ఏటా నష్టపోతున్న పొగాకు రైతు
- పెరిగినపెట్టుబడులు -తగ్గిన దిగుబడి
- 8వ తేదీ నుంచి పొగాకు కొనుగోళ్లు
- ఈ ఏడాదైనా మద్దతు లభించేనా?



విశాలాంధ్ర - నెల్లూరుబ్యూరో : నాలుగేళ్ల నుంచి వరుస నష్టాలతో పొగాకు రైతులు అల్లాడుతున్నారు. ఏటా అధిక పెట్టుబడులతో సాగు చేస్తున్నప్పటికీ ప్రతికూల వాతావరణం, తెగుళ్లు నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మద్దతు ధర లేకపోవడం, కొనుగోలు దారులు సిండికేట్ కావడంతో నష్టాలను చవిచూస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభమవుతున్న తరుణంలో ఈ సంవత్సరమైనా గిట్టుబాటు ధర కల్పిస్తారో లేదోనని ఆందోళన చెందుతున్నారు. నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన డీసీపల్లి, కలిగిరిలో పొగాకు కొనుగోలు కేంద్రాలున్నాయి. వీటి చుట్టుపక్కల ప్రాంతాలైన వరికుంట పాడు, సీతారామపురం, దుత్తలూరు, వింజమూరు, కలిగిరి, కొండాపురం, మర్రిపాడు, అనంతసాగరం, ఆత్మకూరు, ఏఎస్. పేట, రాపూరు, వెంకటగిరిలో పొగాకును విస్తారం గా పండిస్తారు. జిల్లాలో సాధారణ పొగాకు సాగు విస్తీర్ణం 25 వేల ఎకరాలు. వాతావరణంలో మార్పులు, పెట్టుబడు లు పెరగడం, దిగుబడులు తగ్గడం వంటి కారణాలతో పొగాకు పంట సాగుచేసే రైతుల సంఖ్య క్రమేణా తగ్గుతూ వస్తున్నారు.

ఏటా ధరల్లోనూ దగా

అంతర్జాతీయ మార్కెట్లో పొగాకు ధరలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో మాత్రం ప్రతి సంవత్సరం ధరలు దిగజారుతున్నాయి. కర్ణాటకలో కిలో పొగాకు ధర రూ.170 పలుకుతోంది. ఆ ధరలకు ఇక్కడ కొనుగోలు చేయని పరిస్థితి. గత నాలుగేళ్లుగా కిలో పొగాకు ధర రూ.112కు మించలేదు. పక్క రాష్ట్రంతో పోలిస్తే రూ.50 తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. పక్క రాష్ట్రాల్లోని ధరలను ఇక్కడ అమలు చేసినా నష్టాలు ఉండవని రైతులు అంటున్నారు. మద్దతు ధర కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవు తోంది. కలిగిరి వేలం కేంద్రం పరిధిలో 2014వ సంవత్స రంలో 6,574 హెక్టార్లలో పొగాకు సాగు చేశారు. 2016లో 3,453 హెక్టార్లలో, 2017లో 3,440 హెక్టార్లు, 2018లో 3,400 హెక్టార్లలో పంట వేశారు. డీసీపల్లి వేలం కేంద్రం పరిధిలో 2014లో 7,800 హెక్టార్ల సాగు చేసిన పొగాకు పంట 2015 నాటికి 4,300 హెక్టార్లు, 2018లో 4,040 హెక్టార్లకు మాత్రమే పరిమితమైంది. గిట్టుబాటు ధరల్లేక నష్టాలు రావడంతో ఏటా సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. ఒకప్పుడు సిరులు కురిపించిన పొగాకు సాగు.. నేడు ఆ పేరు వింటేనే రైతులు భయపడుతున్నారు. ఎకరం పొగాకు సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చు అవుతుంది. వాతావరణ పరిస్థితులు అనుకూ లించకపోవడంతో రైతులు మోటార్ల ద్వారా నీటితడులు పెడుతున్నారు. తెగుళ్ల నివారణకు ఎన్ని పురుగుమందులు పిచికారీ చేసినా అదుపులోకి రాని పరిస్థితి. నీటి సమస్య, మందుల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో పొగాకు నాణ్యత తగ్గుతుంది. దీనినే సాకుగా చూపుతున్న బయ్యర్లు ధరలను తగ్గించేస్తున్నారు. లో గ్రేడ్ ఎక్కువ చూపడంతో గిట్టుబాటు ధర లేక రైతులు నష్టాలపాలవుతున్నారు. ఎకరాకు రూ.20 వేలకు పైగా నష్టపోతున్నారు. దీంతో నాలుగేళ్ల నుంచి రైతులు ఆర్థికంగా చితికిపోతూ గిట్టుబాటు ధర కోసం ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పొగాకు బోర్డు అధికారులతో చర్చల ద్వారా రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. కొనుగోలు సమయంలో బయ్యర్లు సిండికేట్‌గా మారి రైతులను దగా చేయడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభం కానున్న తరుణంలో గిట్టుబాటు ధర కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.



80 మంది ఎర్రచందనం తమిళ స్మగ్లర్ల పట్టివేత

తిరుపతి బ్యూరో - తిరుపతి : జాతీయ సంపద ఎర్రచందనం చెట్లను నరికేందుకు తమిళనాడు రాష్ట్రం నుంచి తరలివచ్చిన 80 మంది స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ సిబ్బంది నాలుగు బృందాలుగా వెంటాడి చాకచక్యంగా పట్టుకు న్నారు. పశువుల్లా లారీల్లో తెల్లటి కార్పెట్ కప్పుకుని స్మగ్లింగ్‌కు తరలివస్తున్న వీరిని అంజనే యపురం చెక్‌పోస్టు వద్ద పోలీసులు అరెస్టు చేశారు. అడవిలోకి చొరబడేందుకు తమిళనాడులోని అర్కాడు ప్రాంతం స్మగ్లర్లు వస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎస్పీ అశోక్ నాలుగు బృందాలుగా నిఘా వేశారు. ఆర్ఐ చెందు ఎస్ఐ సోమశేఖర్ కలిసి ఆపరేషన్ రూపొందించారు. ఈ స్మగ్లర్ల వాహనాన్ని చంద్రగిరి నుంచి అశోక్ టీమ్ వెంబడించింది. రేణిగుంట కరకంబాడీల వద్ద మరో మూడు పోలీసు బృందాలు వాహనాల్లో వెంటాడాయి. ఏపీ 04 డబ్ల్యు3877 నంబరు కలిగిన లారీలో తెల్లటి కార్పెట్ కప్పి 80 మంది కూలీలను పశు వుల్లా తరలిస్తూ మానవ హక్కులను ఉల్లంఘించారు. లారీని వెంబడించిన టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అంజనేయపురం చెక్ పోస్ట్ వద్ద అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో పట్టుకున్నారు. లారీలోని స్మగ్లర్లను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.



అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- మధ్యప్రదేశ్‌కు చెందిన నలుగురు ముఠా
- ఒంగోలులో వరస చోరీలు వీరిపనే
- రూ.8 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - ఒంగోలు : ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ క్వార్టర్స్‌లోని ఐదు ఇళ్లలో చోరీలకు తెగబడి నగరవాసుల్లో అలజడి సృష్టించిన నలుగురు సభ్యుల మధ్యప్రదేశ్ దొంగల ముఠాను ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వీరిపై ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల్లో 17 చోరీ కేసులు ఉన్నాయి. ఒంగోలులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో శు క్రవారం జిల్లా ఎస్పీ సత్యఏసుబాబు ఈ ముఠా వివరాలను మీడియాకు వెల్లడించారు. గత జనవరి 24వ తేదీన రిమ్స్ హాస్పిటల్ ఆవరణంలోని క్వార్టర్స్‌లో వరుసగా 5 ఇళ్లలో దొంగతనాలు చేసిన ఈ దొంగల ముఠాను నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ అరెస్టు చేశాము న్నారు. గురువారం నగరంలోని సౌత్‌బైపాస్ సమీపంలో ఉదయం 11 గంటల సమయంలో అరెస్టు చేశామన్నారు. వీరు ఒప్పుకున్న నేరాల ప్రకారం ఒంగోలు నగరంలో 6 కేసులు, హైదరాబాద్‌లో 11 మొత్తం 17 ఇంటి దొంగతనాల కేసులు ఉన్నాయన్నారు.ఈ దొంగల ముఠా 2015 నుంచి పలు రాష్ట్రాలలో చోరీలు చేసినప్పటికీ ఇంత వరకు పోలీసులు పట్టుకోలేదన్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన కదకేసింగ్ మరో ముగ్గురు దొంగలతో కలిసి లారీల్లో ప్రయాణిస్తూ ఒంగోలు హైవేలో దిగారు. చాలా ప్రదేశాలలో రెక్కీ చేసిన తర్వాత రిమ్స్ హాస్పిటల్ క్వార్ట ర్స్‌లో వెనుకగోడ నుంచి దూకి ఇంటి తాళాలు పగులకొట్టారు. బయట గడియపెట్టి దొంగతనం చేసిన తర్వాత మళ్లీ లారీలలో మధ్యప్రదేశ్ వెళ్ళిపోయారు. వీరి నుంచి 240 గ్రాముల బంగారం, కిలో వెండి, ల్యాప్‌టాప్‌లతో కలిపి రూ.8 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకు న్నట్లు వివరించారు. ఈ కేసులో అత్యంత ప్రతిభావంతంగా పనిచేసిన పోలీసు అధికారులను ఎస్పీ సత్యఏసుబాబు అభినందించారు.

ఈ నెలలో తిరుమల భక్తులకు టైంస్లాట్

- శ్రీవారి ఆలయంలో ముడుపుకునే షైకప్పు
- 24 నుంచి ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయ బ్రహ్మోత్సవాలు
- అన్యమత ఉద్యోగుల విషయంలో కోర్టు ఆదేశాలు అమలు చేస్తాం
- టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



విశాలాంధ్ర - తిరుమల : సర్వదర్శనం భక్తులు కంపార్ట్‌మెంట్లలో గంటలకొద్దీ వేచి ఉండకుండా సులభతరంగా శ్రీవారి దర్శనం చేసుకునేందుకు వీలుగా ఈ నెలాఖరులో టైంస్లాట్ విధానం అమలు చేస్తామని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ తెలిపారు. ఇందు కోసం తిరుపతిలో 55 కౌంటర్లు, తిరుమలలో 35 కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఈవో కార్య క్రమం అనంతరం ఈవో మాట్లాడారు. వృద్ధులు, దివ్యాంగులు, 5 ఏళ్లలోపు పిల్లల తల్లిదండ్రుల కోరిక మేరకు ప్రతినెలా రెండు రోజుల పాటు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పిస్తున్నాం. శ్రీవారి ఆల యంలో భక్తులకు ఎండలు, వర్షం ఇబ్బందులు లేకుండా చేయడంతోపాటు ఆలయ శిల్ప సౌందర్యా న్ని దర్శించుకునేందుకు వీలుగా ముడుచుకునే షైకప్పును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 18 వ తేదీన తిరుమల శ్రీవారి ఆలయంలో విళంబి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. టీటీడీ అనుబంధమైన ప్రముఖ పుణ్యక్షేత్రం ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో ఈనెల 24 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామ న్నారు. ఈ నెల 30వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం ఉంటుందన్నారు. రూ.22. 50 కోట్లతో తమిళనాడులోని కన్యాకుమారిలో, రూ.34.60 కోట్లతో హర్యానాలోని కురుక్షేత్రలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలు పూర్తికావస్తున్నాయి. వైజాగ్‌లో రూ.7 కోట్లతో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు, ఒడిశా రాజధాని భువనే శ్వర్‌లో రూ.6.70 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఎస్వీబీసీ, తిరుమల హోటల్స్, అన్యమత ఉద్యోగు లు విషయంలో కోర్టు ఆదేశాలను అమలుచేస్తామని ఈవో తెలిపారు.

మోకాళ్లపై కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

నేడు మంత్రుల ఇళ్ల వద్ద విద్యుత్ కార్మికుల వంటా వార్పు



విశాలాంధ్ర- విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులందరినీ క్రమబద్ధీకరించడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేపట్టిన నిర వధిక సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. విజయవాడ ధర్నాచౌక్ వద్ద ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి తప్పదని నేతలు హెచ్చరించారు. వీటీపీఎస్ ఐక్య వేదిక చైర్మన్ మల్లికార్జునరావు, సీఐటీయూ కృష్ణా జిల్లా కార్యదర్శి ఎస్.కె.హాజ్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చకుండా మోసం చేశారన్నారు. 11రోజులుగా న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం చర్చల పేరుతో కాల యాపన చేయడం శోచనీయమన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల ఇళ్ల వద్ద ధర్నాలు, వంటా వార్పు చేపట్టనున్నట్లు ఐక్యవేదిక నేతలు తెలిపారు. 4వ తేదీన విజయవాడలో ఐక్యవేదిక రాష్ట్ర నాయ కత్వం నిరవధిక నిరాహార దీక్షలు చేపడుతుందని, అన్ని జిల్లా కేంద్రాల్లోనూ నిరవధిక దీక్షలు చేపడుతుందన్నారు. 7వ తేదీన చలో విద్యుత్ సౌధ కార్యక్రమం ఉంటుందన్నారు. నిరసన కార్యక్రమం లో ఎం.శివకుమార్, ఆర్.మహిధర్, పి.విజయ, ఎం.శ్రీనివాసరావు, పి.విజయకుమార్, రాజీ ఐక్య వేదిక నాయకులు పి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ అడ్డా..

- గుంటూరు జిల్లాల్లో రూ.కోట్లలో దందా
- మట్టి, ఇసుక, సున్నపురాయి దోపిడీ
- మామూళ్లు మత్తులో అధికారులు
- రాష్ట్ర మంత్రి పాత్రపై విమర్శలు

గుంటూరు జిల్లాలో ప్రకృతి సంపద మైనింగ్ మాఫియాకు కాసులకురిపిస్తోంది. అడ్డూ అదుపూ లేకుండా అక్రమ మైనింగ్ సాగిపోతుంది. ఇసుక, మట్టి, సున్నపురాయి, కంకర క్వారీలను ప్రజా ప్రతి నిధులు అండతో కొల్లగొడుతున్నారు. ఏటా వేల కోట్ల రూపాయల ఖనిజం దోచుకుంటున్నా అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



విశాలాంధ్రబ్యూరో - గుంటూరు : జిల్లాలో మట్టి, ఇసుక, సున్నపురాయి, కంకర ఇలా అన్నీ అక్రమ మైనింగ్ సాగుతోంది. ఏటా వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రకృతి సహజసిద్ధ సంపదను దోచేస్తున్న బడానేతలు, అనుచరులు వందల కోట్లకు పడగెత్తుతున్నారు. ఈ దోపిడీలో తెలుగుదేశం పార్టీకు చెందిన నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు, అనుచరులు ఉండటంతో అధికా రులు మౌనం వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. జిల్లా లోని గుంటూరు రూరల్ పరిధిలో ఓబులనాయుడుపాలెం, చౌడవరం, పొత్తూరు, వెంగళాయపాలెం, పేరేచర్లలో మైనింగ్ మాఫియా తిష్టవేసింది. నరసరావుపేట, గుర జాల, ప్రత్తిపాడు, సత్తెనపల్లి, పొన్నూరు, మంగళగిరి, తాడికొండ, రేపల్లే, వేమూరు, చిలకలూరిపేట, పిడుగు రాళ్ల, దాచేపల్లి వంటి ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై ఫిర్యాదులు ఉన్నాయి. ఈ అక్రమ మైనింగ్‌ను నియంత్రించాల్సిన యంత్రాంగం పట్టించుకోని పరిస్థితి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖనిజ సంపదను బయటకుతీయాలంటే మైనింగ్, రెవెన్యూ ఇతర శాఖల నుంచి అనుమతులు తప్పనిసరి. నిర్దేశించిన పరిమాణం లోతు వరకే తవ్వకాలు నిర్వహించాలి. వీటిని పర్యవేక్షించాల్సిన మైనింగ్, పోలీసు, రెవెన్యూ అధికారుల్లో కొందరు నెలవారీ మామూళ్ల మత్తులో జోగుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మాజీ మంత్రి ఫిర్యాదు చేసినా..

జిల్లాలో అక్రమ మైనింగ్ దోపిడీపై తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు స్వయంగా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదంటే ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. దీనిలో గుంటూరు మిర్చియార్డులోని కీలక ప్రతినిధి కుమారుడు హస్తం ఉన్నట్లు జిల్లాలో చర్చనీయాంశమైంది. అధికారపార్టీ ఎమ్మెల్యేనే ఆరోపణలు గుప్పించడంతో రాష్ట్ర మంత్రులు, టీడీపీ నేతలు ఇరకాటంలో పడ్డారు. ఎలా బయటపడాలో తెలియక టీడీపీ నేతలు తలలు పట్టుకుంటున్నారు.

ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అవసరం

జిల్లాలోని అక్రమ మైనింగ్ నియంత్రణకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయాలని జిల్లావాసులు డిమాండ్ చేస్తున్నారు. సంపదను కొల్లగొట్టే అధికారం ఎవరికీ లేదని ప్రశ్నిస్తున్నారు. మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కాపాడాలని కోరుతున్నారు.

ఏసీబీ నిఘా అనివార్యం

కోట్ల రూపాయల విలువైన సంపదను కొల్లగొడు తున్న తరుణంలో మామూళ్ల ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారగణంపై అవినీతి నిరోధకశాఖ అధికారులు నిఘా పెట్టాలని జిల్లాలోని సీనియర్ సిటిజన్స్ డిమాండ్ చేస్తున్నా రు. వీరు ఎక్కడెక్కడ ఆస్తులను కూడబెట్టారు, ఎన్ని బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేశారు, బినామీదారుల వ్యాపారాలపైనా దృష్టి పెట్టాలని కోరుకుంటున్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

ఫిలిప్పీన్స్ బృందానికి సీఎం చంద్రబాబు సూచన



విశాలాంధ్ర బ్యూరో- అమరావతి : ఆంధ్రప్రదేశ్ రైస్ బౌల్ ఆఫ్ ఇండియా పేరు గాంచిందని, వ్యవసాయం, ఉద్యాన వన పంటలు, ఆక్వా రంగాల్లో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే బెస్ట్ హబ్‌గా రూపొందించాలనేది తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు చెప్పారు. ఇందుకోసం తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడానికి తగిన శాస్త్రీయ పద్ధతులతో కూడిన నివేదిక సమర్పించాలని ఫిలిప్పీన్స్‌కు చెందిన ఇంటర్ నేషనల్ రైస్ రీసెర్చ్ సెంటర్ అధికారులను ముఖ్యమంత్రి కోరారు. ఫిలిప్పీన్స్‌కు చెందిన ఇంటర్ నేషనల్ రైస్ రీసెర్చ్ సెంటర్ బృందం శుక్రవారం సీఎం నివాసంలో చంద్రబాబు నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో అధిక వరి ఉత్పత్తి సాధించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. వాతావరణం, వర్షపాతం, ఉత్పత్తి, ఉత్తమ పద్ధతులు, యాంత్రీకరణ, వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్, క్రాప్ ఎవల్యూషన్ వంటి అంశాలను అధ్యయనం చేసి ఏపీలో ఇన్నోవేషన్ సెంటర్ స్థాపనకు నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఇంటర్ నేషనల్ రైస్ రీసెర్చ్ సెంటర్) డైరెక్టర్ జనరల్ మాథ్యూ మోరెల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో శాటిలైట్ ఆధారిత ఇంటర్ నేషనల్ ఇన్నోవేషన్ సెంటర్ స్థాపనకు ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఉత్తరప్రదేశ్ లోని వారణాశిలో ఒక సౌత్ సెంటర్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటర్ నేషనల్ ఇన్నోవేషన్ సెంటర్ స్థాపనకు అవసరమైన అధ్యయన వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ డా. మాథ్యూ మోరెల్, శాస్త్రవేత్తలు డా. నఫీస్ మీన్, డా.అరవింద్ కుమార్, డా.అర్జున్ జాయిస్వాల్, డా.వికాస్ కుమార్ సింగ్, రూబినా పర్వీన్, ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదర్ నాయుడు, పరిశోధన సంచాలకులు ఎన్.వి నాయుడు, వ్యవసాయ శాఖ కమిషనర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

హోదా ప్రకటించే వరకూ పోరు



విశాఖపట్నం ఆరిలోవలో జరిగిన నిరసన దీక్షలో జేవీఎస్ఎన్ మూర్తి



శ్రీకాకుళంలో ఎస్.నర్సింహులు అరెస్టు



విజయవాడలో దోనేపూడి

రాష్ట్రమంతటా నిరసన దీక్షలు

విశాలాంధ్ర-విశాఖపట్నం : ప్రత్యేక హోదాతో పాటు విభజన హామీలను అమలు చేయాలని వామపక్షాల రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా విశాఖ జిల్లాలో ఊరూరా హోదా ఉద్యమం సాగింది. సీపీఐ, సీపీఎంలు నిరసన దీక్షలు మండల కేంద్రాల్లో మొదలుకొని నగరంలో అన్ని ప్రాంతాల్లో జరిగాయి. మద్దిలపాలెంలో వామపక్షాలు చేపట్టిన నిరసనదీక్షను సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఇవ్వాలని, విభజన హామీలను అమలు చేయాలని, ప్రత్యేక హోదా ఉంటే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. అలాగే ఆరిలోవలో వామపక్షాల శిబిరాన్ని సందర్శించి అక్కడ కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జేవీ ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎ.విమల తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో: ప్రత్యేక హోదా భిక్ష కాదు.. ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సీపీఐ, సీపీఎం నగర కమిటీలు, ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి ఆధ్వర్యాన శుక్రవారం విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, విజయవాడ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ, నరేంద్రమోదీ, చంద్రబాబు ఇద్దరూ ప్రత్యేక హోదా అంశంలో రాష్ట్ర ప్రజలతో దోబూచులా డుతున్నారని, ఇప్పటికైనా దొంగాట మానుకుని రాష్ట్రానికి హోదా ఇవ్వాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఎం సెంట్రల్ కార్యదర్శి డి.విష్ణువర్ధన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి.కాశీనాథ్ ప్రసంగించారు.

సర్వసిద్ధిలో : విశాఖ జిల్లా సర్వసిద్ధి మండలంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా జరిగింది. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం విశాఖ జిల్లా కార్యదర్శులు బాలేపల్లి వెంకటరమణ, కె.లోకనాథం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.గురునాథ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో : ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన హామీలు అమలు చేయాలని,రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ ప్రత్యేక హోదా సాధన సమితి, సీపీఐ, సీపీఎం పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. కర్నూలు నగరంలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పి గోవిందు, సీపీఎం కర్నూలు మండల కార్యదర్శి గోపన్న అధ్యక్షత వహించారు.ఈ దీక్షలను సీపీఐ జిల్లాకార్యదర్శి కె గిడ్డయ్య, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి కె ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ కర్నూలు నియోజకవర్గం సమన్వయకర్త హాఫీజ్‌ఖాన్‌లు ప్రారంభించారు.

కేంద్ర మాజీ మంత్రి కోట్ల అరెస్టు : ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ రాష్ట్రకాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కర్నూలులో జాతీయ రహదారుల దిగ్బంధం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డితోపాటు డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీసాగరం లక్ష్మీరెడ్డి, ఇతర నాయకులను అరెస్టుచేసి నాలుగవ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు.

ఎమ్మిగనూరు టౌన్‌లో : సీపీఐ అనుబంధ సంస్థలైన ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 6,7,8 తేదీల్లో పార్లమెంట్‌ను ముట్టడిస్తున్నట్లు స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంనందు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే రంగన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు రంగస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి వీరేంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యుడు నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో: శ్రీకాళహస్తిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రత్యేకహోదా సాధన కోసం సీపీఐ నేతలు ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి వినోద్, రూరల్ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి డాక్టర్ బత్తయ్య నాయుడు, వామపక్ష నేతలు కలిసి శ్రీకాళహస్తి పూతలపట్టు రహదారిపై ఆందోళన చేపట్టారు. పోలీసులు నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు.

విజయనగరం కోట్లలో : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలని, విభజనహామీలు తక్షణం అమలు చేయాలని డిమాండు చేస్తూ విజయనగరంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్ష జరిగింది. ఈ దీక్షలో సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు పి.కామేశ్వరరావు, తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు రెడ్డి శంకరరావు, పలువురు ఇతర నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో : శ్రీకాకుళం జిల్లాలో శుక్రవారం నగరంలోని డేఅండ్‌నైట్ కూడలిలో టెంట్లు వేసి, ప్రత్యేక హోదా సాధన కోసం పోరాడుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి దీక్షలను భగ్నం చేశారు. ఇది ప్రభుత్వ దుర్మార్గానికి నిదర్శనమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.నర్సింహులు అన్నారు. ప్రజా సంఘాలు, వివిధ పక్షాలు ఆధ్వర్యంలో దీక్షలు చేస్తుండగా పోలీసులు అన్యాయంగా అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హోదా కావాలని, రైల్వేజోన్ ప్రకటించాలని, యూనివర్సిటీ స్థాపించాలని తదితర డిమాండ్లతో దీక్షలు చేయడానికి సిద్ధమైన వామపక్ష నాయకులను పోలీసులు అమానుషంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీ, టీడీపీలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. హోదా కోసం పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు చాపర వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పత్ర ప్రభావతి, చిక్కాల గోవిందరావు, మొజ్జాడ యుగంధర్, జిల్లా సమితి సభ్యులు రంధి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పలాసలో : నవ్యాంధ్రప్రదేశ్‌కు హోదా ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ మాట మరిచిందని, హోదా సాధనకు, విభజన హామీలు అమలుకు అన్ని పార్టీలూ, ప్రజా సంఘాలు కలిసి సమష్టిగా పోరాటాలు చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చాపర సుందర్‌లాల్ అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక హోదా సాధన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా మన హక్కు- ప్యాకేజీతో మోసపోవద్దు అనే నినాదంతో మూడు రోజులు కొనసాగే నిరహార దీక్షలో పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి ప్రత్యేక రైలులో వెళ్లిన వైసీపీ కార్యకర్తలు

ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవని లాంటి దని, అది సాధించేవరకు వై.ఎస్.జగన్ నిరంతరం పోరాటం చేస్తారని దానిలో భాగంగా ఈనెల 6వ తేదీన ఢిల్లీలో ధర్నా చేయనున్నామని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కొలుసు పార్థసారథి తెలిపారు. చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి విజయవాడ నుండి ఢిల్లీకి ప్రత్యేక రైలు బయలుదేరింది. పార్థసారథి ఈ రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం పార్లమెంట్ ఆఖరి సమావేశాలు రెండవ విడత జరుగుతుండటంతో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి ఢిల్లీలో ధర్నా చేయబోతున్నామన్నారు. విజయవాడ నుండి ప్రత్యేక రైలులో వెయ్యి మందికి పైగా వైసీపీ కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. వీరు తిరిగి 7వ తేదీ సాయంత్రం వస్తారని పార్థసారథి వివరించారు.



హైకోర్టు కోసం

జాతీయ రహదారి దిగ్బంధం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ / అనంతపురం : రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగలక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి బాబు సాహెబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా నాగలక్ష్మీదేవి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం మేరకు రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్నారు. కోస్తాలోనే అభివృద్ధిని కేంద్రీకరించడం తగదన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాలు మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకుని రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని, లేదంటే భవిష్యత్తులో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. చంద్రబాబు నాయుడు డౌన్ డౌన్, వెంటనే రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని ప్లకార్డులతో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంటవరకు జాతీయ రహదారిని దిగ్బంధించడంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు శ్రీవత్స, ఓంకార్, జయరాజు, రవీంద్రనాథ్ రెడ్డి, రంగరవి కుమార్, సుమ, కృష్ణానాయక్, ఈరన్న, దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాములు గౌడ్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకులు శ్రీరాములు, ఐద్వా నాయకులు అలివేలమ్మ, ప్రజా సంఘాల నాయకులు ధనుంజయుడు, బలరాము, సీపీఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, నిర్మలమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హైకోర్టు రాయలసీమ హక్కు : సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్

అనంతపురంలో హైకోర్టు ఏర్పాటుచేయడం రాయలసీమ హక్కని జిల్లా సీపీఐ కార్యదర్శి డి.జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 44వ జాతీయ రహదారిని న్యాయవాదులు దిగ్బంధం చేయగా జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి జాఫర్ తదితరులు వారికి మద్దతు తెలిపారు. వీరందరినీ నాల్గవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి న్యాయవాదులు చేస్తున్న సమ్మెకు స్పందించకపోగా ఆందోళనలను అణగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనకు 9టీఎంసీలు

(మొదటిపేజీ తరువాయి)

64:36 నిష్పత్తిలో నీరు వినియోగించుకోవాలని బోర్డు సూచించింది. ఇప్పటికే తన వాటాకు మించి అదనంగా కృష్ణా జలాలు వాడుకున్న ఏపీ నాగార్జునసాగర్ కనీస నీటిమట్టం కన్నా దిగువ నుండి నీటిని తరలించుకుపోయేందుకు చేసిన ప్రయత్నాలను తెలంగాణ భగ్నం చేసింది. ఏపీ అవసరాల కోసం తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగించబోమని టీఎస్ స్పష్టం చేసింది. మార్చి 20 వరకు సాగర్ మట్టం 520 అడుగులు ఉండేందుకు రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. మార్చి చివరికి 515 అడుగుల నీటిమట్టం ఉండేలా ఒప్పందం కుదిరింది. ఇందుకుగాను శ్రీశైలం నుండి కృష్ణా జలాలను సాగర్‌కు తరలించేందుకు ఏపీ అంగీకరించింది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలకు సంబంధించి మళ్లీ ఉత్తర్వులు జారీ చేయాలని త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకున్నది. సాగర్ కనీస నీటిమట్టం తగ్గిపోతే గతేడాది తెలంగాణ ప్రజల తాగునీటి అవసరాలకు నీళ్లందించలేక ఇబ్బందులు పడిన విషయాన్ని తెలంగాణ గుర్తు చేసింది. ఈసారి అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రత్యామ్నాయంగా శ్రీశైలం నీరు విడుదల చేయాలని టీఎస్ కోరింది. వచ్చే ఆగస్టు వరకు తెలంగాణకు 46 టీఎంసీల అవసరం ఉన్నట్లు సమావేశంలో టీఎస్ అధికారులు తెలిపారు. ప్రస్తుతం రబీ పంటకు సాగునీటిని అందించవలసి ఉందని వివరించారు. మార్చి తరువాత సాగునీటి అవసరాల కోసం మరోసారి భేటీ కావాలని కృష్ణా యాజమాన్య బోర్డు నిర్ణయించింది. సోమ, మంగళవారాల్లో మరోసారి సమావేశం కానుంది. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల నుండి మరో 30.38 టీఎంసీల నీరు విడుదల చేయాలంటూ ఏపీ జలవనరులశాఖ ఈఎన్సీ వెంకటేశ్వరరావు కృష్ణాబోర్డుకు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఏపీలో పంటలు ఎండుతున్నాయని, వాటిని కాపాడుకునేందుకు నీటిని కేటాయించాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కృష్ణాజలాల వినియోగంపై గతనెల 8న నిర్వహించిన బోర్డు సమావేశంలో ఏపీ 60 టీఎంసీలు, తెలంగాణ 50 టీఎంసీలు వినియోగించుకునేందుకు ఒప్పందం కుదిరింది. ఒప్పందం ప్రకారం ఏపీకి 60 టీఎంసీలు తరలించాల్సి ఉండగా... మంగళవారం నాటికి 62.33 టీఎంసీలు తరలించినట్లు గుర్తించారు. దీనిపై బోర్డుకు తెలంగాణ ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేయడంతో సాగర్ కుడికాల్వ నుంచి రెండువేల క్యూసెక్కులను నిలిపివేశారు.

5న చర్చలకు ఢిల్లీ రండి..

(మొదటిపేజీ తరువాయి)

నెరవేర్చకపోవటం, ప్రత్యేక హోదా ఇవ్వకపోవటం, ఏపీపై నిందలు వేయటం సరికాదని అమిత్‌షా వద్ద చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారని, బీజేపీ రాష్ట్ర స్థాయి నాయకులు వ్యవహారాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలిసింది. కాగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తొలి విడత చివరి వారం రోజులు కూడా ఎలాంటి చర్చలకు నోచుకోలేదు. మార్చి 5 నుంచి ఏప్రిల్ 6 వరకు సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సమావేశాలకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున భాగస్వామ్య పక్షం టీడీపీని ప్రసన్నం చేసుకునేందుకు బీజేపీ ఈ రకమైన ఎత్తుగడ అవలంబి స్తోందని రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది. ఈ సమావేశాల్లో కేంద్రం నుంచి సరైన స్పందన రాకపోతే ఎన్‌డీఏ నుంచి కూడా బయటకు రావాలనే ఆలోచనలో టీడీపీ ఉన్నట్లు తెలిసింది. ఏప్రిల్ తొలి వారంలో తమ పదవులకు రాజీనామా చేయాలని వైసీపీ ఎంపీలు కూడా నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యం లోనే కేంద్రం నుంచి ఊలోగానే ఏదైనా ఆశాజనకమైన ప్రకటన వస్తుందా లేక బీజేపీ, టీడీపీ మధ్య ప్రత్యక్ష పోరు ప్రారంభం కానున్నదా అనేది తేలిపోనున్నది.

ఈ సారి భారీ బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరంలో ఇప్పటికే దాదాపు 17వేల కోట్ల మేర అప్పులకు వెళ్ళినట్లు అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి భారీ బడ్జెట్‌కి రూపకల్పన చేసింది. ప్రజల్లో 80శాతం సంతృప్తి లక్ష్యమని పదే పదే ముఖ్యమంత్రి చెబుతుండడంతో దానికనుగుణంగా ఆర్థికశాఖ సంక్షేమ పథకాల కేటాయింపులకు ప్రాధాన్యత కల్పించింది. ఇటీవల ప్రభుత్వం కులాల వారీగా అనేక ఫెడరేషన్లు ఏర్పాటు చేసింది. వీటికి కూడా వారి అవసరాలకనుగుణంగా కేటాయింపులు పెంచినట్లు తెల్సింది. శాఖల వారీగా వచ్చిన డిమాండ్లను బట్టి బడ్జెట్ రూ.2లక్షల 2వేల కోట్లకు చేరనుండగా, ఇంత పెద్ద భారీ మొత్తాన్ని భరించే స్థితిలేక తగ్గింపుపై సుదీర్ఘ కసరత్తు నిర్వహించారు. చివరకు లక్షా 80వేల కోట్లకు బడ్జెట్ కుదించినట్లు సమాచారం. గృహ నిర్మాణ పథకానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ మరోపక్క యువతను ఆకర్షించేలా బడ్జెట్‌ను తీర్చిదిద్దారు. గతంలో 9వ తరగతి బాలికలకు బడికొస్తా పథకం కింద సైకిళ్ళు పంపిణీ చేయగా, ఇకపై 8వ తరగతి విద్యార్థినులకు కూడా ఇవ్వనున్నారు. అలాగే గిరిజన మహిళల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతినెలా రూ.500 విలువైన న్యూట్రిషన్ కిట్లను అందజేస్తారు. మధ్యాహ్న భోజన పథకంలో ఇప్పటివరకు ఇస్తున్న 3 కోడిగుడ్లను 6కి పెంచుతారు. ఈపథకాన్ని ఇంటర్ విద్యార్థులకూ వర్తింపజేస్తారు. గతంలో వృత్తి కళాకారులను ప్రోత్సహిం చేందుకు చంద్రబాబు అమలు చేసిన ఆదరణ పథకాన్ని మళ్ళీ పునరుద్ధరించను న్నారు. గిట్టుబాటు ధరలేక నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక ఫండ్ ను కేటాయించనుంది. కాపు, బ్రాహ్మణ, నాయీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర కార్పోరేషన్లన్నింటికీ బడ్జెట్‌ను దాదాపు రెట్టింపు చేయనున్నారు. నిరుద్యోగ భృతి అమలు హామీ గత నాలుగేళ్ళుగా అమలుకు నోచుకోనందున, ఈసారి దీనికి ప్రాధాన్యం నివ్వాలని నిర్ణయించారు. అలాగే రాజధానిలో మౌలిక వసతుల కల్పన, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తికి అవసరమైన నిధులను సమకూర్చనున్నారు. మొత్తానికి ఈనెల 8వ తేదీ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ప్రవేశపెట్టనున్న బడ్జెట్ రాష్ట్ర చరిత్రలో భారీ బడ్జెట్‌గా రికార్డులకెక్కనుంది.

నాయుని కృష్ణమూర్తికి వీడ్కోలు



విశాలాంధ్ర-చాదేపల్లి: కవి, రచయిత నాయుని కృష్ణమూర్తి భౌతికకాయానికి శుక్రవారం విజయవాడ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. నాయుని భౌతికకాయాన్ని పురవీధుల గుండా ఊరేగించారు. కవులు పమునేరు బాలాజీ, పేరసాని మోహన్, తాళం నాగరాజు, కుమ్మల రామకృష్ణ, మధురాంతకం నరేంద్ర, వి.ఆర్.రాసాని, రాజారామ్మోహన్ రావు, జొన్న విత్తుల శ్రీరామచంద్రమూర్తి, డాక్టర్ కృష్ణవేణి, వన్నపాటి, రాజి, కాంతక్క, సుంకోజి దేవేంద్రా చారి, కొమ్మనూరు రమేష్‌బాబు, పలాంకుశ నాగరాజు, ఆచార్య కుమ్మల రామకృష్ణ, రాష్ట్ర మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రమణ్యం, పీలేరు మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి, పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాదిరాజు వెంకటరమణరాజు, మహిళా నాయకురాలు అనీషారెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు గుర్రాల రామకృష్ణారెడ్డి, నాయుని కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు నాయుని అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

కరెంటోళ్ల సమస్యలు పరిష్కరించకుంటే

ఆందోళన ఉధృతం

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు
- విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు మద్దతు



విశాలాంధ్ర-యడ్రగుంట్ల: కరెంటోళ్ల సమస్యలు పరిష్కరించ కుండా సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తే ఏఐటీయూసీతోపాటు సీఐటీయూ, ఇతర రాజకీయ పార్టీలను కలుపుకుని ఆందోళన తీవ్రతరం చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు ఘాటుగా హెచ్చరించారు. జేఏసీ ఆధ్వర్యంలో ఆర్‌టీపీపీలో జరుగుతున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ శుక్రవారం శిబిరం వద్ద కార్మికులను ఉద్దేశించి ఓబులేసు ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 24,500 మంది కాంట్రాక్టు కార్మికులు ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలలో పని చేస్తున్నారని, న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 2 నెలలుగా ప్రయత్నిస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వివిధ రూపాలలో నిరసనలు తెలియజేస్తున్నా అటు యాజమాన్యం, ఇటు ప్రభుత్వం గానీ చర్చలు జరపకపోగా కమిటీల ఏర్పాటు పేరుతో కాలయాపన చేయడం దురదృష్టకరమని తెలిపారు. ఆర్‌టీపీపీలో కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంలో పరిశ్రమ డైరెక్టర్ సుందర్ సింగ్ అక్కడే ఉన్నప్పటికీ సమస్యలు అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవన్నారు. ఆర్‌టీపీపీకి ఉత్తమంలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ వస్తున్నాయంటే అది కాంట్రాక్టు కార్మికుల శ్రమ కాదంటారా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రస్థాయిలో జరుగుతున్నా చర్చలకు ఆహ్వానించకపోవడం కార్మికులను ఆగ్రహానికి గురి చేస్తోందన్నారు. పర్మినెంట్ కార్మికులు కూడా కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మెకు సహకరించాలని ఆయన కోరారు. సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు పోలీసులను ఉపయోగించుకోవడం నీచమైన చర్య అన్నారు. డైరెక్టర్ సుందర్ సింగ్ సమస్యల పరిష్కారానికి చొరవ చూపకుండా అధికారులు, కాంట్రాక్టర్ల ద్వారా కార్మికులను బెదిరించడం దారుణమన్నారు. కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఈ నెల 7న విద్యుత్ సౌధను ముట్టడిస్తామన్నారు. కార్మికులను బెదిరిస్తే తీవ్ర స్థాయిలో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

కార్మికునికి గుండెపోటు : పరిశ్రమ డైరెక్టర్ సుందర్ సింగ్, వెల్ఫేర్ ఆఫీసర్ తిరుమల రావుతో పాటు చీఫ్ ఇంజనీర్ తదితరులు సమ్మెను విరమించాలని కార్మికులపై ఒత్తిడి తేవడంతో పరిశ్రమలో పని చేసే చౌదూరు గ్రామానికి చెందిన కార్మికుడు వెంకటేశ్వర్ రెడ్డి తీవ్ర గుండెపోటుకు గురయ్యారు. దీంతో తోటి కార్మికులు హుటాహుటిన ప్రొద్దుటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దస్తగిరి,రాము, సీపీఐ సీనియర్ నాయకుడు ఎం.వి.సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు ఓబుల్ రెడ్డి, చాంద్ బాషా తదితరులు ఆస్పత్రికి చేరుకుని కార్మికుని ఆరోగ్య స్థితిగతులపై వైద్యులతో చర్చించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఆర్‌టీపీపీ అధికారుల తీరుపట్ల కార్మిక సంఘాల నాయకులతో పాటు జిల్లాకు చెందిన పరిశ్రమలకు చెందిన కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వ్యూహ రచనలో బీజేపీ


- విశాఖలో కీలక సమావేశం నేడు
- పార్లమెంట్‌లో టీడీపీ వైఖరిని బట్టి నిర్ణయం
- ఇది సాధారణ సమావేశమేనన్న హరిబాబు

విశాలాంధ్రబ్యూరో - అమరావతి : ఈ నెల ఐదో తేదీ నుంచి పార్లమెంట్ రెండో దశ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యూహ రచనపై టీడీపీ మిత్రపక్షం బీజేపీ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగానే బీజేపీ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, పార్టీ ఇతర నాయకులు మూడో తేదీన విశాఖలో సమావేశం కానున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబు అధ్యక్షతన జరగనున్న సమావేశంలో అసెంబ్లీ, పార్లమెంట్‌లో వ్యవహరించాల్సిన తీరుపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలిసింది. పార్లమెంట్‌లో ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత మిత్రపక్షాలు టీడీపీ, బీజేపీ మధ్య పొరపొచ్చాలు తలె త్తాయి. నిన్నటి వరకు బీజేపీపై నేరుగా విమర్శలు చేయని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు శుక్రవారం జరిగిన పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో కార్నర్ చేశారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తుందంటూ విమర్శలు చేశారు. ఇప్పటి వరకు పార్టీ నాయకులు, పలువురు మంత్రులు బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అదే సమయంలో బీజేపీ నుంచి కూడా విమర్శలను తిప్పి కొట్టేందుకు కొందరు నేతలు ప్రయత్నిస్తున్నారు. అవసరమైతే అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని బీజేపీ శాసనసభ పక్ష నేత పి.విష్ణుకుమార్ రాజు సంచలన వ్యాఖ్యలు కూడా చేశారు. కాగా, ఐదో తేదీ నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంట్‌లో నిరసనను కొనసాగించాలని టీడీపీ నిర్ణయించడంతో, బీజేపీ వ్యూహ రచనకు కసరత్తు చేస్తోంది. అటు పార్లమెంట్‌లో, ఇటు అసెంబ్లీలో అనుసరించాల్సిన విధానంపై కూలంకషంగా చర్చించేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. బీజేపీ లేకపోతే టీడీపీ శూన్యమంటూ ఇటీవల రాష్ట్ర మంత్రి పి.మాణిక్యాలరావు వ్యాఖ్యలు చేశారు. దీంతో బీజేపీతో తెగతెంపులు చేసుకోవాలనే ఉద్దేశంలో టీడీపీ ఉంది. అయితే ఆ ప్రకటన టీడీపీ నుంచి వచ్చేంత వరకు వేచి చూడాలనే ధోరణితో బీజేపీ వ్యవహరిస్తోంది.

ఈ నేపథ్యంలో విశాఖలో శనివారం జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటరీ నేతల సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై విజయవాడలో తనను కలిసిన విలేకరులతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ, అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాలకు ముందు సభ్యులు భేటీ కావటం సాధారణమేనన్నారు. విశాఖలో మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఫంక్షన్ ఉందని, అక్కడకు అందరూ వస్తారని, అందుకే విశాఖలోనే సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కావాలనే టీడీపీతో మిత్ర పక్షంగానే ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. అయితే పార్లమెంట్‌లో టీడీపీ వైఖరిని బట్టి అసెంబ్లీలో అనుసరించాల్సిన విధానంపై బీజేపీ నిర్ణయం ఉంటుందని తెలిసింది.

ప్రత్యేక హోదా అంశం

చట్టంలో పెడితేనే ప్రయోజనం



విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: ఆంధ్ర ప్రదేశ్‌కు కల్పిస్తామన్న ప్రత్యేక హోదా అంశాన్ని ఏపీ పునర్విభజన చట్టం లో పెడితేనే ప్రయోజనం ఉంటుందని ప్రొఫెసర్, మాజీ ఎమ్మెల్సీ కె నాగేశ్వర్ అన్నారు. 'ప్రత్యేక హోదా - ఆంధ్రుల హక్కు - రాష్ట్ర విభజన హామీలు' అంశంపై శుక్రవారం స్థానిక సిద్ధార్థ ఆడిటోరియంలో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన నాగేశ్వర్ మాట్లాడుతూ హోదాపై ప్రకటన చేసిన సమయంలో అధికార రాజకీయపార్టీలు దీనిని చట్టంలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించకపోవడం వెనుక ఏదో నాటకం దాగి ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదాను కల్పించినట్లయితే పన్నుల రాయితీల కారణంగా అనేక పరిశ్రమలు వస్తాయన్నారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కేంద్ర పథకాలపై 90 శాతం నిధులను కేంద్రమే భరించాలన్నారు. అన్ని రకాలుగా ఇబ్బందుల్లో ఉన్న ఏపీకి ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వకూడదో ప్రధాని నరేంద్రమోదీతోపాటు బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని ఆయన సవాలు విసిరారు. అన్నీ ఇచ్చామని చెబుతున్న బీజేపీ అడిగిన వాటిని ఎందుకు ఇవ్వలేదో వివరణ ఇవ్వాలన్నారు. రాజధాని అమరావతి, విశాఖ మెట్రోకు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం చెప్పడం దారుణమన్నారు. నిధులను ఎగ్గొట్టేందుకే ఈ విధమైన నాటకాలాడుతున్నారని ఆయన విమర్శించారు. ఒడిశాలో సీట్లు గెలవాలి కనుకే విశాఖకు రైల్వేజోన్ ఇవ్వడంలేదన్నారు. అన్ని గొంతులు హోదాపైనే మాట్లాడితే కేంద్రం తప్పకుండా దిగొచ్చే అవకాశముందని నాగేశ్వర్ స్పష్టం చేశారు.



పనికిరాని ప్రతిపాదనలు

హైదరాబాద్: ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) బ్యాడ్మింటన్‌లో కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ఇవేమీ అర్థం కాకుండా ఉన్నాయని, పైగా అవి అనవసరమైనవి అంటూ పలువురు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఈ నిర్ణయాలపై మండిపడ్డ భారత స్టార్ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్‌కు మద్దతుగా బ్యాడ్మింటన్ ప్లేయర్ హెచ్ఎస్ ప్రణయ్ నిలిచాడు. తనకు ఏ మాత్రం సంతృప్తికరంగా లేదని అభిప్రాయపడ్డాడు. దీని ద్వారా లాభపడే వాళ్ల కంటే నష్టపోయే వాళ్లే ఎక్కువ అని పేర్కొన్నాడు. ఫిట్‌నెస్ లేని వాళ్లకు కూడా సునాయాసంగా గెలుపును తెచ్చి పెట్టేలా ఉన్నాయంటూ వ్యాఖ్యానించాడు.

ఇవీ ప్రతిపాదనలు...

బ్యాడ్మింటన్‌లో స్కోరింగ్ విధానాన్ని మార్చడం, మ్యాచ్ సందర్భంగా కోర్టులో కోచింగ్ సమయాన్ని తగ్గించడం వంటి ప్రతిపాదిత కొత్త విధానాలపై స్టార్ షట్లర్ హెచ్ఎస్. ప్రణయ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ మార్పుల వల్ల బ్యాడ్మింటన్

గోపీచంద్‌కు ప్రణయ్ మద్దతు

వాణిజ్య విలువను పెంచాలనే లక్ష్యం నెరవేరదని అతనన్నాడు.

గ్యాప్ ఉండాల్సిందే

మ్యాచ్‌లో 11 పాయింట్ల తర్వాత, ప్రతి గేమ్ తర్వాత ఉండే కోర్టు కోచింగ్ సమయాన్ని తగ్గించాలని ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బీడబ్ల్యూఎఫ్) కౌన్సిల్ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అంతే కాకుండా మ్యాచ్‌లో... పాయింట్ల మధ్య, సర్వీస్ చేసేందుకు, రాకెట్‌ను పరిశీలించుకునే సమయాన్ని కూడా తగ్గించాలని ఆ ప్రతిపాదనల్లో పేర్కొంది.

ఊపిరి తీసుకోవడం కూడా కష్టం

బ్యాడ్మింటన్ చాలా వేగవంతమైన క్రీడ. మ్యాచ్‌లో ఆటగాడికి తగినంత సమయం లేకపోతే ఊపిరి తీసుకోవడం కూడా కష్టం అవుతుంది. అంతేకాకుండా చెమటను తుడుచుకోవడానికి, కోర్టు బయటకు వెళ్లి నీళ్లు తాగడానికి కూడా అవకాశం లేకుండా పోతుంది. మన గురించి పూర్తిగా తెలిసిన కోచ్ మన పక్కన ఉండి చెప్పడం అవసరం. ఈ కొత్త విధానాలన్నీ ఆటగాళ్లకు వ్యతిరేకంగా ఉన్నాయని ప్రణయ్ తెలిపాడు.

ఐదు గేమ్‌ల మ్యాచ్ ఆడించాలని

ప్రస్తుతం ఉన్న.. 21 పాయింట్ల మూడు గేమ్‌ల విధానాన్ని మార్చి 11 పాయింట్ల చొప్పున ఐదు గేమ్‌ల మ్యాచ్ ఆడించాలని బీడబ్ల్యూఎఫ్ ఆలోచిస్తోంది. స్కోర్ల విధానంలో మార్పు వల్ల ఫిట్‌గా లేని ఆటగాళ్లకు లాభం చేకూరే అవకాశం ఉందని ప్రణయ్ అన్నాడు.

శారీరకంగా ఫిట్‌గా లేని ఆటగాళ్లు

నేను దీన్ని వ్యతిరేకిస్తున్నా. ఎందుకంటే 21 పాయింట్ల గేమ్ విసుగు లేనప్పుడు మార్పులు చేయడం ఎందుకు? శారీరకంగా ఫిట్‌గా లేని ఆటగాళ్లు కొత్త విధానం ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంది. ఈ మార్పు వల్ల వచ్చే కొన్నేళ్లలో ఇప్పటివరకూ టాప్ 30 స్థానాల్లో లేని ఆటగాళ్లు అనూహ్యంగా ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని అనుకుంటున్నా.

అదరగు పెంచేలా చూడాలి

ఐదు గంటల పాటు సుదీర్ఘంగా సాగే టెస్టు మ్యాచ్ అభిమానులను అలరించినపుడు.. కేవలం 90 నిమిషాల్లో ముగిసే బ్యాడ్మింటన్ మ్యాచ్‌ను ఎందుకు చూడరు. విధానాలు, నియమాలు మార్చడం కాదు. ఆట పట్ల ఆదరణ పెంచేలా చూడాలి" అని ప్రణయ్ వివరించాడు. కాలికి ఫ్రాక్చర్ కారణంగా ఈ సీజన్‌లో ప్రణయ్ చాలా మ్యాచ్‌లు ఆడలేదు. ఫిబ్రవరి మొంట్లో చికిత్స చేయించుకున్న ప్రణయ్... మార్చి 14న ఆరంభమయ్యే ఆల్ ఇంగ్లాండ్ టోర్నీ కోసం సాధన మొదలెట్టాడు.



అరుణారెడ్డికి సన్మానం

హైదరాబాద్: ప్రపంచకప్ జిమ్నాస్టిక్స్‌లో పతకం సాధించి చరిత్ర సృష్టించిన తెలుగమ్మాయి బుద్దా అరుణ రెడ్డిపై ప్రశంసల జల్లు కురుస్తోంది. తాజాగా ఒలింపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (ఓఏటీ) అధ్యక్షుడు ప్రొఫెసర్ కె. రంగారావు, తెలంగాణ జిమ్నాస్టిక్స్ సంఘం కార్యదర్శి కె.మహేశ్వర్ ఆమెను అభినందించారు. న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఆమెను కలిసి సత్కరించారు. ప్రపంచకప్‌లో పతకాన్ని సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా గుర్తింపు పొందిన అరుణను చూసి దేశం ఎంతో గర్విస్తోందని రంగారావు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

లంకకు మరో షాక్



న్యూఢిల్లీ: భారత్, బంగ్లాదేశ్, శ్రీలంక మధ్య శ్రీలంకలో జరగనున్న నిదాస్ ట్రోఫీకి ముందు శ్రీలంకకు మరో భారీ షాక్ తగిలింది. ఇప్పటికే గాయాల కారణంగా ఆల్ రౌండర్ ఏంజిలో మ్యాథ్యూస్, అసెలా గుణరత్నే జట్టుకు దూరమైన విషయం తెలిసిందే. తాజాగా జట్టు కీపర్ నిరోషన్ డిక్‌వెలా జట్టుకు దూరమయ్యాడు. ఈ నెల 7నుంచి ఈ ట్రైసిరీస్ ప్రారంభం కానుంది. శ్రీలంక 70 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఈ సిరీస్ నిర్వహిస్తున్నారు. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. అయితే డిక్‌వెలాని జట్టు నుంచి తప్పించడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

అందుకే.. రైనా రీఎంట్రీ..!



న్యూఢిల్లీ: భారత క్రికెట్‌లో సురేశ్ రైనాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బ్యాట్‌తో మెరుపులు మెరిపించే సత్తాతో పాటు అవసరమైన సందర్భాల్లో పార్ట్ టైమ్ స్పిన్నర్‌గా అవతారమెత్తి వికెట్లను సాధించే ఆటగాడు రైనా. దాంతో పాటు చురుకైన ఫీల్డర్ కూడా. మెరుపు ఫీల్డింగ్‌తో అనేక అద్భుతమైన క్యాచ్‌లను అందుకుని మ్యాచ్‌ను టర్న్ చేసిన ఘనతలు ఎన్నో. మరోవైపు రెండు వన్డే ప్రపంచకప్‌లు ఆడిన అనుభవం ఉన్న ఆటగాడు సురేశ్ రైనా. దశాబ్ద కాలంలో ఎన్నో అవార్డులు, మరెన్నో మైలురాళ్లను రైనా సాధించాడు. కొన్నాళ్లుగా జట్టుకు దూరంగా ఉన్న రైనా.. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన ట్వంటీ 20 సిరీస్‌లో రాణించి మిగతా యువ క్రికెటర్లకు సవాల్ విసిరాడు. టీమిండియా క్రికెట్‌లో ఒకప్పుడు వెలుగు వెలిగిన ఆల్‌రౌండర్ సురేశ్ రైనా. ప్రస్తుతం జట్టులో స్థానం కోసం పోరాటం చేస్తున్నాడు. ఇతని దృష్టి మొత్తం 2019 ప్రపంచకప్‌పైనే ఉంది. అప్పటికి భారత వన్డే జట్టులో చోటు దక్కించుకోవాలనేది అతని లక్ష్యం. ఆ క్రమంలోనే సఫారీలతో టీ20 సిరీస్‌లో రైనా తన మార్కు ఆటను చూపెట్టాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో 15, 31, 43 స్కోర్లు సాధించాడు. అంతేకాదు భారత జట్టు టీ 20 సిరీస్‌ను గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు శ్రీలంకలో జరిగే ముక్కోణపు సిరీస్‌లో రాణించి తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకునే పనిలో పడ్డాడు. ఆ సిరీస్‌లో రైనా కొన్ని భారీ ఇన్నింగ్స్‌లు ఆడితే అతని స్థానానికి ఢోకా ఉండకపోవచ్చు.

ఒక 'స్పెషల్' బ్యాట్స్‌మన్..

రైనా కచ్చితంగా ఒక స్పెషలిస్టు బ్యాట్స్‌మన్ అనడంలో సందేహం లేదు. టీ 20ల్లో సెంచరీ చేసిన మూడో బ్యాట్స్‌మన్ రైనా కాగా, టీ 20 వరల్డ్ కప్‌లో శతకం సాధించిన మొదటి క్రికెటర్ కూడా. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన మొదటి భారత ఆటగాడు కూడా రైనానే. ఇక వన్డే, టీ20 ప్రపంచకప్‌లలో సెంచరీలు చేసిన తొలి టీమిండియా క్రికెటర్ ఘనత రైనా సొంతం. ఇవన్నీ రైనా తిరిగి జట్టులో చోటు దక్కించుకోవడానికి ఉపయోగపడ్డాయనే చెప్పాలి.

రైనా పునరాగమనం అందుకే?

భారత జట్టులో రిజర్వ్ బెంచ్ సత్తా బలంగా ఉన్నప్పటికీ రైనాకు మరో అవకాశం ఇవ్వడానికి కారణం మాత్రం వచ్చే వరల్డ్ కప్‌కు ముందుగా చేసిన ప్రయోగంగానే కనబడుతోంది. సఫారీలతో సిరీస్‌లో రైనా మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. అయితే రైనా రీ ఎంట్రీకి ముందు కోహ్లినే ఈ స్థానంలో బరిలోకి దిగేవాడు. అయితే రైనాను మూడో స్థానంలో బరిలోకి దింపి, కోహ్లి నాల్గో స్థానంలో బ్యాటింగ్‌కు వస్తే మన బ్యాటింగ్ విభాగం మరింత బలోపేతమవుతుందనేది టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచన. కొంతకాలంగా నాల్గో స్థానంలో టీమిండియా కొన్ని సమస్యలను ఎదుర్కొంటుంది. ప్రధానంగా ఈ స్థానంలో అజింక్యా రహానే, మనీష్ పాండేలతో పాటు పలువురు ఆటగాళ్లను పరీక్షించినా పెద్దగా ఫలితం కనిపించలేదు. ఆ క్రమంలోనే రైనా పునరాగమనం ఈజీ అయ్యింది. మూడో స్థానంలో రైనా బ్యాటింగ్‌కు వస్తే, నాల్గో స్థానంలో పరుగుల మెషీన్ కోహ్లి ఉండనే ఉన్నాడు. ఈ రెండు స్థానాలను పటిష్టం చేస్తే ఏడో స్థానం వరకూ మన బ్యాటింగ్‌కు ఢోకా ఉండదు. ఇక ఐదో స్థానంలో కూడా రైనా బ్యాటింగ్ అతికినట్లు సరిపోతుంది. ఇక్కడ కూడా భారత బ్యాటింగ్‌లో కొద్దిపాటి వైఫల్యం కనబడుతోంది. ఆ నేపథ్యంలో వరల్డ్ కప్ నాటికి రైనాను ప్రయోగిద్దామనే కారణంతో అతనికి జాతీయ జట్టులో మరోసారి చోటు కల్పించారనేది కాద నలేని వాస్తవం. మరి ఈ ప్రయోగంలో రైనా సక్సెస్ అవుతాడా..లేదా అనేది మరికొన్ని మ్యాచ్‌ల్లో స్పష్టత వస్తుంది. ఈ క్రమంలోనే శ్రీలంకలో జరిగే ముక్కోణపు టీ 20 సిరీస్ రైనా ఒక సవాల్. ఇక్కడ రాణిస్తే వన్డే జట్టులోకి రావాలన్న రైనా ఆకాంక్ష నెరవేరడమూ ఖాయమే. ఆల్ ది బెస్ట్ టూ రైనా.



లేటు వయసులో.. లేటెస్ట్ రికార్డు

క్వీన్స్‌లాండ్: వచ్చే నెలలో వందో వసంతంలోకి అడుగుపెడుతున్న ఆస్ట్రేలియాకు చెందిన స్విమ్మర్ జార్జ్ కారోన్స్(99) వరల్డ్ రికార్డు సృష్టించాడు. 50 మీటర్ల ఫ్రీ స్టైయిల్ ఈవెంట్‌ను కారోన్స్ 56.12 సెకండ్లలో పూర్తి చేసి సరికొత్త రికార్డును నెలకొల్పాడు. తన వయసు గ్రూప్‌కు చెందిన వారితో జరిగిన పోరులో కారోన్స్ ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. కామన్వెల్త్ గేమ్స్ స్విమ్మింగ్ ట్రయల్‌లో భాగంగా ఇక్కడ గోల్డ్ కోస్ట్‌లో జరిగిన పోటీల్లో కారోన్స్ అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డు బ్రిటిష్ స్విమ్మర్ జాన్ హారిసన్ పేరిట ఉండేది. 2014లో 50 మీటర్ల ఫ్రీ స్టైయిల్‌ను హారిసన్ 1.31. 19 సెకండ్లలో పూర్తి చేయగా, తాజాగా దాన్ని కారోన్స్ సవరించాడు. ఏప్రిల్ నెలలో కారోన్స్ వంద ఏట అడుగుపెట్టబోతున్నాడు.

ముక్కోణపు టోర్నీ షెడ్యూలులో మార్పులు



ముంబై: భారత్-ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య ఈ నెలలో జరగనున్న ముక్కోణపు టోర్నీ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకోనున్నట్లు సమాచారం. అదేంటి ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు భారత్ ఎప్పుడు వస్తున్నాయి... ముక్కోణపు టోర్నీ గురించి వినలేదు అనుకుంటున్నారా. ఈ ముక్కోణపు టోర్నీ కోహ్లి సేనది కాదు మిథాలీ రాజ్ సేనది. షెడ్యూల్ ప్రకారం మార్చి 22 నుంచి ఏప్రిల్ 3 వరకు భారత్-ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య ముక్కోణపు టీ20 సిరీస్ జరగాల్సి ఉంది. ఐతే ఈనెల 31తో మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేసే స్టార్ స్పోర్ట్స్‌తో బీసీసీఐ ఒప్పందం ముగియనుంది. దీంతో ఈ ముక్కోణపు టోర్నీని కొత్త ముందుకు జరపాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం. ఈ సిరీస్ కంటే ముందు భారత్-ఆస్ట్రేలియా మధ్య మార్చి 12 నుంచి మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ముక్కోణపు సిరీస్ అనంతరం భారత్-ఇంగ్లండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఇప్పుడు ఏ సిరీస్ షెడ్యూల్‌లో మార్పులు చేస్తారో తెలియాలంటే మాత్రం వేచి ఉండాల్సిందే. ఫిబ్రవరిలో భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయలేదు. దీంతో పలువురు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో ఇక నుంచి మహిళల మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయాలన్న యోచనలో ఉంది బీసీసీఐ. అందుకే ఈ మార్పులు. 2018 ఏప్రిల్ 1 నుంచి ఐదేళ్లకు అంటే 2023 మార్చి 31 వరకు ప్రసార హక్కుల కోసం ఇప్పటికే బీసీసీఐ టెండర్లు పిలిచింది.

అది మార్కెట్లో దొరికేది కాదు



న్యూఢిల్లీ: భారత్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనికి ప్రధాన కోచ్ రవిశాస్త్రి మరోసారి మద్దతుగా నిలిచాడు. ఒక ఆటగాడిగా, ఒక కెప్టెన్‌గా, ఒక వికెట్ కీపర్‌గా ఎంతో అనుభవం ఉన్న ధోనిలో ఇంకా ఎంతో అసాధారణ ప్రతిభ దాగి ఉందని రవిశాస్త్రి కితాబిచ్చాడు. ఈ క్రమంలోనే ధోని అనుభవం మార్కెట్‌లో దొరికే వస్తువు కాదంటూ తనదైన శైలిలో బదులిచ్చాడు. 'క్రికెట్ వరల్డ్‌కు దొరికిన ఒక గ్రేటెస్ట్ వన్డే ఆటగాడు ధోని. అంతేకాదు.. అరుదైన ఆటగాడు కూడా. ప్రస్తుతం ధోనిని ఫిట్‌నెస్ పరంగా చూస్తే ఎంతో ముందంజలో ఉన్నాడు. ఫైనల్ ఓవర్లలో మ్యాచ్‌ను ముగించి మంచి మ్యాచ్ ఫినిషర్‌గా ధోని గుర్తింపు తెచ్చుకున్నాడు. ధోనిలా మ్యాచ్‌ను ఫినిష్ చేసే ఆటగాళ్లు క్రికెట్ చరిత్రలో చాలా తక్కువనే చెప్పాలి. సాధారణంగా 5,6,7 స్థానాల్లో బ్యాటింగ్ దిగే ధోని ఆ స్థానాల్లో తన మార్కును ఆటను చూపెడుతునే ఉన్నాడు. అతని అనుభవానికి సబ్‌స్టిట్యూట్ లేదు. అతని అనుభవం భారత జట్టుకు చాలా విలువైనది. అది మార్కెట్‌లో దొరికే వస్తువు ఎంత మాత్రం కాదు' అని రవిశాస్త్రి తెలిపాడు.

గాల్‌బ్లాడర్‌లో 99 రాళ్లు..!



బెంగళూరు: కర్నాటకలోని తుమకూరు జిల్లా మర లూరుకు చెందిన 45 ఏళ్ల సల్మా ఇటీవల భోజనం చేసిన తర్వాత తీవ్ర కడుపు నొప్పితో బాధపడింది. తరచూ కడుపునొప్పి వస్తుండడంతో ఆమె పెద్దగా పట్టించుకోలేదు. అయితే నొప్పి మరింత తీవ్రం కావడంతో తట్టుకోలేక ఆసుపత్రిలో చేరింది. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె పొత్తికడుపులో వాపు వచ్చినట్లు గుర్తించారు. దీనికి తోడు ఆమె పదేళ్లుగా మధుమేహం, అధికరక్తపోటుతో బాధపడుతోందని వైద్యులు తెలుసుకున్నారు. మరిన్ని పరీక్షల నిమిత్తం స్కానింగ్ చేసిన వైద్యులు ఆమె పిత్తాశయం (గాల్‌బ్లాడర్)లో రాళ్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని తొలగించేందుకు శస్త్రచికిత్స నిర్వహించిన వైద్యులు ఆశ్చర్యపోయారు. ఆమె గాల్‌బ్లాడర్ నుంచి ఏకంగా 99 రాళ్లను వెలికి తీసినట్లు తుమకూరు జిల్లా ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రాళ్లను వెలికి తీసేందుకు మూడు గంటల పాటు నాన్‌స్టాప్‌గా ఆపరేషన్ చేసినట్లు వివరించారు. రోగుల్లో 10-15 రాళ్లు ఉండడం సహజమేనని, కానీ ఇన్ని రాళ్లు కనుగొనడం దేశంలోనే ఇది తొలిసారన్నారు.

రామేశ్వరంలో శ్రీదేవి అస్థికల నిమజ్జనం

ముంబై: కోట్లాది అభిమానులను దుఃఖసాగరంలో ముంచి సుదూరతీరాలకు పయనమైన నటి శ్రీదేవి అంత్యక్రియలు ముంబైలో అధికార లాంఛనాల మధ్య ముగిసిన సంగతి తెలిసిందే. శ్రీదేవి అస్థికలను సముద్రంలో కలిపేందుకు ఆమె భర్త బోనీ కపూర్ ఇతర కుటుంబసభ్యులతో కలిసి రామేశ్వరం వెళ్లేందుకు చెన్నై చేరుకున్నారు. అస్థికల నిమజ్జనం అనంతరం వెనువెంటనే వారు ముంబై బయలు దేరి వెళ్లారు. బోనీ కపూర్ బృందం ముంబై నుంచి చార్టర్డ్ విమా నంలో శుక్రవారం సాయంత్రం చెన్నై చేరు కున్నారు. అక్కడి నుంచి రామేశ్వరం వెళ్లి అస్థికలు నిమజ్జనం చేశారు. నదుల్లో మరణించిన వారి అస్థికలు కలపడం హిందూ సంప్రదా యంలో భాగం. పవిత్రస్థలాల్లో కర్మకాండలు ఆచరించిన అనంతరం పవిత్ర నదుల్లో అస్థికలు నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అనితర సాధ్యమైన తన నటనతో అశేష అభిమానులను సంపాదించుకున్న శ్రీదేవి మేనల్లుడి వివాహానికి హాజరై దుబాయ్ హోటల్‌లో ఫిబ్రవరి 24న ప్రమాదవశాత్తూ బాత్‌టబ్‌లో మునిగి మరణించారు. ఆమె మృతిపై పలు సందేహాలు వ్యక్తమైనా వాటికి తెరదించుతూ కేసును క్లోజ్ చేస్తున్నట్లు దుబాయ్ ప్రాసిక్యూషన్ ప్రకటించింది.

ఫిఫా వరల్డ్ కప్-2018

స్టేడియాల్లోకి మాదకద్రవ్యాలు



న్యూఢిల్లీ: ఫిఫా వరల్డ్ కప్‌కు హాజరయ్యే అభిమానులకు రష్యా శుభవార్తను ప్రకటించింది. 2018లో రష్యా ఆతిథ్యమిస్తోన్న ఫిఫా వరల్డ్ కప్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లకు హాజరయ్యే అభిమానులు తమ వెంట కొకైన్, గంజాయి, హెరాయిన్ తెచ్చుకునేందుకు వీలు కల్పించింది. అయితే ఇందుకు సంబంధించి పూర్తి మెడికల్ డాక్యుమెంట్లు ఉండాలనే నిబంధన విధించింది. బెలారస్, కజకిస్తాన్, రష్యా దేశాలు కలిగి ఉన్న మాస్కోకు చెందిన యురాసిన్ ఎకనమిక్ యూనియన్ (ఈఏఈయు) కమిటీ మెడికల్ డాక్యుమెంట్స్ లేకుండా ఫిఫా వరల్డ్ కప్‌కు నిషేధం విధించిన నార్కోటిక్, సైకోట్రోపిక్ డ్రగ్స్‌ను అనుమతించేది లేదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్‌లకు హాజరయ్యే విదేశీయులు మాత్రం సరైన పేపర్ ప్రిస్క్రిప్షన్‌తో తమ వెంట కొకైన్, గంజాయి, హెరాయిన్ లాంటి వస్తువులను తీసుకొచ్చుకోవచ్చని రష్యా నేతృత్వంలోని యూనియన్ సభ్య దేశాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధనల్ని విదేశీయులు తప్పక పాటించాల్సిందేనని పేర్కొంది. ఈ ఏడాది జూన్-జూలైలో జరిగే ఫిఫా వరల్డ్ కప్‌కు రష్యా ఆతిథ్యమిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పూర్తి ఏర్పాట్లను రష్యా సిద్ధం చేసింది. ఫిఫా వరల్డ్ కప్ మ్యాచ్‌లను వీక్షించడానికి వచ్చే అభిమానులు తమ వెంట నార్కోటిక్, సైకోట్రోపిక్ డ్రగ్స్‌ను తమ వెంట తెచ్చుకునేలా ఫిఫా నిబంధనలు అనుమతిస్తాయి. వీటికి సంబంధించి అభిమానులు మెడికల్ డాక్యుమెంట్లను రష్యా లేదా ఇంగ్లీషులో అధికారులకు చూపించాల్సి ఉంటుందని స్థానిక న్యూస్ పేపర్‌లో వార్త వెలువడింది. క్రీడాకారులకు వర్తించే రష్యా ఫెడరేషన్ నిబంధనల్నీ వరల్డ్ కప్‌ను ఆతిథ్యమిస్తోన్న 11 పట్టణాల్లో అమలవుతాయని అందులో పేర్కొంది. వరల్డ్ కప్ నేపథ్యంలో మాస్కో, సెయింట్ పీటర్స్ బర్గ్, సోచి వేదికల్లో పొగతాగడంపై నిషేధం విధించింది. రష్యా వరల్డ్ కప్ ఆర్గనైజింగ్ కమిటీ మంగళవారం నార్కోటిక్, సైకోట్రోపిక్ డ్రగ్స్‌ను అనుమతికి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేశంలోని వివిధ చెక్ పాయింట్లలో ఈ డ్రగ్ ప్రిస్క్రిప్షన్ ప్రామాణికతను ధ్రువీకరించేందుకు లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జూన్ 14 నుంచి జూలై 15 వరకు రష్యా వేదికగా జరిగే ఫిఫా వరల్డ్ కప్‌లో కొకైన్, కొడైన్, మార్ఫిన్, అమ్మెటమిన్లు, గంజాయిలను అభిమానులు తమవెంట తెచ్చుకునేందుకు రష్యా అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించి 2015 ఈసీఈ నిబంధనల ప్రకారమే తాము నడుచుకుంటున్నామని రష్యా స్పష్టం చేసింది.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : MUTYALA PRASAD, RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2018-20, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.